తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక


# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి :03, సంచిక :47 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, మంగళవారం ఆగస్టు 12, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur







## 'పార్లమెంట్ టు ఈసీ' ర్యాలీ

# ఉద్రిక్తం

### ఎంపిల ర్యాలీకి పోలీసుల అనుమతి నిరాకరణ

### ర్యాలీని అడ్డుకుని బస్సుల్లో తరలించిన పోలీసులు



**న్యూఢిల్లీ,ఆగస్ట్11(తెలుగు వెలుగు):** బిహార్‌లో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకిస్తూ దేశ రాజధాని ఢిల్లీలో విపక్ష ఎంపీలు చేపట్టిన 'పార్లమెంట్ టు ఈసీ' ర్యాలీ ఉద్రిక్తతంగా మారింది. ఈ ర్యాలీకి అనుమతి మిగతా2లో...

## ఎంపిలకు మరో కొత్త నివాస

# సముదాయం

### - కొత్త సముదాయాన్ని ప్రారంభించిన ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,ఆగస్ట్11(తెలుగు వెలుగు):** ఢిల్లీలో నూతనంగా నిర్మించిన ఎంపీల నివాస సముదాయాన్ని ప్రధాని మోడీ ప్రారంభించారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాతో కలిసి మోడీ ఎంపీల ఫ్లాట్లు మిగతా2లో...

## సివిల్స్ ప్రిపేర్ అవుతున్న

# వారికి అండ

### రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకం ద్వారా సాయం

### మెయిన్స్‌కు ఎంపికైన వారికి లక్ష చెక్కు అందించిన భట్టి



**హైదరాబాద్,11(తెలుగు వెలుగు):** సివిల్స్‌కు సన్నద్ధమయ్యే వారికి ఎంతో కొంత సాయం చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో 'రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకం కింద సివిల్స్-2025లో మెయిన్స్‌కు ఎంపికైన అభ్యర్థులకు రూ.లక్ష చెక్కులను మంత్రి కోమటిరెడ్డితో కలిసి ఆయన పంపిణీ చేశారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సివిల్స్-2024 విజేతలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం ద్వారా అభ్యర్థులకు సాయం అందిస్తామన్నారు. ఈ పథకాన్ని విజయవంతంగా రెండో సంవత్సరం అమలుచేస్తున్నామన్నారు. సివిల్స్ అభ్యర్థులు పరీక్షలకు సిద్ధమయ్యేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలా సాయం అందించడానికి సిద్ధంగా ఉందని చెప్పారు.ఐఏఎస్ అంటే ఉద్యోగం కాదని, సమాజానికి అందించే ఓ బాధ్యత అనిభట్టి విక్రమార్క అన్నారు. మానవ వనరులు అత్యంత బలమైన పెట్టుబడి అని, మానవ వనరులకు మంచి తర్ఫీదు మిగతా2లో...



## సిఎం రేవంత్‌తో

# పిసిసి చీఫ్ భేటీ

### బిసి రిజర్వేషన్లు, తాజా రాజకీయాలపై చర్చ

**హైదరాబాద్,ఆగస్ట్11(తెలుగు వెలుగు):** తాజా రీజకాయ పరిస్థితులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ భేటీ అయ్యారు. బిసి రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికలపై గంటన్నరకుపైగా సాగిన సమావేశంలో పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారని తెలుస్తోంది. అలాగే ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృత్రంగా తీసుకెళ్లడంపై నేతలిద్దరూ మాట్లాడుకున్నారు. ఈ నెల 16 లేదా 17 తేదీల్లో పీసీసీ, పీఏసీ భేటీ ఉండే అవకాశం ఉంది. ఈ సమావేశంలో మెజారిటీ- నేతల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని నేతలు నిర్ణయించారు. మిగతా2లో...

## కాళేశ్వరం ప్రాజెక్టుపై డ్యాం సేఫ్టీ అథారిటీ

# నివేదికే ముఖ్యం

### మేడిగడ్డ లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు

### స్పీకర్ పరిధిలో ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారం

### మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి



**కరీంనగర్,ఆగస్ట్11(తెలుగు వెలుగు):** మేడిగడ్డ ప్రాజెక్ట్ లాంటి సంఘటనలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదిక ఆధారంగా ముందుకెళ్తామని తెలిపారు. మేడిగడ్డ లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందు జాగ్రత్తగా వ్యవహరిస్తున్నామని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ కేసుపై సిట్ దర్యాప్తు చేస్తోందన్నారు. ఈ కేసులో ఎవరెవరిని విచారణకి పిలవాలన్నది సిట్ అధికారులే నిర్ణయిస్తారని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ విచారణలో రాజకీయ జోక్యం లేదని స్పష్టత ఇచ్చారు. ఫోన్ ట్యాపింగ్‌పై అధికారులే విచారణ చేస్తున్నారని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్‌తో లోపాయికారిగా ఒప్పందం చేసుకుందని విమర్శించారు. మిగతా2లో...




## నిషేధిత జాబితాలో

# మరిన్ని పార్టీలు

### రెండోదశలో 476 పార్టీలను గుర్తించిన ఇసి

**న్యూఢిల్లీ,ఆగస్ట్11(తెలుగు వెలుగు):** చట్టబద్ధతను పాటించని రాజకీయ పార్టీలపై ఈసీ కఠిన చర్యలు చేపడుతోంది. దేశవ్యాప్తంగా మరో 476 పార్టీలను రద్దు చేసే దిశగా చర్యలను మొదలు పెట్టినట్లు- కేంద్ర ఎన్నికల మిగతా2లో...

## లోక్‌సభలో నాలుగు కీలక

# బిల్లులు ఆమోదం



**న్యూఢిల్లీ,ఆగస్ట్11(తెలుగు వెలుగు):** విపక్షాల నుంచి సర్‌పై నిరసనలు గందరగోళం నడుమనే లోక్‌సభలో సోమవారం మొత్తం నాలుగు కీలకమైన బిల్లులు ఆమోదం పొందాయి. రెండు ఆదాయపు పన్ను పన్నుల వసూళ్లకు సంబంధించినవి, మరో రెండు క్రీడావిధానాల సంస్కరణల పరిధిలోకి వచ్చేవి. పన్నుల విధింపు సంబంధిత ఇన్‌కం టాక్స్ (నెంబరు 2) ,పన్నుల విధింపునకు సంబంధించిన టాక్సేషన్ లాస్ (సవరణ) బిల్లు ఇప్పుడు సభామోదం దక్కించుకున్నాయి. సోమవారం ఉదయం సభ ఆరంభం కాగానే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ రెండు బిల్లులను సభలో ప్రవేశపెట్టారు. దేశంలో అమలులో ఉన్న ఆదాయపు పన్ను బిల్లు 1961 నాటి ఆదాయ పన్ను చట్టం నిబంధనలకు అనుగుణంగా ఉంది. ఈ చట్టాన్ని సవరించి , సరైన విధంగా పటిష్టం చేసేందుకు ఈ నూతన ఆదాయపు పన్ను బిల్లు తీసుకువచ్చారు.ఈ బిల్లు మిగతా2లో...

## సమస్యల పరిష్కారంలో

# పట్టువిడుపులు ఉండాలి

### షూటింగ్‌ల నిలిపివేత సరైన నిర్ణయం కాదు

### కలసి చర్చించుకోవాలని కార్మికు సంఘాలకు మంత్రి సూచన



**హైదరాబాద్,ఆగస్ట్11(తెలుగు వెలుగు):** తెలుగు చలన చిత్ర పరిశ్రమలో ఉన్న సమస్యలు పరిష్కారం చేసేందుకు కృషి చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. పట్టు విడుపులతో ఉండాలని నిర్మాతలు, ఫెడరేషన్ ప్రతినిధులకు మంత్రి సూచించారు. ఒకరి ఇబ్బందులను మరొకరు అర్థం చేసుకోవాలని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి కమిటీ- ఏర్పాటు- చేసుకోవాలని.. నిర్మాతలు, ఫెడరేషన్ ప్రతి నిధులు మంగళవారం మరోసారి చర్చించుకోవాలని అన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని దిల్ రాజుకు మంత్రి సూచించారు. సినీ కార్మికుల మిగతా2లో...

## ఫామ్‌హౌజ్‌లో కెటిఆర్,హరీష్‌లతో కెసిఆర్

# మంతనాలు

### కాళేశ్వరం నివేదిక తదితర అంశాలపై చర్చ

### బిజెపిలో విలీనం అంటూ వస్తున్న వార్తలపైనా ఆరా

**గజ్వేల్,11(తెలుగు వెలుగు):** కాళేశ్వరం నివేదక తరవాత మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ వరుసగా పార్టీ ముఖ్యులతో భేటీ అవుతున్నారు. ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తన మిగతా2లో...



## వచ్చే మూడు రోజులు భారీ వర్షాలు

### హెచ్చరిక జారీ చేసిన భారత వాతావరణ శాఖ

**న్యూఢిల్లీ,ఆగస్ట్11(తెలుగు వెలుగు):** దేశవ్యాప్తంగా వాతావరణం మళ్లీ ఒక్కసారిగా మారిపోతోంది. ఈ క్రమంలోనే భారత వాతావరణ శాఖ దేశంలోని పలు రాష్ట్రాలకు రెడ్, ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో మిగతా2లో...

## కాగ్ త్రైమాసిక నివేదిక

### ఆదాయం తగ్గడంపై కెటిఆర్ విమర్శలు



**హైదరాబాద్,11(తెలుగు వెలుగు):** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాగ్ క్వార్టర్లీ రిపోర్టుపై కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. కాగ్ త్రైమాసిక నివేదిక ప్రకారం రాష్ట్ర ఆదాయం బాగా తగ్గిందని కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్ర ఆదాయం తగ్గడం ప్రమాద ఘంటికలను మోగి స్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతో ఆర్థిక రంగం దెబ్బతింటోంది. ఆరు గ్యారెంటీ-ల కాంగ్రెస్ హామీ.. ఆర్థిక రంగానికి నష్టం మిగతా2లో...

మంగళవారం, 12 ఆగస్టు 2025

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# 'పార్లమెంట్ టు ఈసీ' ర్యాలీ ఉద్రిక్తతం

(మొదటి పేజీ తరువాయి)

లేదంటూ పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో ప్రతిపక్ష ఎంపీలు బారికేడ్లు ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. దీంతో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా విపక్ష ఎంపీలను అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు.బిహార్‌లో ఓట్ల జాబితా సవరణకు నిరసనగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో ఇండియా కూటమి ఎంపీలు ఈ ర్యాలీ చేపట్టారు. పార్లమెంట్ నుంచి కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయానికి బయల్దేరారు. గత లోక్‌సభ ఎన్నికల్లో 'ఓట్ల చోరీ' జరిగిందంటూ ఎంపీలు నినాదాలు చేశారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ, ఎన్సీపీ(ఎస్పీ) అధినేత శరద్ పవార్, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ అఖిలేశ్ యాదవ్ సహా దాదాపు 300 మంది లోక్‌సభ, రాజ్యసభ విపక్ష ఎంపీలు పాల్గొన్నారు. అయితే.. ఈ ర్యాలీకి ఎలాంటి ముందస్తు అనుమతి తీసుకోకపోవడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. సంసద్ మార్గ్‌లో భారీగా పోలీసులు మోహరించారు. ఈ రహదారిని బ్లాక్ చేసి బారికేడ్లు పెట్టారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అఖిలేశ్ యాదవ్ సహా కొంతమంది ఎంపీలు బారికేడ్లు దూకేందుకు యత్నించారు. వాటిపైకి ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు వారిని నిలువరించారు. విపక్ష ఎంపీలు అక్కడే బైఠాయించి నిరసన కొనసాగించారు. దీంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని బస్సుల్లో అక్కడి నుంచి తరలించారు.పార్లమెంట్ భవన్ నుంచి ఈసీ ఆఫీస్‌కు మార్చ్ చేపట్టింది. విపక్ష ఎంపీలంతా ర్యాలీలో పాల్గొన్నారు. కేంద్రానికి, ఈసీకి వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించారు. వ్యతిరేక నినాదాలు చేశారు. అయితే అనుమతి లేదంటూ బారికేడ్ల దగ్గర పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులతో ఎంపీలు వాగ్వాదానికి దిగారు. దీంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇంతలో మహిళా ఎంపీలు, అఖిలేష్ యాదవ్ బారికేడ్లు దూకే ప్రయత్నం చేశారు. ఇదిలా ఉంటే ఆశ్చర్యంలో కాంగ్రెస్‌తో అంటీముట్టనట్టుగా ఉండే శశిథరూర్ అనూహ్యంగా రాహుల్‌గాంధీ ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీలో పాల్గొన్నారు. మరోవైపు, బిహార్ సమగ్ర సవరణ సర్వే సహా పలు అంశాలపై మాట్లాడేందుకు సమయం ఇవ్వాలని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ ఈసీకి లేఖ రాశారు. ఇందుకు అనుమతించిన కేంద్ర ఎన్నికల సంఘం.. విపక్షాలతో భేటీకి అంగీకరించింది

# ఎంపిలకు మరో కొత్త నివాస సముదాయం

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. ఇకపై ఎంపీల కొత్త నివాసాల్లో ఎటువంటి సమస్యలు ఎదుర్కోరని.. పనిపై ఎక్కువ దృష్టి పెడతారని చెప్పారు. అద్దె భవనాల నుంచి పని చేసే మంత్రిత్వ శాఖల అద్దె ఏటా రూ.1,500 కోట్లు- ఖర్చు అవుతుందని చెప్పారు. అలాగే ఎంపీలకు కూడా సరైన నివాసాలు లేకపోవడంతో ప్రభుత్వ ఖర్చులు కూడా చాలా ఎక్కువగా అవుతున్నాయని వెల్లడించారు. నివాసాల కొరత ఉండడంతో 2014 నుంచి 2024 వరకు దాదాపు 350 మంది ఎంపీలకు కొత్త నివాసాలు నిర్మించినట్లు- తెలిపారు. తాజాగా నిర్మించిన బహుళ అంతస్తుల భవనంలో 184 మందికి పైగా ఎంపీలు కలిసి నివాసం ఉండొచ్చని చెప్పారు. ఢిల్లీలోని బాబా ఖరక్ సింగ్ మార్గ్‌లో కొత్త నివాస సముదాయాన్ని నిర్మించారు. -టైప్-÷ఎఒఒలో భాగంగా 184 ఫ్లాట్లతో బహుళ అంతస్తులతో ఈ నిర్మాణం చేపట్టారు. సోమవారం ఈ నివాసాన్ని ప్రారంభించే ముందు ప్రాంగణంలో సింధూర మొక్కను మోడీ నాటారు. అనంతరం కార్మికులతో సంభాషించారు. ప్రతీ ఫ్లాట్ చాలా విశాలంగా నిర్మించినట్లు తెలుస్తోంది.ఈ భవనం అల్యూమినియం షట్టరింగ్‌తో కూడిన మోనోలిథిక్ కాంక్రీటును ఉపయోగించి నిర్మించారు.

# నిషేధిత జాబితాలో మరిన్ని పార్టీలు

(మొదటి పేజీ తరువాయి)

సంఘం వెల్లడించింది. ఇటీ-వల 334 పార్టీలను రద్దు చేసిన ఈసీ.. తాజాగా రెండో రౌండ్‌లో మరో 476 పార్టీలను గుర్తించి.. వాటిపై వేటు- వేసే ప్రక్రియను కొనసాగిస్తోంది. తాజాగా డీలిస్ట్ చేసేందుకు గుర్తించిన పార్టీల జాబితాలో ఏపీ నుంచి 17 పార్టీలు ఉండగా.. తెలంగాణ నుంచి 9 పార్టీలు ఉన్నట్లు- ఈసీ పేర్కొంది. ఈ మేరకు రాష్ట్రాలు,కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎన్నికల వ్యవస్థను పటిష్టం చేసేందుకు చేపట్టిన సమగ్రమైన వ్యూహాల్లో భాగంగా ఈ చర్యలు చేపడుతున్నట్లు ఈసీ పేర్కొంది. 2019 నుంచి ఆరేళ్లలో ఒక్క ఎన్నికల్లోనైనా పోటీ- చేయని రాజకీయ పార్టీలను గుర్తించి, జాబితా నుంచి తొలగించేందుకు చర్యలు చేపట్టినట్లు- తెలిపింది. ఇందులో భాగంగానే తొలి రౌండ్‌లో ఆగస్టు 9న 334 పార్టీలను జాబితా నుంచి తొలగించగా.. రెండో దశలో మరో 476 పార్టీలను గుర్తించినట్లు- వెల్లడించింది. తాము డీలిస్ట్ చేసిన పార్టీలేవీ.. ప్రజాప్రాతినిధ్య చట్టం-1951లోని సెక్షన్ 29సీ, 29బీ ఆదాయపన్ను చట్టం-1961, ఎన్నికల గుర్తులు ఆర్డర్ 1968 కింద ఉన్న ప్రయోజనాలను పొందలేవని ఈసీ స్పష్టం చేసింది.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదికే ముఖ్యం

(మొదటి పేజీ తరువాయి)

తమ మేనిఫేస్టో లోనే కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జ్యూడీషనల్ ఎంక్వైరీ వేస్తామని చెప్పామని.. అన్నట్లుగానే వేశామని గుర్తుచేశారు. సోమవారంమంత్రి శ్రీధర్ బాబు కరీంనగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగ వ్యవస్థలపై తమకు నమ్మకం ఉందని ఉద్ఘాటించారు. 42శాతం బీసీ రిజర్వేషన్ల అంశం రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉందని చెప్పుకొచ్చారు. జంతర్ మంతర్ వద్ద తమ నిరసన ధర్నాకు బీజేపీ ఎంపీలు ఎందుకు మద్దతు పలకలేదని ప్రశ్నించారు. బీసీల గురించి బీఆర్ఎస్ నేతలు మాట్లాడితే జనం నమ్ముతారా అని నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్‌పై విచారణకు ఎవరినీ పిలవాలన్నది సిట్ అధికారులే నిర్ణయిస్తారని వెల్లడించారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై నిర్ణయం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌దేనని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై తుది నిర్ణయం స్పీకర్‌దేనని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. 42శాతం బీసీ రిజర్వేషన్ల అంశం రాష్ట్రపతి, కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉందని తెలిపారు. రాష్ట్రానికి చెందిన ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు బీసీ బిల్లులను ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం జంతర్ మంతర్ వద్ద నిరసన దీక్షకు బీజేపీ ఎందుకు మద్దతు తెలపలేదు..? ఆ పార్టీ ఎంపీలు ఎందుకు హాజరు కాలేదని ప్రశ్నించారు. అలాంటిది ఈరోజు బీసీల గురించి ప్రతిపక్షాలు మాట్లాడితే నమ్ముతారా అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లతోనే ముందుకు పోతామని స్పష్టం చేశారు.

# సిఎం రేవంత్‌తో పిసిసి చీఫ్ బేటీ

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యంగా 42శాతం బీసీ రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికలపై ఆ సమావేశంలోనే నిర్ణయం తీసుకోనున్నారు. బోర్డు, కార్పొరేషన్ డైరెక్టర్ల పోస్టుల నియామకాలు త్వరగా చేపట్టాలని నిర్ణయించి నట్లు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. జనహిత పాదయాత్రలో ప్రజా విజ్ఞప్తుల పరిష్కారాలపై నేతలు చర్చించినట్లు- సమాచారం.

# కాగ్ త్రైమాసిక నివేదిక

(మొదటి పేజీ తరువాయి)

చేసింది. రాష్ట్ర ఆదాయం తగ్గుతుంటే.. అప్పులు మాత్రం పెరుగుతున్నాయి. రూ. 2,738 కోట్ల మిగులు ఉంటుందని బడ్జెట్‌లో చూపారు. మొదటి త్రైమాసికానికే రూ. 10,583 కోట్ల రెవెన్యూ లోటు ఉంది. మూడు నెలల్లోనే రూ. 20,266 కోట్లు- అప్పుగా తీసుకున్నారు. ఒక్క రోడ్డు వేయలేదు.. ఒక్క కొత్త ప్రాజెక్టు కట్టలేదు. ఆర్థిక రంగాన్ని ఎలా గాడిన పెడుతారో కాంగ్రెస్ ఆర్థిక నిపుణులు చెప్పగలరా..? అని కేటీఆర్ నిలదీశారు.

# లోక్‌సభలో నాలుగు కీలక బిల్లులు ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

పార్లమెంట్ ఆమోదం పొందితే పాత చట్టం స్థానంలో కొత్త చట్టం అమలులోకి వస్తుంది. ఆదాయపు పన్ను చట్టం అంశాలను పరిశీలించేందుకు బిజెపి సీనియర్ ఎంపి బైజ్యనాథ్ పాండా సారథ్యంలో ఏర్పాటు అయిన సెలెక్ట్ కమిటీ సిఫార్సులను ఈ బిల్లులో పొందుపర్చారు. ఇక పన్నుల విధింపు సంబంధిత బిల్లు పన్నుల వ్యవస్థీకృత పద్ధతులలో మార్పునకు ఉద్దేశించింది. ఈ క్రమంలో ఈ ఏడాది తీసుకువచ్చిన ఫైనాన్స్ యాక్ట్‌ను కూడా సవరించడం జరుగుతుంది. ఈ ఏడాది ఫిబ్రవరి 13వ తేదీన లోక్‌సభలో ప్రవేశపెట్టిన ఐటి బిల్లు 2025లో పలు మార్పులు చేర్పులను సెలెక్ట్ కమిటీ సిఫార్సు చేసింది. ఇవి కూడా ఇప్పటి తాజా బిల్లులో చేరాయి. బీహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ సర్‌పై ప్రతిపక్షాలు సభలో తీవ్రస్థాయిలో నిరసనలు వ్యక్తం చేయడంతో సభా కార్యక్రమాల దశలో గందరగోళం ఏర్పడిన దశలోనే ఈ రెండు బిల్లులు ఆమోదం పొందినట్లు సభాధ్యక్ష స్థానం నుంచి ప్రకటన వెలువడింది. ప్రతిపక్షాల ప్రాతినిధ్యం అంతకు ముందటి చర్చ ప్రక్రియ లేకుండానే ఈ బిల్లు ఆమోదం పొందింది.క్రీడా విధానానికి సంబంధించిన అత్యంత కీలకమైన నేషనల్ స్పోర్ట్ గవర్నెస్ బిల్లును , నేషనల్ యాంటీ డోపింగ్ సవరణ బిల్లును సోమవారం లోక్‌సభ ఆమోదించింది. సర్‌పై ప్రతిపక్షాల తీవ్ర నిరసనల నడుమనే ఈ బిల్లులు సభా సమ్మతి దక్కించుకుంది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశంలో క్రీడా విధాన సంస్కరణల దిశలో తీసుకువచ్చిన బిల్లు ఇదే అని క్రీడల మంత్రి మనసుఖ్ మాండవీయ తెలిపారు. క్రీడా రంగంలో ఏకైక సంస్కరణల అడుగు అని స్పందించారు. ఈ రెండు క్రీడా బిల్లులతో జవాబుదారి , సరైన న్యాయం, సుపరిపాలనకు వీలేర్పడుతుంది. క్రీడా సమాఖ్యలు సముచితంగా వ్యవహరించేందుకు వీలేర్పడుతుందని మంత్రి తెలిపారు. బిల్లులు సభలో ప్రవేశపెట్టిన సమయంలో సభలో ప్రతిపక్ష నాయకులు ఎవరూ లేరు. దేశ క్రీడా యవనికలో గణనీయ పరిణామానికి దారితీసే ఈ బిల్లుల దశలో ప్రతిపక్షాలు సభలో లేకపోవడం దురదృష్టకరం అని మంత్రి వ్యాఖ్యానించారు.

# వచ్చే మూడు రోజులు భారీ వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

ఢిల్లీ-, ఉత్తరప్రదేశ్, బీహార్, ఝార్ఖండ్, హర్యానా, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణలో వచ్చే మూడు నుంచి ఏడు రోజుల వరకు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. కాబట్టి ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అనవసర యాత్రలు చేయొద్దని ఐఎండీ అధికారులు సూచిస్తున్నారు. ఢిల్లీ-ప్రాంతంలో వచ్చే మూడు రోజులు వర్షాలు కురుస్తాయని ఐఎండి చెబుతోంది. ఇక్కడ ఎల్లో అలర్ట్ జారీ అయింది. గరిష్ట ఉష్ణోగ్రత 34-36శాతం. ఈ మధ్య, కనిష్ట ఉష్ణోగ్రత 26-28శాతం ఈ మధ్య ఉంటుందట. ఆగస్టు 13, 14 తేదీల్లో వర్షం కారణంగా చల్లగా అనిపిస్తుంది. అదే సమయంలో ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్, లక్నో, గోరఖ్‌పూర్, వారణాసి, మీరట్ వంటి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తూర్పు ఉత్తరప్రదేశ్‌కు ఆరెంజ్ అలర్ట్ జారీ అయింది. ఇక్కడ రోజువారి ఉష్ణోగ్రత 32-35శాతం. రాత్రి 24-27శాతం మధ్య ఉంటుంది. బీహార్‌లోని దక్షిణ జిల్లాలు గయా, పట్నా, నవాడా, భాగల్పూర్‌లలో ఆగస్టు 12 నుంచి 14 వరకు భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరిక జారీ అయింది. నవాడాలో గంగా నది నీటిమట్టం ప్రమాదకర స్థాయిని దాటు-తోంది. ఉత్తర బీహార్‌లో మోస్తరు వర్షాలతో పాటు-40-50 కి.మీ వేగంతో గాలులు, పిడుగులు పడే అవకాశం ఉందని ఎల్లో అలర్ట్ జారీ చేశారు. కాబట్టి, ఈ ప్రాంతాల్లో ఉన్నవాళ్లు జాగ్రత్తగా ఉండాలి. ఉత్తరాఖండ్‌లో ఆగస్టు 12న రెడ్ అలర్ట్ జారీ అయింది. ఉత్తర కాశీ, రుద్ర ప్రయాగ్, చమోలీ, బాగేశ్వర్, పిథోరాగఢ్, ఉధమ్ సింగ్ నగర్ జిల్లాల్లో 13 సెం.మీ. కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందట. ఆగస్టు 13, 14 తేదీలకు ఆరెంజ్ అలర్ట్ కొనసాగుతుంది. డెహ్రాడూన్, బాగేశ్వర్‌లలో భారీ వర్షాల కారణంగా పాఠశాలలు మూసివేశారు. కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్నందున, ఈ ప్రాంతంలో ఉన్నవాళ్లు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. హిమాచల్ ప్రదేశ్‌లోని బిలాస్‌పూర్, సోలన్, షిమ్లా, సిర్మౌర్, మండీ, చంబా, కాంగ్రా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ అయింది. ఆగస్టు 12న భారీ వర్షాలు, ఆ తర్వాత 13, 14 తేదీల్లో మోస్తరు వర్షాలతో పాటు 30-40 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని అంచనా. మన తెలంగాణలో కూడా 17 వరకు భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. 13 నుంచి 17 వరకు కొన్ని జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. కాబట్టి, లోతట్టు- ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు.

# సివిల్స్ ప్రిపేర్ అవుతున్న వారికి అండ

(మొదటి పేజీ తరువాయి)

ఇస్తే రాష్ట్రానికి ఉపయోగపడతారని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన అని తెలిపారు. గతేడాది అభయ హస్తం పొందిన వారిలో 10 మంది సెలెక్ట్ అయ్యారని, 178 మందిలో గత ఏడాది కంటే ఎక్కువ మంది సెలెక్ట్ అవ్వాలన్నారు. సమాజానికి నిబద్ధతతో చేసిన సేవ ప్రజల్లో నిలిచిపోతుందని పేర్కొన్నారు. నిస్సహాయకులకు సేవ చేయడం లక్ష్యంగా పెట్టుకోవాలని డిప్యూటీ- సీఎం భట్టి సూచించారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సివిల్స్-2024 విజేతలకు సన్మాన కార్యక్రమం జరిగింది. మానవ వనరులకు మంచి తర్ఫీదు ఇస్తే రాష్ట్రానికి ఉపయోగ పడతారని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన. సివిల్స్‌కి ప్రిపేర్ అవుతున్న వాళ్లకు ఎంతో కొంత సాయం అందించాలని మేం ప్రయత్నం చేస్తున్నాం. మొత్తం సాయం కాకపోయినా.. కొంత మీకు అండగా ఉండాలని అభయ హస్తం ఇస్తున్నాం. మెయిన్స్‌కు వెళ్తున్న వారికి లక్ష సాయం చేస్తున్నాం, కొంత కొచింగ్‌కి ఉపయోగ పడుతుందని ప్రభుత్వ ఆలోచన. లాస్ట్ ఇయర్ అభయ హస్తం పొందిన వారిలో 10 మంది సెలెక్ట్ అయ్యారు. 178 మందిలో గత ఏడాది కంటే ఎక్కువ మంది సెలెక్ట్ అవ్వాలి. సివిల్ సర్వెంట్‌ల సమావేశాల్లో కొందరు ఐఏఎస్‌లను రోల్ మోడల్‌గా చెప్తారు. మాధవరావు, ఎస్ఆర్ శంకరన్ లాంటి వాళ్లను ఇప్పటికీ గుర్తు పెట్టుకుంటాం. సమాజానికి నిబద్ధతతో చేసిన సేవ ప్రజల్లో నిలిచిపోతుంది. ఐఏఎస్ అంటే ఉద్యోగం కాదు.. సమాజానికి అందించే బాధ్యత. నిస్సహాయకులకు సేవ చేయడం లక్ష్యంగా పెట్టు-కోవాలి. అప్పుడే ప్రభుత్వ లక్ష్యాలు సక్సెస్ అవుతాయి. మాకు ఎంత చేయాలి అని ఉన్నా.. ఐఏఎస్‌లలో నిబద్ధత లేకుంటే లక్ష్యం చేరుకోలేం. శంకరన్ లాంటి వాళ్లు సంక్షేమ శాఖల్లో పని చేశారు. మిషన్ లాగ పని చేస్తే.. ప్రజలు కూడా మిషన్ లాగే మర్చిపోతారు. సవాళ్లను అధిగమించి లక్ష్యం సాధించండని డిప్యూటీ- సీఎం భట్టి సూచించారు. స్కిల్ డెవలప్‌మెంట్ నుంచి.. ఇవాళ సివిల్స్‌కి వెళ్లే వారి వరకు అందరికీ ప్రభుత్వం సహకారం అందిస్తున్నాం. 55 యంగ్ ఇండియా స్కూల్స్ నిర్మాణ కి ఇప్పటికే టెండర్లు పిలిచాము. రైతు కొడుకు రైతే అవుతున్నాడు. మేము ఐదేళ్లు.. పదేళ్లు పదవుల్లో ఉంటాం. సివిల్స్ సాధించి మీరు ప్రజల సేవలో ఉండండి. కాన్ఫిడెన్స్‌తో సివిల్స్ ప్రిపేర్ అవ్వాలి. ఢిల్లీలో నా క్వార్టర్స్‌ను చదువుకునే వారికే ఇచ్చా. నా క్వార్టర్స్‌లో ఉండి చదువుకున్న ఇద్దరు ఇప్పుడు నా జిల్లాలోనే సర్వీసులో ఉన్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పారు.

# సమస్యల పరిష్కారంలో పట్టువిడుపులు ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

వేతనాలు పెంచా లని గత కొద్ది రోజులుగా సమ్మె చేస్తున్న విష యం తెలిసిందే. ఈ క్రమంలో ఫిల్మ్ ఫెడరేషన్ షూటింగ్‌లను నిలివేస్తున్నట్లు- నిర్ణయం తీసుకుంది. ఈ విషయంపై సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. పని చేస్తూనే తమ డిమాండ్లను నెరవేర్చుకోవాలి కానీ, షూటింగ్‌లను నిలిపివేయడం సరైనది కాదని ఆయన అన్నారు. సోమవారం ఫిల్మ్ ఫెడరేషన్ ప్రతినిధులు, నిర్మాత, ఎఫ్‌డిసి ఛైర్మన్ దిల్ రాజుతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో నిర్మాతలు సుప్రియ, జెమిని కిరణ్, దామోదర్ ప్రసాద్ ఉన్నారు. పరిశ్రమలో నెలకొన్న తాజా పరిస్థితులపై సమావేశంలో చర్చించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఎస్ఎల్బీసీ టన్నెల్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ సీఎం కేసీఆర్ కుటుంబం తన మీద కోపం ఎస్ఎల్‌బిసి మీద చూపిస్తుందని ఆరోపించారు. ఇది కూలిపోవాలని కేసీఆర్ ఫామ్ హౌజ్‌లో క్షుద్ర పూజలు చేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. 43 కిలోమీటర్లు ఉన్న ఈ టన్నెల్ ఓ అద్భుతమని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ కట్టిన కాళేశ్వరం అసలు అద్భుతమే కాదని విమర్శించారు. కాళేశ్వరం నివేదిక రావడంతో.. బీఆర్ఎస్ నాయకులు నోళ్లు మెదపడం లేదని పేర్కొన్నారు. నివేదికతో బీఆర్ఎస్ బాగోతం బట్టబయలైందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీపై ప్రజలకు నమ్మకం పోయిందని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాలుగా నాశనం చేసిందని ఆరోపించారు. ప్రజలను మభ్యపెట్టడానికి బీఆర్ఎస్ నాయకులు కల్లిబొల్లి మాటలు చెబుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్‌పై నమ్మకంతోనే ప్రజలు ఎన్నికల్లో గెలిపించారని స్పష్టం చేశారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడం కోసం కాంగ్రెస్ నిరంతరం కృషి చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని మంత్రి వివరించారు.

# ఫామ్‌హౌజ్‌లో కెటిఆర్,హరీష్‌లతో కెసిఆర్ మంతనాలు

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్య అనుచరులతో వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం పార్టీ ముఖ్య నేతలు కేటీఆర్, హరీష్ రావు, మాజీ ఎంపీ వినోద్ కుమార్‌తో ఆయన భేటీ అయ్యారు. ఈ సమావేశంలో కాళేశ్వరం కమిషన్ రిపోర్టుకు సంబంధించి సుప్రీంకోర్టుకు వెళ్లే విషయంపై వారు కూలంకుషంగా చర్చించారు. అలాగే ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారంపై సైతం సుప్రీంకోర్టుకు వెళ్లాలని వారంతా నిర్ణయించారు. దీంతో పామ్‌హౌస్ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. దీంతో పామ్‌హౌస్ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. అదే విధంగా బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం అంటూ జరుగుతున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలని ఈ సందర్భంగా పార్టీ కీలక నేతలకు అధినేత కేసీఆర్ స్పష్టమైన సూచన ఇచ్చినట్లు- సమాచారం. రూ. లక్షల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోయాయి. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. దాదాపు 15 నెలల పాటు- విచారించిన ఈ కమిషన్.. ఇటీ-వల ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. ఈ నివేదికలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంలో అంతా బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ కీలకమని స్పష్టం చేసినట్లు- కథనాలు వెల్లువెత్తాయి. దీనిపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు- చేసింది. ఈ సిట్ నివేదిక ఆధారంగా దోషులపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది. దీంతో ఈ అంశంపై సుప్రీం కోర్టుకు వెళ్లాలని భావిస్తున్నారు. ఇక రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువు తీరిన అనంతరం.. ఆపరేషన్ ఆకర్ష్ చేపట్టింది. దీంతో బీఆర్ఎస్ పార్టీ నుంచి పలువురు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ అంశంపై బీఆర్ఎస్ పార్టీకి చెందిన కేటీఆర్‌తోపాటు- పలువురు నేతలు హైకోర్టును ఆశ్రయించారు. ఈ కోర్టు తీర్పుపై సంతృప్తి చెందని ఆ పార్టీ నేతలు.. సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయించారని సమాచారం. మరోవైపు బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేస్తున్నట్లు- ఒక ప్రచారం అయితే ఉధృతంగా సాగుతోంది. ఈ ప్రచారాన్ని బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే ఖండించింది.

# సిఎం రేవంత్ రెడ్డికి ఊరట

## ఎన్నికల కేసును కొట్టివేసిన హైకోర్టు

**హైదరాబాద్,ఆగస్ట్11(తెలుగు వెలుగు):** సిఎంపై నమోదైన కేసును తెలంగాణ హైకోర్టు కొట్టేసింది. 2019 అక్టోబర్‌లో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి పీఎస్‌లో ఆయనపై కేసు నమోదైంది. ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని నమోదైన ఈ కేసును కొట్టేయాలని రేవంత్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ కె.లక్ష్మణ్ కేసును కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇదిలావుంటే రేవంత్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ- కేసు దాఖలు చేసిన పిటిషనర్ పెద్దిరాజుకు సుప్రీంకోర్టు అక్షింతలు వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మౌసమి భట్టాచార్యకు అఫిడవిట్ రూపంలో క్షమాపణలు చెప్పాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ఆదేశించింది. రేవంత్‌రెడ్డిపై పెద్దిరాజు దాఖలు చేసిన కేసును గతంలో తెలంగాణ హైకోర్టు కొట్టేసింది. ఆ కేసును నాగ్‌పుర్ బెంచ్‌కు బదిలీ చేయాలని సుప్రీంకోర్టులో పెద్దిరాజు ట్రాన్స్‌ఫర్ పిటిషన్ దాఖలు చేశారు. అందులో హైకోర్టు న్యాయ మూర్తిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. పిటిషన్ డ్రాఫ్ట్ చేసిన ఏఓఆర్, పెద్దిరాజుపై సీజేఐ ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మౌసమి భట్టాచార్యకు క్షమాపణలు చెప్పాలని తెలిపింది. క్షమాపణ చెపుతూ దాఖలు చేసే అఫిడవిట్‌పై నిర్ణయాన్ని జస్టిస్ మౌసమి భట్టాచార్యకు వదిలేసింది. వారం రోజు ల్లో అఫిడవిట్ దాఖలు చేయాలని పెద్దిరాజుకు ఆదేశాలు ఇచ్చింది. తదుపరి విచారణను సుప్రీంనాలుగు వారాలకు వాయిదా వేసింది.

## తల్లి జ్ఞాపకార్థంగా విద్యార్థులకు లక్షా తొంబైవేల రూపాయల నగదు అందజేత..



తనతల్లి జ్ఞాపకార్థంగా ప్రధమ వర్ధంతి సందర్భంగా షాద్ నగర్ నియోజకవర్గంలోని 38 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో మొదటి రెండవ ర్యాంకు సాధించిన విద్యార్థులకు ఐదు వేల రూపాయల నగదును వంకాయల నారాయణరెడ్డి మరియు కుటుంబ సభ్యులు అందజేశారు ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా లక్షతొంబైవేల రూ౦.ల నగదును విద్యార్థులకు అందజేయాలని కోరారు ప్రతిఏటా తన తల్లి జ్ఞాపకార్థంగా పదో తరగతి ఫలితాల్లో మొదటి రెండవ ర్యాంకు సాధించిన విద్యార్థులకు ఇలాగే ఐదు వేల రూపాయల నగదును అందజేస్తామని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏంఎస్, నటరాజన్ మాజీ కౌన్సిలర్ యాదగిరి తదితరులు ఉన్నారు..

## బీసీ సేన ఆధ్వర్యంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

**- అక్కలకు రాఖీ కట్టి అన్నాచెల్లెలు అనుబంధాన్ని మరింత బలపరిచారు**






జిల్లా బీసీ సేన సదర్ శ్రీనివాస్,అసెంబ్లీ బీసీ సేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అక్కలకు రాఖీ కట్టి అన్నాచెల్లెలు అనుబంధాన్ని మరింత బలపరిచారు. అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు భాష వరలక్ష్మి, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సౌజన్య, అసెంబ్లీ ఉపాధ్యక్షురాలు వసంత, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి భూషణ్ నరేష్,నందిగామ మండల ఉపాధ్యక్షులు మొగిలేటి నరసింహులు,ఫరూక్నగర్ మండల అధ్యక్షులు రవి,జిల్లేడు చౌదరిగూడ మండల అధ్యక్షురాలు జయ శ్రీకాంత్,ఫరూక్నగర్ మండల బీసీ సేన అధ్యక్షురాలు జక్కల జలజ,షాద్ నగర్ టౌన్ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, ఫరూక్ నగర్ మండల ఉపాధ్యక్షురాలు స్రవంతి రాజ్,షాద్ నగర్ టౌన్ ఉపాధ్యక్షురాలు బాలమణి తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర ఆలయ అభివృద్ధికి విరాళాల వెల్లువ

**- షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు ఆధ్వర్యంలో విరాళాల అందజేత**

జానంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మహా కుంభ సంప్రోక్షణలో భాగంగా అంతర్ ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనుల నిమిత్తము కీఃఎశే మంత సుశీలమ్మ, నాగయ్య (రిటైర్డ్ టీచర్) పేరు మీద వారి కుమారుడు మంత మల్లికార్జున్, వారి మనవడు మంత సాయి దత్త తో కలిసి 51,000 రూపాయలను బక్కని నరసింహులుకు సోమవారం అందజేయ డం జరిగింది. అదే విధంగా ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనుల నిమిత్తము దీన్ని అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధిలో పాలుపంచుకున్నందుకు బక్కని నర్సింలు ధన్యవాదాలు తెలిపారు.



## ఎర్రవల్లి మామదానపల్లి మధ్యలో వున్నా వాగుకి రోడ్డు, బ్రిడ్జ్ నిర్మించాలి

**● సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు వై సతీష్**





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 11 తెలుగు వెలుగు :** వికారాబాద్ జిల్లా వికారాబాద్ మండల పరిధిలోని ఎర్రవల్లి, మామదనపల్లి గ్రామానికి మధ్యలో వున్నా వాగు ఉద్రుతంగా రావడం వలన ఎర్రవల్లికి రాకపోకలు పోవాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారు గ్రామా ప్రజలు,మామదానపల్లి గ్రామానికి చదువుకోడానికి వచ్చే విద్యార్థులు స్కూల్ నుండి ఇంటికి రావాలంటే గంటలపాటు వేచివుండాల్సి వస్తుంది వికారాబాద్ జిల్లాకు 10 కిలో మీటర్ల దూరం లో వున్నా ఎర్రవల్లి గ్రామానికి ఒక బ్రిడ్జ్ రోడ్డు నిర్మించాలి చాలా రోజుల నుండి ఈ వాగు సమస్యతో ప్రతీ సంవత్సరం ఇలాగే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. వికారాబాద్ జిల్లా ముఖ్యమంత్రి,స్పీకర్ వున్నా జిల్లా వికారాబాద్ నియోజకవర్గం స్పీకర్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతం కాబట్టి జిల్లా కలక్టర్ అధికారులు స్పీకర్ స్పందించి బ్రిడ్జ్ నిర్మాణం,రోడ్డు వేయాలి పనులు వెంటనే చేపట్టాలని బ్రిడ్జ్ కట్టక పోతే పొలం పనులకు వెళ్లే వారు విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారు ఈ సమస్య చాలా రోజులు నుండి వుంది వెంటనే ఈ సమస్య పరిష్కారం చేయాలనీ డిమాండ్ చేయడం జరిగింది.

## జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం

**● ఫిర్యాదిదారుల నుండి ఫిర్యాదుల స్వీకరించిన జిల్లా ఎస్పీ**



**సంగారెడ్డి జిల్లా ఆగస్టు 11 తెలుగు వెలుగు ప్రతినిధి:** ఫిర్యాది సమస్యలను విని, వారి సమస్యల తక్షణ పరిష్కారానికి కృషి చేయవలసిందిగా యస్.హెచ్.ఓ లకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్. సోమవారం నాడు సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను ఓపికగా విని, తక్షణ పరిష్కారం కోసం సంబంధిత యస్.హెచ్.ఓ. లకు ఫోన్ ద్వారా మాట్లాడి, వారి సమస్య స్థితిని అడిగి తెలుసుకున్నారు. చట్టాన్ని అమలు పరచడం ఎలాంటి అలసత్వం చూపరాదని, చట్టప్రకారం కేసులను పరిష్కరించాల్సిందిగా యస్.హెచ్.ఓ. లకు సూచనలు చేయడం జరిగింది. జిల్లా ప్రజలు తమ సమస్యకు పరిష్కారం దొరకని సందర్భంలో నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, ఎలాంటి పైరవీలకు తావు లేకుండా స్వచ్ఛందంగా జిల్లా పోలీసు కార్యాలయ సేవలనువినియోగించుకోవాలని అన్నారు. సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరించేందుకు, సత్వర న్యాయం చేసేందుకు, పోలీసుశాఖ ప్రజలకు మరింత దగ్గరయ్యేలా ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలసిందిగా జిల్లా ఎస్పీ సూచించారు.

## వ్యవసాయ కార్మిక సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడాలి..

**● బికేయంయు జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు**






కేంద్ర రాష్ట్ర పాలకుల విధానాలతో వ్యవసాయ కార్మికులు గ్రామీణ పేదలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటి పరిష్కారానికి కార్మికులను సంఘటిత పరిచి ఉద్యమాలు నిర్వహించాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. సోమవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ అరిజిన్ హోటల్ సమావేశ మందిరంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర విస్తృత సమితి సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకట్రాములు ప్రసంగిస్తూ 11 ఏళ్ల పాలనలో నరేంద్ర మోడీ ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు గ్రామీణ పేదలకు చేసిందేమీ లేదన్నారు. కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ దేశ సంపదనుదోచిపెడుతున్నదన్నారు వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించేందుకు, ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నుతున్నదన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ భూములు సాగు చేసుకుంటున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని, పేదలు వేసుకున్న గుడిసెల స్థలాలకు పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12, 000 ఇస్తామన్న పథకాన్ని హామీని వెంటనే అమలు పరచాలన్నారు. ఎన్నికల హామీలను అమలు పరచకపోతే ప్రజల విశ్వాసాన్ని కోల్పోతారని హెచ్చరించారు. కాంతయ్య ప్రసంగిస్తూ డిమాండ్స్ సాధనకై సెప్టెంబర్ 8న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు నిర్వహించాలన్నారు. మోతె లింగారెడ్డి తాటి వెంకటేశ్వర్లు బుద్ధులజంగయ్య సృజన్ కుమార్, యేసయ్య, బాబు ఎస్ లక్ష్మయ్య బల్గురి నరసింహ పాండు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు..

## రాష్ట్రవ్యాప్తంగా నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

**● రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**









**హైదరాబాద్ ఆగస్టు 11 తెలుగు వెలుగు ప్రతినిధి:** హైదరాబాద్-షేక్‌పేటలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నేషనల్ డీ వార్మింగ్ డే ప్రోగ్రామ్‌ను తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు. ఎన్‌డీడీలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 1-19 సంవత్సరాల వయసున్న పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్న ఆరోగ్యశాఖ..మంత్రి స్పీచ్ పాయింట్స్రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేస్తున్నాం. రాష్ట్రంలోని అన్ని అంగన్‌వాడీ సెంటర్లు, ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల్లో మాత్రల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నాం. సుమారు 98 లక్షల మంది చిన్నారులకు మాత్రలు పంపిణీ చేయాలనిటార్గెట్‌గాపెట్టుకున్నాం. చిన్నారుల పేగుల్లో ఉండే నులిపురుగులను నివారించి, రక్త హీనతను అధగమించేందుకు, రోగనిరోధక శక్తి పెంపొందించేందుకు ఈ మాత్రలుఉపయోగపడుతాయి1-19 సంవత్సరాల వయసున్న పిల్లలందరూ నులిపురుగుల నివారణ మాత్ర(Albendazole) వేసుకునేలా తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలని మంత్రి సూచించారు.

## పంద్రాగస్టు వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

**సంగారెడ్డి జిల్లా ఆగస్టు 11 తెలుగు వెలుగు ప్రతినిధి:** స్వాతంత్ర దినోత్సవం వేడుకలను పండుగ వాతావరణంలో అట్టహాసంగా నిర్వహించేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పి ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం అన్ని శాఖల అధికారులతో కలెక్టర్, సన్నాహక సమావేశం నిర్వహించారు. పంద్రాగస్టు సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. వేదిక, సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా చేసుకోవాలని, వర్షాలు కురుస్తున్నందున వాటర్ ప్రూఫ్ టెంట్లు వేయించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందించేలావైద్యబృందాన్ని,108 అంబులెన్స్ ను వేడుక వద్దఅందుబాటులో ఉంచాలన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలుసమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. రెవిన్యూ , పోలీస్ , అగ్నిమాపక , పంచాయతీరాజ్, విద్యాశాఖ , వైద్య ఆరోగ్య , వ్యవసాయ, జిల్లా గ్రామీణాభివృద్ధి, పురపాలక , ఫారెస్ట్, పశు సంవర్ధక, తదితర శాఖల పనితీరును చాటేలా శకటాల ప్రదర్శనతో పాటు స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన వివరాలతో ప్రగతిని ప్రతిబింబించేలా శకటాలు, స్టాల్స్ ఉండాలన్నారు. ప్రొటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పంద్రాగస్టు వేడుకకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది విధిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడ కూడా జాతీయ పతాకం గౌరవానికి భంగం వాటిల్లకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రశంసా పత్రాల బహూకరణ కోసం శాఖల వారీగా ఉత్తమ ఉద్యోగుల పేర్లతో కూడిన ప్రతిపాదనలను నిర్ణీత గడువు లోపు పంపించాలని ఆదేశించారు. ఈ సన్నాహక సమావేశంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్,మాధురి , నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి , జడ్పీ సీఈఓ జానకి రెడ్డి ,సి పి ఓ బాలశౌరి , వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**● ప్రజావాణికి 40 దరఖాస్తులు**



**సంగారెడ్డి జిల్లా ఆగస్టు 11 తెలుగు వెలుగు ప్రతినిధి:** ప్రజా సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సత్వరమే పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఈరోజు మొత్తం 40 దరఖాస్తులు అందాయని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి , వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. అందిన ధరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేశారు . ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ ... ప్రజావాణి లో అందిన ప్రతీ దరఖాస్తుపై రికార్డు నిర్వహణ చేపట్టి ,ప్రతి ఫిర్యాదు పరిష్కారం అయ్యేవరకు ఫాలోఅప్ అని తెలిపారు. ప్రజల సమస్యలను వినడమే కాకుండా వాటి పరిష్కారం కోసం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు .



# నీడనిచ్చే గూడును కట్టి.. అన్నలా చీర, ఆత్మీయులా సారె పెట్టి..





**ఇందిరమ్మ తొలి ఇంటిని లబ్ధిదారుకు అందించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**హిందూ సంప్రదాయ వేడుకలతో గృహప్రవేశం..**

**శంకరన్న సేవా మరువలేనంటున్న స్వరూప..**

**అర్హులందరికీ త్వరలోనే ఇల్లు అందజేస్తామని ఎమ్మెల్యే హామీ..**

**సంప్రదాయంగా.. సందడిగా ఇందిరమ్మ తొలి ఇంటి ప్రారంభోత్సవం**

**షాద్ నగర్ నియోజకవర్గంలో రానున్న రోజుల్లో పదివేలకు పైగా ఇంద్ర మహిళలను కట్టిస్తా**

**హాజిపల్లిలో అట్టహాసంగా ఇందిరమ్మ గృహప్రవేశం**







నాయకుడిగా ముందుకు నడిచి ఓ మహిళకు ఇంటిని కట్టించాడు.. అన్నయ్యలా ఇంటికి వెళ్లి చీర, సారె పెట్టి సంప్రదాయంగా గృహప్రవేశాన్ని నిర్వహించాడు.. ఆ ఇంటికి, ఆ ఊరికి ఆనందాలు పరిచాడు.. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నియోజకవర్గంలో తొలి ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. ఫరూక్ నగర్ మండలం హాజిపల్లి గ్రామంలో లబ్ధిదారు స్వరూప ఇంటిని మంజూరైన మూడు నెలల్లో పూర్తి చేశారు. సోమవారం సంప్రదాయ పద్ధతిలో ఇంటి గృహప్రవేశ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వయంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, కృష్ణారెడ్డి, హాజిపల్లి దర్శన్ తదితర నాయకుల సమక్షంలో పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఒంటరి మహిళ లబ్ధిదారు స్వరూప స్పందిస్తూ ఇందిరమ్మ ఇంటిని తొలిసారిగా పొందడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఎమ్మెల్యేగా శంకరన్న చేసిన ఈ మేలును ఎప్పటికీ మర్చిపోమని ఆమె స్పష్టం చేశారు. ఇల్లు కట్టి ఇవ్వడమే కాకుండా స్వయంగా ఆయన వచ్చి మా కూతురు అల్లుళ్ళతో కలిసి గృహప్రవేశంలో పాలుపంచుకోవడం మాకు సంప్రదాయబద్ధంగా మా పిల్లలకు నాకు బట్టలు పెట్టడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ఆమె పేర్కొన్నారు. **త్వరలో అందరికీ ఇండ్లు: ఎమ్మెల్యే** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఇల్లు అందిస్తుందని, ఇప్పటికే మంజూరైన వారికి త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు అందజేయడం జరుగుతుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గృహప్రవేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు అర్హత గల ప్రతి ఒక్కరికి అందజేయాలన్న సంకల్పంతో నడిచామని, ఆదర్శ గ్రామమైన హాజీపల్లిలో గ్రామ నాయకుడు సింగారం దర్శన్ కృషితో అర్హులైన వారికి మంజూరు చేశామని తెలిపారు. గతంలో నాయకులు దళితుల భూములను సైతం లాక్కొని వాళ్లకు ఇల్లు లేకుండా చేశారని ఆరోపించారు. పదేళ్లు దోపిడీకి గురైన తెలంగాణలో కూడు గూడు నీడ లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని, ఇందులో భాగంగానే సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లకు రూపకల్పన చేయడం జరిగిందని అన్నారు. లబ్ధిదారు స్వరూప రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా చక్కగా ఇల్లు కట్టుకుందని, ఈరోజు కుటుంబ సభ్యులందరికీ గృహప్రవేశం చేయిస్తుందని అభినందించారు. ఇంటి నిర్మాణం విషయంలోనూ ఎప్పటికప్పుడు డబ్బులు అందించి అధికారులు చేసిన కృషి అభినందనీయం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 4 లక్షల 5 వేల ఇండ్లు నిర్మాణం జరుగుతున్నాయని, షాద్ నగర్ నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు అయ్యాయని వెల్లడించారు. ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామం అంటూ ఎక్కడా లేదని, అందుకే ఈ పథకానికి కూడా ఇందిరమ్మ పేరే నవకరణం చేయడం జరిగిందని అన్నారు. హిందూ సాంప్రదాయ విధానాల ప్రకారమే గృహప్రవేశం నిర్వహించి ఆమె కుటుంబ సభ్యులందరికీ బట్టలు పెట్టడం జరిగిందని అన్నారు. నేను అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతుంది, ఇంకా మూడు సంవత్సరాల ఐదు నెలలు నేను అధికారంలో ఉంటాను.. అప్పటిలోగా కనీసం 15 వేల ఇండ్లను నియోజకవర్గంలో కట్టించడం నా లక్ష్యమని పేర్కొన్నారు. సమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తెస్తూ వాటిని పరిష్కరించేలా సహకరిస్తున్న పాత్రికేయులకు ఆయన అభినందనలు తెలిపారు. మాయమాటలు చెప్పే నాయకులు చాలామంది తప్పుదారి పట్టిస్తుంటారని, అలాంటి వాళ్లను ఎట్టి పరిస్థితుల్లో నమ్మకూడదని ఆయన స్పష్టం చేశారు. ఇల్లు కట్టుకొని తనకు దావత్ ఇచ్చిన లబ్ధిదారు స్వరూపకు అభినందనలు తెలిపారు. **దర్శన్‌కు అవకాశం ఇవ్వండి..** నిరంతరం గ్రామం గురించి ఆలోచిస్తూ గ్రామస్తులకు అందుబాటులో ఉండే నా అనుచరుడు దర్శన్ కు స్థానిక ప్రజా ప్రతినిధిగా అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే గ్రామస్తులను కోరారు. దర్శన్ నిత్యం గ్రామంలోనే ఉండి చిన్నచిన్న సమస్యలు ఉన్న వాటిని పరిష్కరిస్తూ నా దృష్టికి తీసుకువస్తూ ముందుకు సాగుతున్నాడని అభినందించారు. గ్రామానికి దర్శన్ తో పాటు తాను కూడా అండగా ఉంటానని ఏ సమస్య ఉన్న ఒక తెల్ల కాగితం మీద రాసి ఇస్తే చాలు పరిష్కరించేందుకు సిద్ధంగా ఉంటానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో దర్శన్ కు సర్పంచ్ కు అవకాశం ఇవ్వనున్నట్లు ఆయన చెప్పకనే చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బన్సీలాల్, గృహ నిర్మాణ శాఖ అధికారులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, కృష్ణారెడ్డి, బాలరాజు గౌడ్, ఆగిరి రవికుమార్ గుప్తా, మధురాపురం శ్రీనివాస్, బాబా, సత్తయ్య, లింగారెడ్డిగూడెం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ పాఠశాలలో ఫ్యాన్లు విరిచేసిన దుండగులు

- గంట్లవెల్లి ప్రభుత్వ పాఠశాలలో దారుణం
- దీనికి పరిష్కారం లేదా..?
- ఈ ఘటన రెండో "సారి"



రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం గంట్లవెల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో కొందరు గుంత తెలియని దుండగులు మళ్లీ పాఠశాల సంబంధించిన సీలింగ్ ఫ్యాన్లను విరిచేశారు. గత మూడు రోజులుగా వరుసగా సెలవులు రావడంతో పాఠశాల భవనం మూసివేశారు. అయితే యధా ప్రకారం సోమవారం పాఠశాలను తెరిచి చూడగా ఫ్యాన్ లను విరిచేశారు. ఈ సంఘటన రెండవది కావడం గమనార్హం. గతంలో ఇదే మాదిరిగా ఫ్యాన్లను ధ్వంసం చేశారు. మళ్లీ అదే ఘటనను పునరావృతం చేస్తూ ఆకతాయిలు ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారు అర్థం కావడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలు చదువుకునే మంచి విద్యార్థులు నేర్చుకునే ఇలాంటి విద్యాలయాలపై అసాంఘిక శక్తులు సాగిస్తున్న దుర్మార్గమైన చర్యలను ఖండించాలని అదేవిధంగా ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గంట్లవెల్లి గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఫ్యాన్లను బలవంతంగా విరిచేసినట్లు చేతుల ఆనవాళ్లు ఫ్యాన్లపై కనిపిస్తున్నాయి.

# శంకర్ పల్లి జన్వాడలో మంచు లక్ష్మి సేవలు: విద్యార్థినులకు స్మార్ట్ క్లాస్‌లు, ఆరోగ్య కిట్లు పంపిణీ



**తెలుగు వెలుగు ఆగస్టు 11:** చేవెళ్ల నియోజకవర్గం, శంకర్ పల్లి మండలం జన్వాడ ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మెల్యే కాలే యాదయ్య, సినీ నటి మంచు లక్ష్మి (టీచ్ ఫర్ చేంజ్), రత్న రెడ్డి (వేని రావు ఫౌండేషన్) కలిసి బాలికలకు శానిటరీ ప్యాడ్స్, ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఒక డిజిటల్ స్మార్ట్ క్లాస్‌రూమ్‌ను ప్రారంభించారు. గతంలో 45 స్మార్ట్ క్లాస్‌రూమ్‌లను ఏర్పాటు చేసిన ఈ సంస్థలు, జన్వాడలో మరో 2 స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు ఏర్పాటు చేయనున్నాయి. ఈ డిజిటల్ తరగతులు విద్యను మరింత ఆసక్తికరంగా, అందుబాటులోకి తెస్తాయని ఎమ్మెల్యే యాదయ్య పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ కాసెట్టి మోహన్ సాతప్రవీణ్ కుమార్ గోపాల్ రెడ్డి మాజీ సర్పంచులు మరియు రఘునంద రెడ్డి భాస్కర్ రెడ్డి టీచర్లు సార్లు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# జాతీయ నులిపురుగుల దినోత్సవంలో ఎమ్మెల్యే జారె





**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని దమ్మపేట మండల పరిధిలోని పట్వారిగూడెం, అంకంపాలెం, గండుగులపల్లి పాఠశాలలల్లో జరిగిన జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లల ఆరోగ్య రక్షణ కోసం ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. నులిపురుగుల వల్ల పిల్లల్లో పోషకాహార లోపం రక్తహీనత, ఎదుగుదల సమస్యలు వస్తాయని ఈ సమస్యలు నివారించేందుకు ఆల్బెండజోల్ మాత్రలు లేదా సిరప్ ఇవ్వబడుతుందని చెప్పారు. ఒక సంవత్సరం నుండి 5సంవత్సరాల పిల్లలకు సిరప్ రూపంలో 5సంవత్సరాల పైబడిన వారికి మాత్రల రూపంలో ఇస్తారని వివరించారు. ఈ మాత్రలు తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరిగి విద్యార్థులకు చదువులో ఏకాగ్రత పెరుగుతుందన్నారు. పిల్లల ఆరోగ్యాన్ని కాపాడటంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అశ్రద్ధ వహించకూడదన్నారు. వ్యక్తిగత శుభ్రత పాటించడం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, బూట్లు ధరించడం వంటి అలవాట్లతో నులిపురుగులు రాకుండా తమని తాము కాపాడుకోవచ్చని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, దమ్మపేట మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ వాసం రాణి, ఎంఈఓ కీసరి లక్ష్మీ, అంగన్‌వాడీ సిబ్బంది, మూడు పాఠశాలల ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# పివైఎల్ ఆధ్వర్యంలో ద్విచక్రవాహన ర్యాలీ

**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేటం:** ప్రగతి శీల యువజన సంఘం (పివైఎల్) ఆధ్వర్యంలో డ్రగ్స్, గంజాయి నుండి యువత భవిష్యత్తును కాపాడుకుందామంటూ సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. దాదాపు 50 మందితో మండలంలోని వినాయక పురం నుండి అశ్వారావుపేట పాత ఎంపిడిఓ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ జరిపి సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో డివిజన్ కార్యదర్శి బాడిస లక్ష్మణ్ రావు మాట్లాడుతూ యువతా డ్రగ్స్, గంజాయి మత్తు ఉచ్చులో వేళ్ళ బోకు నీ భవిష్యత్తు గురించి ఆలోచించుకోవాలి యువతా మేలుకో డ్రగ్స్, గంజాయి, మద్యం, గుట్కాలు మనకు వద్దు దూరంగా ఉండు ఆరోగ్యానికి దగ్గరగా ఉందాం అని వారు యువతకు పిలుపు నిచ్చారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకపోవడంతో చెడు వ్యసనాలు డ్రగ్స్, గంజాయి, మద్యం మత్తు పదార్థాలు సేవిస్తూ జీవితాలను, కుటుంబాలను కోల్పోతున్నారని వారు అన్నారు. డ్రగ్స్, గంజాయి, మద్యం గ్రామీణ, పట్టణ ప్రాంతంలో ఏరుల్కె పారుతున్నాయి. ఈ క్రమంలో మాదక ద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినెపల్లి ప్రభాకర్, మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు, కొమరం లక్ష్మణరావు, తెల్లం సత్యం, మడివి నాగేశ్వరావు, సోడెం రాంబాబు, సోడెం గంగరాజు, కొడె దుర్గారావు, తెల్లం వెంకయ్య, మడివి ముత్యాలు, కంగాల కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రత్యక్షం ప్రజల పక్షం
మంగళవారం, 12 ఆగస్టు 2025


# 1 నుండి19సంవత్సరాలలోపు వారందరూ ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలి: పి.ప్రావిణ్య జిల్లా కలెక్టర్

**• పిల్లల ఎదుగుదలకు నులిపురుగుల అడ్డుపడతాయి • నులిపురుగుల నివారణతో ఎన్నో సమస్యలు పరిష్కారం. • జాతీయ నులిపురుగుల దినోత్సవంలో పాల్గొన్న కలెక్టర్.**







**సంగారెడ్డి జిల్లా ఆగస్టు 11 తెలుగు వెలుగు ప్రతినిధి:** ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరూ ఆల్బెండజోల్ మాత్రలు ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణలో వేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం (నేషనల్ డి వార్మింగ్ డే)నుపురస్కరించుకొని పోతిరెడ్డిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేపట్టిన ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ కార్యక్రమంకు జిల్లా కలెక్టర్ప్రావిణ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ... జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ (నేషనల్ డి వార్మింగ్ డే) కార్యక్రమానికి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు చాలా ప్రాధాన్యత ఇస్తున్నాయని తెలిపారు . నులిపురుగుల కారణంగా పిల్లల ఎదుగుదలలో ఎన్నో సమస్యలుతలెత్తుతాయన్నారు. నులిపురుగుల నివారణ కోసంప్రభుత్వంప్రతిష్టాత్మకంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 11వ తేదీన ( నేషనల్ డి వార్మింగ్ డే) ను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఒక సంవత్సరం వయస్సు నుండి ఒక సంవత్సరం వయసు నుండి 19 వారందరికీ వయసులోపు వారందరికీ నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. వైద్యులు ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణలో ఈరోజు ఆగస్టు 11 జిల్లాలోని అన్ని ప్రభుత్వ ,ప్రైవేటు విద్యాసంస్థలు అంగన్వాడి కేంద్రాలలో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో ఒకటి నుండి 2 సంవత్సరాల లోపు పిల్లలకు సగం మాత్రను చూర్ణం చేసి నీటిలో గాని పాలలో గాని కలిపి మాత్రలు వేసుకునేలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు మూడు సంవత్సరాల వారికి ఒక మాత్ర చూర్ణం చేసి నీటిలో కలిపి ఇచ్చేలా ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు . ఒకటి నుండి 19 సంవత్సరాలలోపు పిల్లలందరూ వైద్యుల పర్యవేక్షణలోనే ఈరోజు మాత్రలు వేయనునట్లు తెలిపారు . నులిపురుల వల్ల అనేక రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తాయని వాటి నివారణ కోసం తప్పనిసరిగా ఈ మాత్రలు వేసుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. నులిపురుగుల సమస్య కారణంగా ఆహారం ఎంత తీసుకున్నప్పటికీ బరువు పెరగకపోవడం, పోవడం లాంటి సమస్యలు అనేకం తలుస్తుతాయన్నారు ఈ సమస్యల నివారణ కోసం. పరిశుభ్రత చర్యలు పాటించడం, సరైన పౌష్టికాహారం తీసుకోవడం, అన్నం తినే ముందు కాళ్లు చేతులు, శుభ్రంగా కడుక్కోవడం లాంటివి చర్యలు చేపట్టాలన్నారు. నులిపురుగుల నివారణను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవడం ద్వారా నులి పురుగులను నివారించవచ్చు అన్నారు. ఆల్బెండజోల్ మాత్రలు వైద్యులు వైద్య సిబ్బంది పర్యవేక్షణలో మాత్రమే వేసుకోవాలని ఇంటికి తీసుకెళ్తాం అని అనకుండా వైద్యుల పర్యవేక్షణలో వేసుకోవడం మంచిదన్నారు. ఈరోజు తప్పిపోయిన పిల్లలకు రేపటినుండి 19వ తేదీ వరకు అంగన్వాడి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఇల్లు తిరిగి ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం బోదకాలు నివారణ డీఈసీ మాత్రల పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ సిబ్బంది వైద్య ఆరోగ్య సిబ్బంది ఇచ్చే మాత్రలను ప్రతి ఒక్కరు వేసుకొని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారిణి నాగ నిర్మల , ఉపాధ్యాయులు ,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు .

# పోలీసు అన్నయ్యకు రాఖీ

**- మహిళలకు రక్షణగా ఉండాలని కొందుర్గు పోలీస్ స్టేషన్లో ఎస్ఎఫ్ఐ రక్షాబంధన్**




ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈరోజు కొందుర్గు పోలీసు స్టేషన్ లో రక్షాబంధన్ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ హాజరై మాట్లాడుతూ నేడు సమాజంలో స్త్రీలు తీవ్రమైన అణిచివేతకు గురవుతున్నారని వారిని కేవలం వంటింటికే పరిమితం చేయకుండా సమాజంలో వారిని సమానత్వంగా చూడాలి అన్నారుమనందరం కలిసి వారి హక్కుల కోసం పోరాటం చేయాలన్నారు.రాఖీ సందర్భంగా అన్నా చెల్లి అనుబంధం ఎప్పటికీ జీవితాంతం కలిసి ఉండాలన్నారు. రంగారెడ్డి జిల్లాలో చదువుతున్న ప్రతి ఒక్క విద్యార్థినికి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రవీణ్, శేఖర్, ప్రశాంత్, మరియు పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# పేట నియోజకర్గ టిడిపి యూత్ అధ్యక్షునిగా యామల చందు





**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** తెలుగుదేశం పార్టీ అశ్వారావుపేట నియోజకర్గ యూత్ అధ్యక్షునిగా యామల చందు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. మండల కేంద్రం అశ్వారావుపేటలో సోమవారం టిడిపి మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నారా లోకేష్ ఆదేశాల మేరకు పార్టీలోకి యువరక్తంని ఆహ్వానించారు. ఈ క్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ యూత్ అధ్యక్షునిగా యామల చందును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి కట్రం స్వామిదొర, మండల అధ్యక్షులు నార్లపాటి శ్రీనువాసరావు, ఉదయ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# 90 ఎంఎల్.. పాన్ పరాగాళ్ళు మాట్లాడితే ఎలా..?

**• షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ "షాకింగ్ కామెంట్స్" • ఫరూక్ నగర్ హైస్కూల్ అభివృద్ధి పై సంచలన వ్యాఖ్యలు • అభివృద్ధిపై చర్చిద్దాం అంటే నేను రెడీ.. • ఉచిత సలహాలు విమర్శలు వద్దు దమ్ముంటే అభివృద్ధి చేద్దాం రండి అంటూ సవాల్ • మీడియా ముందు ఏవో ఫోజులు కొడితే ఫలితం ఉండదు • అభివృద్ధిపై 90ఎంఎల్.. పాన్ పరాగాళ్ళు మాట్లాడితే ఎలా..?**




వాస్తవాలు తెలుసుకొని నాతో మాట్లాడితే నేను దానికి సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉంటాను.. ఏది పడితే అది మీడియా ముందు మాట్లాడుతుండటం అది వారి అవివేకమని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ షాకింగ్ కామెంట్స్ చేశారు. సోమవారం ఫరూక్ నగర్ ప్రభుత్వ హైస్కూల్ ఆవరణలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా కార్యక్రమానికి హాజరై విద్యార్థుల సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా హైస్కూల్ భవన దుస్థితిపై ఎమ్మెల్యే శంకర్ మాట్లాడాల్సి వచ్చింది. ఆయన మాట్లాడుతూ.. 90 ఎంఎల్.. పాన్ పరాగ్గాళ్ళు అభివృద్ధిపై మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. గతంలో పదేళ్లు అధికారంలో ఉన్న కొందరు నాయకులు రోడ్లు వేసి డబ్బులు దండుకొని ఆ తర్వాత అభివృద్ధిని పక్కకు జరిపారని అన్నారు. డబ్బులు ముఖ్యం కాదని విద్యార్థుల భవిష్యత్తు, ప్రాంత అభివృద్ధి ముఖ్యమని అన్నారు. ఫరూక్ నగర్ హైస్కూల్ అభివృద్ధి కోసం ఎవరు ఏం చేశారో తనకు తెలుసని అన్నారు. కొందరు గొప్ప గొప్ప మాటలు చెప్పి ఆ పూట గడుపుకుంటారని ఈ హైస్కూల్ ఇంత దుస్థితికి కారణం ఎవరని ప్రశ్నించారు. పాఠశాల భవనాన్ని కూల్చి అభివృద్ధిని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మార్చిన 90 ఎంఎల్.. పాన్ పరాగ్గాళ్ళు మీడియా ముందు మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియా ముందు సరైన చర్చ పెడితే తాను స్పందిస్తానని అల్లరి చిల్లరిగాళ్ళ మాటలకు తానేమి స్పందించబోనని అన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం రెండు కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని, పాఠశాల భవనం, కాంపౌండ్ వాల్, పాఠశాలకు మంచి సీసీ రోడ్డు అనేక కార్యక్రమాలను చేపడుతున్నామని అన్నారు. తను కొంతమంది దాతల సహకారం, మరి సొంత డబ్బులతో కళాశాల నిర్మాణం చేపట్టానని ఇంకా మరెన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నానని నాతో పోటీపడి ఎక్కడైనా విద్యార్థుల కోసం అయినాచోట కళాశాల నిర్మించాలని, లేదా సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఎమ్మెల్యే శంకర్ సవాల్ విసిరారు. ఉచితంగా సలహాలు ఇచ్చి విమర్శలు చేస్తే సరిపోదని సూచించారు. ఈ పాఠశాలకు పూర్వ విద్యార్థులు అందరూ ఏకమై మంచి ఫర్నిచర్ క్రీడా సామాగ్రి అందజేసేందుకు కొందరు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే ప్రస్తావించారు. గత 10 సంవత్సరాలు ఏనాడు హై స్కూల్ అభివృద్ధిని పట్టించుకున్న పాపన్న పోలేదని అన్నారు. ఈ సందర్భంగా వెదవలు పనికిమాలిన సన్యాసులు అంటూ ఎమ్మెల్యే తీవ్రస్థాయిలో కొందరి తీరుపై ధ్వజమెత్తారు. పాఠశాల దుస్థితి గురించి అధ్యాపకులు తన వద్దకు గోడు వెళ్ళబోసుకుంటే ఈ పాఠశాల అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే అన్నారు. ఆదర్శవంతమైన పాఠశాలగా దీనిని నిర్మించేందుకు తన సిద్ధంగా ఉన్నానని తన కార్యకర్తలు నాయకులు పూర్వ విద్యార్థులు ముందుకు వస్తున్నారని ప్రకటించారు.

# చదువుతో పాటే ఆరోగ్యం అవసరం: షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**• ఫరూక్ నగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మాత్రలు వేసిన ఎమ్మెల్యే శంకర్ షాద్ నగర్ వైద్య ఆరోగ్యశాఖ డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ వి విజయ లక్ష్మీ ఆధ్వర్యంలో కార్యక్రమం**






చదువుతో పాటే ఆరోగ్యం ఎంతో ముఖ్యమని ఆరోగ్యం బాగుంటేనే మంచి చదువులు అబ్బుతాయనిషాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ లోని ప్రభుత్వ హైస్కూల్లో షాద్ నగర్ వైద్య ఆరోగ్యశాఖ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ వి విజయ లక్ష్మీ ఆధ్వర్యంలో ఆల్బాండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ స్వయంగా విద్యార్థులకు మాత్రలు వేశారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. నులి పురుగులతో ఒక్కొక్కసారి ప్రాణాంతకమైన సమస్యలు కూడా వస్తాయనీ రక్తహీనతకు 60 శాతం నులిపురుగులే సమస్యగా ఉంటాయన్నారు. ముఖ్యంగా సంవత్సరం పిల్లవాడి నుంచి 19 సంవత్సరాల యువకుడి వరకు పొట్టలో పెరిగే పురుగులతో బాధపడుతూనే ఉంటారనీ నులి పురుగులు, కొంకి పురుగులు, కొరడా పురుగులు, బద్దె పురుగులు, ఏలిక పాములు, దారపు పురుగులు.. ఇలా పొట్టలో చేరి అనేక రోగాలకు కారణమవుతుంటాయన్నారు. వీటి నివారణ కోసం వైద్య ఆరోగ్య శాఖ ప్రతి ఏడాది రెండుసార్లు జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని నిర్వహిస్తోందనీ సోమవారం ఆగస్టు 11న మాత్రలు వీడల్లో భాగంగా తాను మీ పాఠశాలకు వచ్చానని అన్నారు. ఈ మాత్రలు వేసుకొని వారికి 18న మాప్ఆప్ డేగా తప్పని సరిగా నులి పురుగుల మాత్రల పంపిణీకి చేయనున్నారనీ శంకర్ పేర్కొన్నారు. **నులి పురుగులతో పిల్లల్లో రక్తహీనత షాద్ నగర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి** పిల్లలు అరోగ్యంగా ఉంటేనే తల్లిదండ్రులకు సంతోషం. ఆరోగ్యంపై నిరంతరం అప్రమత్తతతో ఉండాలనీ షాద్ నగర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు. పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత, శారీరక, మానసిక అభివృద్ధిపై ప్రభుత్వం కూడా చర్యలు చేపడుతోందనీ ఆరోగ్య సమాజం కోసం ఎన్ని చర్యలు చేపట్టినా ఇంకా అనారోగ్య సమస్యలతో సతమతమవతున్నారనీ అలాంటివారికి వైద్యారోగశాఖ ఆరోగ్య సూచనలు సలహాలు ఇస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా సంవత్సరం పిల్లవాడి నుంచి 19 సంవత్సరాల యువకుడి వరకు పొట్టలో పెరిగే పురుగులతో బాధపడుతూనే ఉంటారనీ నులి పురుగులు, కొంకి పురుగులు, కోరడా పురుగులు, బద్దె పరుగులు, ఏలిక పాములు, దారపు పురుగులు ఇలా మన పొట్టలో చేరి అనేక రోగాలకు కారణమవుతుంటాయి. వీటి నివారణ కోసం వైద్య ఆరోగ్య శాఖ ప్రతి ఏడాది జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, బాలరాజు గౌడ్, దంగు శ్రీనివాస్ యాదవ్, అగ్గనూర్ బస్వం, శ్రీనునాయక్, పురుషోత్తం రెడ్డి, లింగారెడ్డిగూడెం అశోక్, సయ్యద్ ఖదీర్, హెల్త్ సూపర్వైజర్లు అమృత, సువర్ణ, స్వప్న, సుందరి, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## 38మందికి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారె




**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** పలువురు లబ్దిదారులకు మంజూరి కాబడిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీదుగా పంపిణీ చేశారు. సోమవారం స్థానిక ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మండల వ్యాప్తంగా ఎంపికైన 38 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.13.15లక్షల విలువైన చెక్కులను లబ్దిదారులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలు తీర్చడంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. అర్హులైన వారికి ప్రభుత్వం అందించే సహాయం చేరేలా ఎల్లప్పుడు కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** నేనుసైతం కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ పరిధిలోని దమ్మపేట మండలం పట్వారిగూడెం పాఠశాలలోని విద్యార్థులకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీదుగా విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. విద్యాభివృద్ధికి నేను సైతం చేయూత కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు అవసరమైన విద్యా సామాగ్రి ఉచితంగా అందిచాలనే సామాజిక సేవ పట్ల ఆసక్తి ఉన్న వారి ద్వారా పలు పాఠశాలల విద్యార్థులకు ఇప్పటికే విద్యాసామాగ్రిని ఎమ్మెల్యే అందజేశారు. ఇందులో భాగంగా సోమవారం నియోజకవర్గంలోని అన్నపురెడ్డిపల్లి మండలం ఎర్రగుంట గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కమధాని సుధీర్ 1000 నోట్ పుస్తకాలను ఉచితంగా అందించారు. ఆ పుస్తకాలను పట్వారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ పాఠశాలల విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, ఎంఈఓ కీసరి లక్ష్మీ, అశ్వారావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి, రెడ్డిమళ్ల వెంకటేశ్వరరావు, కూరం అర్జున్, బొల్లికొండ నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ఆల్విన్ కాలనీలో నాగ లింగేశ్వర స్వామి రుద్రాభిషేకంలో పాల్గొన్న ఎర్రబెల్లి సతీష్ రావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి శేర్లింగంపల్లి:** శ్రావణ సోమవారం సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ ధత్తాత్రేయ కాలనీలోని శ్రీ నాగ లింగేశ్వర స్వామి దేవాలయంలో జరిగిన రుద్రాభిషేకం ఉత్సవాల్లో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు నాగభూషణం, శ్రీనివాస్, యాదగిరి, దేవేందర్, యాదగిరి, రామకృష్ణ, నాగార్జున, కరుణాకర్ రెడ్డి మరియు నాయకులు కళ్యాణ్, సాయి గౌడ్, మాధవరెడ్డి, రాజు, మున్నీర్, శ్రీకాంత్, లక్ష్మి పాల్గొన్నారు.



## వెంకటేశ్వర నగర్ 35 బ్లాక్ సంక్షేమ సంఘం నూతన కమిటీ నియామకం...



**తెలుగు వెలుగు ప్రతినిధి శేర్లింగంపల్లి:** శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వెంకటేశ్వర నగర్ 35 బ్లాక్ సంక్షేమ సంఘం నూతన కమిటీ నియామకం జరిగింది. సంక్షేమ సంఘం గౌరవ సలహాదారులుగాకెపి. రాములు సాగర్, కె.పి.రామ్ సాగర్,ఆర్ కె. దయాసాగర్,శ్రీనివాస్ రెడ్డి కె. సత్యనారాయణ ప్రభు రావ్ లుఅధ్యక్షులుగా వేముల. ఆంజనేయులు జనరల్ సెక్రటరీగా కె. లక్ష్మణ్‌కోశాధికారిగా చింతకాయల హనుమంతరావు (అనిల్)ఉపాధ్యక్షులుగా గిన్నె ప్రవీణ్ సాగర్, బొమ్మ శ్రీధర్ కురుమ, కె.పి. శివ సాగర్ ఎమ్మెస్. భీమయ్య సాగర్, పి. వెంకటరమణ చారి,సంయుక్త కార్యదర్శులు గా పి. ఎల్లారెడ్డి, బాల గౌడ్ఎస్. శ్రీనివాస్. సత్యనారాయణ రెడ్డి . శ్రీధర్ ఉప కోశాధికారి. శివ కుమార్ అడ్వైజర్ సెక్రెటరీ. యాదగిరి యాదవ్,కొండ రాము, తదితరులు నియమితులయ్యారు.

## సొసైటీ అధ్యక్షులుగా సీనియర్ నేతలు దత్తుడు శ్రీను, సుబ్బారెడ్డి



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో(అనపర్తి):** అనపర్తి వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షునిగా అనపర్తి మండల టిడిపి అధ్యక్షులు, సీనియర్ నేత కొవ్వూరి శ్రీనివాసరెడ్డి ( దత్తుడు శ్రీను),కుతుకులూరు వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షునిగా నల్లమిల్లి సుబ్బారెడ్డి నియమితులయ్యారు. దత్తుడు శ్రీను, సుబ్బారెడ్డి ఇద్దరూ నల్లమిల్లి కుటుంబానికి వీర విధేయులుగా గుర్తింపు పొందారు.అధికారంతో పని లేకుండా పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా నల్లమిల్లి కుటుంబానికి అండగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషిచేసి మంచి గుర్తింపు పొందారు.పార్టీ ఆవిర్భావం నుండి దత్తుడు శ్రీను తెలుగుదేశం పార్టీలోనే కొనసాగడం విశేషం. అధ్యక్షులుగా నియమితులైన కొవ్వూరి శ్రీనివాసరెడ్డి, నల్లమిల్లి సుబ్బారెడ్డిని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, అనపర్తి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.ఇంకా పలువురు కూటమి నేతలు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

## కుట్టు మిషన్లు, బహుమతులు అందజేసిన మాజీ ఎమ్మెల్యే సత్తి




**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):**మండపేట రూరల్ అర్తమూరు కు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, ఎస్ బి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సత్తి బులి స్వామి రెడ్డి జన్మదినోత్సవం, ట్రస్ట్ స్థాపించి 30 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. సోమవారం అనపర్తి అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి చేతుల మీదుగా మహిళలకు కుట్టు మిషన్లు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ సత్తి రామకృష్ణారెడ్డి, చాణిక్య నర్సింగ్ హెూమ్ అధినేత డాక్టర్ జి ఎస్ ఎన్ రెడ్డి (రాయవరం), ఎస్ ఎల్ కనకరాజు స్వామి (ద్వారపూడి) తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడూరు పరశురాములు జన్మదిన వేడుకలు

**రామన్నపేట ఆగస్టు 11:** సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడూరు పరుశరాములు గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా జరిపినారు.యాదాద్రి జిల్లా అధ్యక్షులు పరిటాల రవి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. గౌడ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్నవారు పరకాల అంజయ్య గౌడ్ హరిబాబు గౌడ్, గంగవరపు యాదయ్య గౌడ్, ఘనకాని శ్రీనివాస్ గౌడ్, కునూరు సుధాకర్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## మెట్టు మధన్ మోహన్ రెడ్డి నివాళులర్పించిన ఎమ్మెల్యే దొంతి



**నెక్కొండ ఆగస్టు 11:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన మెట్టు నరసింహ రెడ్డి తండ్రి మెట్టు మధన్ మోహన్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా చిత్రపటానికి పూలు వేసి కుటుంబసభ్యులను పరామర్శించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, ఆయనతో పాటు నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,పెండెం రామానంద్,నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,డీసీసీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ,నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్,మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లు ఆవుల శ్రీనివాస్, లావుడ్యా తిరుమల్,మాదటి శ్రీనివాస్,రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, మండల కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను,నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,బొమ్మెరాబోయిన రమేష్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, కిసాన్ సెల్ అధ్యక్షులు గై లక్ష్మణ్, కర్ర చెన్న రెడ్డి,సోషల్ మీడియా నెక్కొండ మండల ఇన్చార్జ్ రావుల తిరుపతిరెడ్డి,బత్తుల సుబ్బారెడ్డి రామాలయం కమిటీ డైరెక్టర్ గుంటుపల్లి ప్రభాకర్ రావు,మహ్మద్ అన్వర్, వజ్రాల శేఖర్ రెడ్డి,రామరావు రాము,బాధవత్ బీమన్న,తల్లపెల్లి భాస్కర్, యూత్ కాంగ్రెస్ నాయకులు చిన్నూరి కార్తీక్,తదితరులు చిత్ర పటానికి పూలమాల వేసి నివాలులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## క్రాంతి హైస్కూల్లో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం.


- పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరాముల నాగేశ్వర్, ఆరోగ్యశాఖ అధికారి ఎం, రవిచందర్ రెడ్డి.



**నెక్కొండ ఆగస్టు 11:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని క్రాంతి హై స్కూల్లో జాతీయ నులిపురుగుల( నట్టల ) నివారణ దినోత్సవాన్ని ఆగస్టు 11 న పాఠశాలలోని ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరాముల నాగేశ్వర్ ఆధ్వర్యంలో ఆరోగ్య శాఖ అధికారి ఎం, రవిచంద్రారెడ్డి మాట్లాడుతూ పిల్లల్లో ఎదుగుదలను, నిషేధిస్తూ అనారోగ్య పరిస్థితులు కలిగించే ఈ నటల నివారణ గోలీలను ఎదుగుదల లో ఉన్న ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు తప్పనిసరిగా వేసుకోవాలని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ఆరోగ్య సిబ్బంది ఏ ఎన్ ఎం నాగలక్ష్మి,ఆశా పద్మ పాఠశాలలోని ప్రతి విద్యార్థికి ఆల్బెండజోల్ టాబ్లెట్స్ అందించడం జరిగింది. అయితే పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ రాముల నాగేశ్వర యొక్క సూచన మేరకు అనారోగ్య పరిస్థితులు ఉన్న విద్యార్థిని, విద్యార్థులకు కాకుండా ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్క బాల,బాలికలందరికీ జాతీయ నులిపురుగుల (నట్టల) ఆల్బెండజోల్ టాబ్లెట్స్ ని ప్రతి విద్యార్థిని విద్యార్థులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ఎం నాగలక్ష్మి ఏఎన్ఎం, ఆర్, పద్మ ఆశ లతోపాటు పాఠశాల యాజమాన్యం పి సుమన్, ఏ సదానందం, జి సంపత్, బి రమేష్, సిహెచ్ సూరయ్య, సిహెచ్ రాజమౌళి, మాధవి, పద్మ,శిల్పా,రవళి,పీఈ టీ అనిత లు మిగతా విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## బబ్బూరు అశోక్ గౌడ్ పిల్లల నూతన పట్టువస్త్రాల అలంకరణ మహెూత్సవం

- హాజరైన మాజీమంత్రి, మాజీ ఎమ్మెల్యేలు, బిఆర్ఎస్ నాయకులు




**యాదాద్రి భువనగిరి ఆగస్టు 11:** హైదరాబాద్ ఆదివారం రాత్రి పీర్జాదిగూడలో అమ్మ శబరి డిఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో హెచ్ఎంటివీ రీజినల్ కో ఆర్డినేటర్ బబ్బూరు అశోక్ గౌడ్ పిల్లల నూతన పట్టువస్త్రాల అలంకరణ మహెూత్సవానికి కుటుంబ సభ్యులతో కలసి హాజరై, చిన్నారులను ఆశీర్వదించిన మాజీ మంత్రి,ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు బూడిద బిక్ష మయ్య గౌడ్ ,డా.గాదరి కిశోర్ కుమార్ , కంచర్ల భూపాల్ రెడ్డి ,కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి , బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణ రెడ్డి , ఒంటెద్దు నర్సింహ రెడ్డి,గుజ్జ యుగంధర్ రావు , జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ రేగట్టే మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప కామరాతిదేవి మాంకాలమ్మ బుగ్గ పోచమ్మలకు బోనాలు సమర్పణ



**యాదాద్రి భువనగిరి ఆగస్టు 11:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటాకొండూర్ మండలం నాంచారిపేటలో ఆదివారం రోజున సాయంత్రం శ్రావణ మాసం సందర్భంగా నాంచార్ పేట గ్రామంలోని బీరప్ప కామ రాతి దేవి మాంకాలమ్మ బుగ్గ పోచమ్మ శ్రీ బీరప్ప కురుమ సంఘం సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా బోనాలు సమర్పించారు. మహిళలు యూత్ సంఘ సభ్యులు అందరూ పాల్గొని విజయవంతం చేసినారు.

# ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించండి

**• డీఐజీని కోరిన ఎంపీ అవినాష్**



**పులివెందుల ఆగస్టు 11:-** ప్రశాంతంగా జెడ్పిటిసి ఉప ఎన్నికలు నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని కర్నూల్ డిఐజి కోయా ప్రవీణ్ ను కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి కోరారు. సోమవారం స్థానిక డి.ఎస్.పి కార్యాలయంలో డిఐజి ని కలిసి 10 నిమిషాల పాటు చర్చించారు. వైసీపీ నాయకులను వందల మందిని బైండోవర్ చేయడం జరిగిందని వారందరిని వదిలిపెట్టి వారి ఓటు చేసుకోవడానికి అవకాశం కల్పించాలన్నారు. కూటమి కి చెందిన బయటి వ్యక్తులు ఎన్నికలు జరిగే ప్రాంతాలలో ఉన్నారని వారిని వెంటనే పంపించాలన్నారు. అలాగే ఓటర్ సిప్పులను టిడిపి నాయకులు తీసుకోవడం జరిగిందని వారికి తిరిగి ఇప్పించాలని కోరారు.

# కొలువుదీరిన శ్రీ పట్టాభిరామ హెూల్సేల్ మండి మర్చంట్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం



**ప్రొద్దుటూరు ఆగస్టు 11:-** స్థానిక మండి కాంప్లెక్స్ రోడ్డులోని పట్టాభిరామ హెూల్సేల్ మండి మర్చంట్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సోమవారం కొలువుదీరింది. ఈ కార్యవర్గం ప్రెసిడెంట్ గా ప్రొద్దుటూరు రోషన్, వైస్ ప్రెసిడెంట్స్ గా చెన్నూరు మోహన్ రెడ్డి , ఎం.సి. దసిగిరియాదవ్, కార్యదర్శిగా రామకృష్ణారెడ్డి, కోశాధికారిగా రవీంద్రనాథ్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ గా బైసాని శ్రీనివాసులు, కమిటీ మెంబర్స్ గా బాలకృష్ణ యదవ్, కృష్ణా రెడ్డి, గురివిరెడ్డి, వీరభద్రయ్య, సతీష్ బాబు ఎన్నికవ్వగా వారు ప్రమాణ స్వీకారం చేశారు.

# అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ యన్.సి.సి విద్యార్థులకు స్కాట్ సామాగ్రి పంపిణీ



**ప్రొద్దుటూరు ఆగస్టు 11:-** పట్టణంలోని ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో సోమవారం అనిబిసెంట్ మున్సిపల్ హై స్కూల్ యన్. సి.సి స్కాట్ విద్యార్థులకు స్కాట్ సామాగ్రి దాత భూమిరెడ్డి శైలజ కుమార్తె లావనూరు రాధిక (టెక్సాస్) కుటుంబ సభ్యులు కీ! భూమిరెడ్డి శివ కళ్యాణ్, భూమిరెడ్డి కేశవరెడ్డి జ్ఞాపకార్థం స్కాట్ విద్యార్థులకు స్కాట్ సామాగ్రి పంపిణీ చేశారు. ఈ ఈ సందర్భంగా దాత భూమిరెడ్డి శైలజ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని బాగా చదివి వారు చదువుతున్న పాఠశాలకు మంచి పేరు తేవాలని కోరారు. సంస్థ అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన ప్రధానోపాధ్యాయుడు గురప్ప అలాగే వ్యాయామ ఉపాధ్యాయుడు సుధాకర్, దరిశ నాగరాజు తమ ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ వారిని స్కాట్ విద్యార్థులకు అవసరమైన సామగ్రి అందచేయమని కోరడం జరిగినది ఇప్పుడు దాతలు సహకరించి ముందుకు వచ్చారని వారికి మా ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ తరపున హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గీత మాట్లాడుతూ దాతలు చేసిన సహాయం మరువలేనిదని విద్యార్థులు ఏ స్థాయిలో ఉన్నాకూడా సహాయం చేసిన దాతలను మరువ కూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బచ్చు వెంకట సుబ్బయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయుడు నాగరాజు, సుధాకర్, వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రశాంత్, సంస్థ ప్రధాన కార్యదర్శి కుండా మాధవ పాల్గొన్నారు.

# మంత్రి నాదెండ్ల మనోహర్‌ను కలిసిన దాసరి రవిశంకర్

**వేంపల్లె ఆగస్టు 11: –** రైల్వే కోడూరు మార్కెట్ యార్డు చైర్మన్ ప్రమాణ స్వీకారానికి వచ్చిన రాష్ట్ర పౌరసర ఫరాల శాఖ మంత్రి నాదెం డ్ల మనోహర్ ను జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత డాక్టర్. దాసరి రవిశంకర్ సోమవారం రేణిగుంట విమానాశ్రయం లో కలిసి బుకే ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం తిరుపతి ఎమ్మెల్యే అరవ శ్రీనివాసులు, రైల్వే కోడూరు ఎమ్మెల్యే శ్రీధర్, పసుపు లేటి హరి ప్రసాద్,జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతం శెట్టి నాగేంద్ర,అడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి, బిజెపి అధ్యక్షుడు విశ్వనాథ్ లతో కలిసి రైల్వేకోడూరు లోని ప్రమాణ స్వీకార సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్. దాసరి రవిశంకర్ కడపలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ ఈ కార్యక్రమానికి తమ పార్టీ నేత రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ రావడం తమకు ఎంతో సంతోషం గానూ సభకు నిండుదనం చేకూరి నందని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని తెలిపారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కూడా ప్రభుత్వం కల్పించనుందని అన్నారు.



# వైసీపీకి ఓటమి భయం

**• శాంతియుతంగా మొదటి సారి ఎన్నికలు - ప్రజలు సమస్యల ను వంద రోజుల్లో పూర్తి చేస్తాం • ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి**



**పులివెందుల ఆగస్టు 11:-** వైసీపీ నాయకుల్లో ఓటమి భయం పుట్టుకుందని, పులివెందులలో కొన్ని దశాబ్దాల తర్వాత మొదట సారీ శాంతియుతంగా, ప్రశాంతంగా ఉప ఎన్నికలు జరుగుతున్నా యనీ, అరాచకాలు దౌర్జన్యాలు కుట్రలు లేకుండా ఎన్నికలు జరగనున్నాయని ప్రభుత్వ విప్, జమ్మలమడుగు శాసన సభ్యులు ఆదినారాయణ రెడ్డి అన్నారు. పట్టణంలోని స్థానిక తెదేపా కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ పులివెందుల మొదటిసారి ఉప ఎన్నికలు శాంతియుతంగా నిర్వహిస్తు న్నామని కానీ వైసీపీ నేతలు రివర్స్ స్టేట్మెంట్స్ ఇస్తున్నార న్నారు.పులివెందుల మండలంలో వైకాపాకు వ్యతిరేకత టీడీపీకి అనుకూలత పెరిగింది అన్నారు.సమస్య చెప్పిన వెంటనే 48 గంటల్లో ఎర్రబెల్లి చెరువుకి నీళ్ల సమస్య తీర్చడం గతం కంటే అన్నదాత సుఖీభవ ఎక్కువ ఇవ్వడం, అరటి రైతుల సమస్యలు పరిష్కారం కోసం ఇన్పుట్ సబ్సిడీ , జాతీయ రహదార్లు ,ఇక్కడికి వచ్చిన గృహ శాఖా మంత్రి 500 ఇళ్ళు మంజూరు చేస్తామని చెప్పడం , పింఛన్లు నాలుగు వేలకు పెంపు , కొత్తగా అర్హులైన వారికి రేషన్ కార్డులు మంజూరు చేయడం వలన పార్టీకి అనుకూలత ఏర్పడిందన్నారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలకు భక్తి పెరిగిందనీ ధర్మబద్ధంగా ఎన్నికలు నిర్వహిస్తున్నాం అన్నారు. వైకాపా వారికి కూడా ఎంపీ,మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రచారం చేశారు అని జగన్ ను కూడా ఎన్నికల ప్రచారానికి రావాలని కోరాం అన్నారు. గతంలో నామినేషన్ లు కూడా వేయలేని పరిస్థితిని వైసిపి కల్పిస్తే మేము పులివెందుల,ఒంటిమిట్ట రెండు చోట్ల 11 మంది చొప్పున నామినేషన్ వేశారు అని కానీ మమల్ని దౌర్జన్యం చేస్తున్నారు, అరాచకాలు చేస్తున్నారని నిందలు వేస్తున్నారన్నారు. దౌర్జన్యం వైకాపా ఆయుధమని, మాకు అభివృద్ధి ఆయుధం అన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలోనూ చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలోనూ అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతూ పోతుందన్నారు. గతంలోనే తిరుపతిలో జరిగిన ఉప ఎన్నికల్లో వారు చేసిన తప్పులకు సంబంధించిన అధికారులు కూడా సస్పెండ్ అయ్యారన్నారు. లిక్కర్ కేసులో కృష్ణ మోహన్ రెడ్డి ఇరుక్కు పోయారనీ ఇంకా 45 మంది పై కేసు నమోదైంది అని త్వరలో ఛార్జ్ షీట్ వేయబోతున్నారన్నారు.ఇంకా నాలుగేళ్ల ప్రభుత్వం ఉంది ఇంకా అనేక సంక్షేమ అభివృద్ధి చేస్తామన్న నమ్మకం ప్రజల్లో ఏర్పడిందన్నారు.2019 నాటి ధైర్యం ఇప్పుడు జగన్ కు లేదు అన్నారు. వైసీపీ అంతరించి పోతుందనీ, ప్రజల మద్దతు మాకు సంపూర్ణంగా ఉందన్నారు. ఓటర్లకు మేము చెప్పిన దానిపై ఆకర్షితులు అయ్యారనీ పులివెందుల ప్రజలకి సంపూర్ణ స్వాతంత్రం ఆగస్టు 14 న ముందే రాబోతోందనీ తెలిపారు.ఎన్నిక నోటిఫికేషన్ నాటికి ఓట్ల షిఫ్టింగ్ జరిగిందనీ అపుడు అంతా మొద్దు నిద్రపోయి లో ఉండి ఇప్పుడు వైసిపి హంగామా చేస్తుందనీ అన్నారు.వివేక హత్య కేసులో న్యాయం కోసం కుమార్తె సునీత పోరాడుతుందనీ ఆమె బాధ తీరాలని మేము కూడా కోరుకుంటున్నామన్నారు.

# చెత్త పన్ను తిన్న 18 మందిపై వేటు

**• రూ.16 లక్షల మేర అక్రమ వసూళ్లు కేసు నమోదు చేసి రికవరీ చేస్తాం • ఎల్ఆర్ఎస్ను సద్వినియోగం చేసుకోండి • కడప నగరపాలక సంస్థ కమిషనర్ మనోజ్ రెడ్డి**



**కడప ఆగస్టు 11:-** అక్రమంగా చెత్త పన్ను వసూలు చేసి నగరపాలక సంస్థకు జమ చేయని 18 మంది - సిబ్బందిపై చర్యలు తీసుకున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ మనోజ్ - రెడ్డి వెల్లడించారు. సోమవారం తన చాంబర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చెత్త పన్ను అక్రమ వసూళ్లపై ఆరు టీములు ఏర్పాటు చేసి పూర్తిస్థా యిలో సమగ్రంగా విచారణ చేసామన్నారు. 2400 కు పైగా కమర్షియల్ సముదాయాలపై విచారణ చేయగా 258 సముదాయాల నుంచి అక్ర మంగా చెత్త పన్ను వసూలు చేశారని తేలింద న్నారు. నాలుగు లక్షల 20 వేల రూపా యలకు సంబంధించి స్లిప్స్, ఫోన్ పే లావాదేవీలను సిబ్బంది దగ్గర గుర్తిం చామ న్నారు. మరో 12 లక్షల రూపాయలు కూడా సిబ్బంది వసూలు చేసినట్టు కమర్షియల్ సముదాయాల యజ మానులు తమకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారన్నారు. పూర్తిగా క్రాస్ వెరిఫికేషన్ చేసిన తర్వాత మొత్తంగా పదహారు లక్షల రూపాయల మేర అవినీతి జరిగినట్లు నిర్ధారణకు వచ్చామన్నారు. బాధ్యులైన వారి పై కేసు నమోదు చేసి,వసూలు చేసి నగర పాలక సంస్థకు జమ చేయకుండా తినేసిన డబ్బులను రికవరీ చేస్తామని తెలిపారు. ఇప్పటివరకు 18 మందిపై చర్యలు తీసుకుందాం అన్నారు. మున్సి పల్ హెల్త్ ఆఫీసర్ ను ప్రభుత్వానికి సరెండర్ చేశామన్నారు. మరో ఇన్చార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్, 8 మంది సచివాలయ సెక్రటరీలు, 6మంది ఆప్కాస్ ఉద్యోగులు, ఒక రెగ్యులర్ పిహెచ్ మేస్త్రి, కంటింజెంట్ వర్కర్ పై చర్యలు తీసుకునామన్నారు. చెత్త పన్ను వసూలు కోసం సిబ్బంది ఎవరైనా వస్తే తమకు ఫిర్యాదు చేయాలన్నారు. ఎవరు కూడా చెత్త పన్ను చెల్లించవద్దన్నారు.**ఎల్ ఆర్ ఎస్ ను సద్వినియోగం చేసుకోండి** ప్రభుత్వం తీసుకొచ్చిన లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ మనోజ్ రెడ్డి తెలిపారు. అనాథరైజ్డ్ లేఅవుట్ లలో స్థలాలు కొని ఇళ్లను నిర్మించుకున్న వారు రెగ్యులర్ చేసుకోవాలన్నారు. తమ స్థలాలపై రిజిస్టర్ డాక్యుమెంట్లు కలిగి ఉన్నవారు అక్టోబర్ 24 లోపు ప్రాథమికంగా 10వేల రూపాయల ఫీజు చెల్లించి ఆన్లైన్ చేసుకోవాలన్నారు. 2025 జూన్ 30 ముందు కట్టడాలకు ఎల్ఆర్ఎస్ వర్తిస్తుందన్నారు. ఓపెన్ స్పేస్ లేని అవుట్లలో వసూలు చేసే పన్నును కూడా ఏడు శాతానికి తగ్గించడం జరిగిందన్నారు. నగరంలో అనుమతి లేకుండా దాదాపు నూరు లేఅవుట్లు ఉన్నాయని, వాటి నుంచి నగరపాలక సంస్థకు గరిష్టంగా 15 కోట్ల మేర ఆదాయం వచ్చే అవకాశం ఉందన్నారు.

# అవినాష్ రెడ్డి వాస్తవాలు మాట్లాడాలి: టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి



**పులివెందుల ఆగస్టు 11:-** ఓటమి భయంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాటకాలు చేస్తుందని పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి పేర్కొన్నారు సోమవారం సాయంత్రం స్థానిక టిడిపి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ పులివెందుల జరుగుతున్న జడ్పీ ఉప ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఓటమి భయంతో అన్ని రకాల గా ఎన్నికలను రద్దు చేయించాలని ప్రయత్నం చేస్తుందని అవినాష్ రెడ్డి అన్నారు నల్లగొండవారి పల్లి మరియు నల్లపురెడ్డిపల్లి రెడ్డి పల్లి గ్రామంలో కొన్ని ఓట్లు వేరే పోలింగ్ బూత్ లో పడిన విషయాన్ని తీసుకొని రాద్ధాంతం చేస్తూ హైకోర్టుకు ఎక్కడం జరిగిందన్నారు దీంతో హైకోర్టు కూడా వారు అదే పంచాయతీలో ఉన్నారు కదా వేరే పంచాయతీలో లేరు కదా అని ప్రశ్న వేసి ఇప్పుడు మార్చాలంటే కుదరదు అని స్పష్టంగా అదేచాలు ఇవ్వడం జరిగింది అన్నారు ఈ విషయం పైన మేము కూడా మా అధినాయకునికి తెలియజేసి ప్రజలు ఇలా ఇబ్బందులు పడుతున్నారని ఆయనకు చెప్పడం జరిగింది అన్నారు దానికి సంబంధించి ప్రజలు ఇబ్బందులు పడకుండా ఆర్టిసి బస్సులు ఉచితంగా నడిపి ఓటర్లను వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాల వద్దకు తీసుకెళ్ళేందుకు ఏర్పాట్లు చేశామని అన్నారు ఇక డబ్బులు విషయానికి వస్తే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వారు డబ్బులు పంపలేదా అని సూటిగా ప్రశ్నించారు మేము పంచామా లేదా అనేది పక్కన పెడితే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వారు ఇంటింటికి వెళ్లి డబ్బులు ఇచ్చిన కాదా ఇది కాదు అని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి వారికి ఇష్టమైన ఏసుప్రభు ఫోటో తీసుకొని ప్రమాణం చేయగలడా అలా చేస్తే నేను వెంటనే ఎన్నికల నుంచి తప్పుకుంటానని బీటెక్ రవి అన్నారు అని తప్పులు వారి చేసి అనవసరంగా వారి చేతిలో మీడియా ఉందని మాపైన అభండార వేయడం వారికి అలవాటుగా మారిందని ఇది సరైన పద్ధతి కాదని బీటెక్ రవి హెచ్చరించారు నేడు జరగబోయే ఎన్నికల్లో తప్పకుండా మేము విజయం సాధిస్తామని బీటెక్ రవి ధీమా వ్యక్తం చేశారు

# రాహుల్ గాంధీ అరెస్టు చేయడం అప్రజాస్వామికం

**• కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఇర్ఫాన్ భాష**

**ప్రొద్దుటూరు ఆగస్టు 11 :-** దేశంలో గత సార్వత్రిక ఎన్నికలపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లేవనెత్తిన అనేక సందేహాలకు ఆరోపణలకు ఎలక్షన్ కమిషన్ సమాధానం ఇవ్వకపోగా రాహుల్ గాంధీని అరెస్టు చేయడం అప్రజా స్వామికమని ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఇర్ఫాన్ భాష విమర్శించారు. ఓటు హక్కు అనేది ప్రజాస్వామ్యానికి పునాది లాంటిదని ఒక్క ఓటు విషయంలోనే సమానత్వం ప్రస్ఫుటంగా కనిపిస్తుందన్నారు. రాజ్యాంగం మనకు ఇచ్చిన పవిత్రమైన ఓటు బిజెపి అధికార దాహానికి బలి అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దొడ్డిదారిన గెలిచేందుకు బిజెపి ఎన్నికల కమిషన్ నే కలుషితం చేయడం బాధాకరమన్నారు. స్వతంత్ర వ్యవస్థ కాస్త బిజెపి చేతుల్లో కీలుబొమ్మగా మారిందని విమర్శించారు. గత ఎన్నికలలో జరిగిన మోసాలపై అనేక సందేహాలు ఆరోపణలు చేసిన రాహుల్ గాంధీకి సమాధానాలకు స్పష్టమైన బదిలీవ్వాలని డిమాండ్ చేశారు. ఓటు చోరీ గురించి రాహుల్ గాంధీ సవివరమైన ప్రజెంటేషన్ ద్వారా లేవనెత్తిన సందేహాలు ఆరోపణలు సమాధానం ఇవ్వకపోగా కర్ణాటక రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ దిక్కుమాలిన డిక్లరేషన్ ఇవ్వాలని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో చావుతప్పి కన్నులతో



పోయిన స్థితిలో బయటపడినా బిజెపి అరచి కాలంలోనే హర్యానా మహారాష్ట్ర వగైరా రాష్ట్రాల అసెంబ్లీలకు జరిగిన ఎన్నికల్లో అనూహ్యంగా అధికార కూటమి గెలవడంలో కూడా ఖచ్చితంగా ఏదో మోసం జరిగిందన్న అనుమానం సామాన్యులకు రావడం సహజం అన్నారు. ఎన్నికల ప్రక్రియలోనే మోసం జరిగితే ప్రజల ఆకాంక్షలకు అర్థం ఏముందన్నారు రాహుల్ గాంధీ ప్రారంభించిన ఓట్ చోర్ క్యాంపెయిన్ ను ఆంధ్రప్రదేశ్లో సైతం కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రతి గడపకు చేరుస్తామని అన్నారు. అధికార దుర్వినియోగం చేసిన ఎన్నికల కమిషన్ వైఖరిని ఎండగడతామని ఆయన స్పష్టం చేశారు.

# నేడు సీఆర్‌పీసీ 144 సెక్షన్ అమలు

**పులివెందుల ఆగస్టు 11:-** జడ్పిటిసి ఉప ఎన్నికల సందర్భంగా పట్టణ పరిధిలో 144 సెక్షన్ చేస్తున్నట్లు డి.ఎస్.పి మురళి నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఎన్నికల సందర్భంగా పట్టణంలో ఎవరు గుంపులు గుంపులుగా ఉండకూడదని, అలాగే అన్ని వ్యాపార సముదాయాలు మూసివేయాలని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద కూడా ఈ సెక్షన్ అమల్లో ఉంటుంది అన్నారు. ఊరేగింపులు,ర్యాలీలు చేయరాదని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# పోలీసులు ప్రశాంతత పోలింగ్‌కు సహకరించాలి



**ప్రొద్దుటూరు ఆగస్టు 11:-** నేడు జరిగే పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నికలలో పోలీసులు ప్రశాంత పోలింగ్ కు సహకరించాలని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు.సోమవారం స్థానిక దొరసానిపల్లె లోని ఆయన నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ నేడు పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక సందర్భంగా వైసీపీ శ్రేణులు టిడిపి దౌర్జన్య కాండను అడ్డుకునేందుకు వైసీపీ శ్రేణులు ఉదయం 6 గంటల నుండే ఎంపీ అవినాష్ ఇంటి వద్దకు చేరుకోవాలని, వైఎస్ రాజశేఖరరెడ్డి కుటుంబ గౌరవం, జగన్ ప్రతిష్ఠ కోసం ఈ ఎన్నికలలో వైసీపీ ని గెలిపించాలని కోరారు. కాగా పోలీసుల సహకారంతో టిడిపి ఎమ్మెల్యేలు, వారి అనూనయులు, దొంగ ఓట్ల కోసం చేరుకున్నారని వివరించారు. ప్రశాంత పోలింగ్ జరిగిన పక్షంలో పోలీసులకు తాను క్షమాపణ చెబుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు పోరెడ్డి నరసింహారెడ్డి, ప్రొద్దుటూరు వైసీపీ పట్టణాధ్యక్షులు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి పాల్గొన్నారు.

# హర్ష టయోటా షోరూంను ప్రారంభించిన సర్పంచ్ కొని రెడ్డి



**ప్రొద్దుటూరు ఆగస్టు 11 :-**ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని మైదుకూరు రోడ్డులో నూతనంగా నిర్మించిన హర్ష టయోటా కార్ల షోరూమ్ ను సోమవారం కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని మైదుకూరు రోడ్డులో హర్ష టయోటా షోరూంను తన చేతుల మీద ప్రారంభం చేయడం సంతోషకరమన్నారు. టయోటా కంపెనీకి చెందిన కార్లు ప్రొద్దుటూరు పరిసర ప్రాంతాలలో ఎక్కువగా ఉన్నాయని వినియోగదారులకు అందుబాటులో ఉండే విధంగా సర్వీస్ సెంటర్ ను ఏర్పాటు చేయాలన్న నిర్ణయం అభినందనీయ మన్నారు అలాగే సర్విస్ తో పాటు కార్ల విక్రయాలు జరుపుతున్నారని తెలిపారు. అలాగా అత్యధిక టెక్నాలజీతో ఏర్పాటు చేసిన సర్వీస్ సెంటర్ ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్ల వినియోగదారులకు అవసరమైన సేవలను అందించి వారి మండలాలు పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు కోనిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ కార్యవర్గ సభ్యులు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి ఒంటేరు భాస్కర్ రెడ్డి చిలకల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీ కింద వ్యవసాయ పరికరాలు

## - వ్యవసాయ శాఖ - ఆత్మకూరు(ఎం)

**యాదాద్రి ఆగస్టు 11 :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ యాంత్రికరణ పథకం (2025-26)కింద ఆత్మకూరు(ఎం) మండలానికి 76 బ్యాటరీ స్ప్రేయర్స్,12 పవర్ స్ప్రేయర్స్, 4 రోటవేటర్స్,1 సీడ్ కమ్ ఫర్టిలైజర్ డ్రిల్, 3 డిస్క్ హారో /కల్టీవేటర్స్ / ఎంబి ప్లవ్, 1 బండ్ ఫార్మర్,1 బ్రష్ కట్టర్,1 పవర్ టిల్లర్,1 స్ట్రా బేలర్, మంజూరు చేయడం జరిగింది. ఆసక్తి గల రైతులు ఆగస్టు 14 వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలి. అప్లికేషన్ ఫారంతో పాటు ఆధార్ కార్డు, పట్టా పాసుబుక్ జిరాక్స్, ట్రాక్టర్ పరికరాలకు ట్రాక్టర్ ఆర్సీతో పాటు ఫోటో జత చేసి క్లస్టర్ రైతు వేదికలలో ఏఈఓలు, ఏఓకు అందజేయాలనీ, ఎస్సీ ఎస్టీ, మహిళా రైతులకు50 శాతం సబ్సిడీ, తదితరులకు 40శాతం సబ్సిడీతో మంజూరు చేయడం జరిగింది అని మండల వ్యవసాయ అధికారిణి బి.పూజా పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

# ఎన్నికల ఏర్పాట్లు పూర్తి: ఆర్ఓ వెంకటపతి



**పులివెందుల ఆగస్టు 11:-** ఎన్నికల ఏర్పాట్లు పూర్తి చేశామని మొత్తం 15 పోలింగ్ కేంద్రాలకు గాను ఒక పోలింగ్ కేంద్రంలో పిఓ, ఏపీ ఓ తో పాటు ముగ్గురు ఇతర సిబ్బంది నీ నియమించి పోలింగ్ కేంద్రానికి సంబంధించిన ఎన్నికల సామాగ్రిని వారికి అప్పగించి ప్రత్యేక వాహనాల లో పోలింగ్ కేంద్రాలకు చేర్చడం జరిగిందని ఎన్నికల అధికారి వెంకటపతి తెలిపారు. ఓటింగ్ సరళిని ఎప్పటికప్పుడు తెలుసుకోవడం కోసం 15 మందిని మైక్రో అబ్జర్వ్ లను నియమించమన్నారు. అలాగే రిజర్వ్ స్థానంలో కూడా కొంత సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మొత్తం 15 పోలింగ్ కేంద్రాలు 10601 ఓట్లు ఉన్నాయి. 1 వ పోలింగ్ లో 620, 2 లో 623, 3 లో 492, 4 లో 499, 5 లో 636, 6 లో 834, 7 లో 834, 8 లో 556, 9 లో 556, 10 లో 556, 11 లో 565 , 12 లో 667 13 లో 1288 14 లో 1273, 15 లో 602 ఓట్లు ఉన్నాయి. గ్రామాల వారీగా రాగిమానుపల్లి లో 1243, అచ్చువెల్లి లో 991, ఎర్రిపల్లి లో 636, ఎర్రిపల్లి 1 లో 2224, ఎర్రిపల్లి 2 లో 1677, ఈ కొత్తపల్లి లో 3228, కనంపల్లె లో 602 ఓట్లు ఉన్నాయి.**భారీ బందోబస్తు ఏర్పాటు** ఎన్నికలు సజావుగా నిలిపించడానికి ఏర్పాటు చేసినట్లు డిఎస్పి మురళి నాయక్ తెలిపారు. 12వ తేదీ పోలింగ్ సందర్భంగా ఇద్దరు అదనపు ఎస్పీలు, ముగ్గురు డిఎస్పీలు, 20 మంది సిఐలు, 50 మంది ఎస్సైలు , 421 మంది పోలీస్ సిబ్బందిని నియమించడం జరిగిందని ఆయన తెలిపారు

# ప్రజలకు ప్రయోజనకంగా రామ్ విల్లాస్ ధరలు

**ప్రొద్దుటూరు టౌన్ ఆగస్టు 11 :-** ప్రజలకు అందుబాటు ధరల రామ్ విల్లాస్ ఫ్లాట్స్ లభిస్తాయని ఎస్ స్క్వేర్ అధినేత నరసింహ తెలిపారు.సోమవారం ఆయన, రామ్ విల్లాస్, ఐరా ఇన్ ఫ్రా డెవలపర్స్ వారు సంయుక్తంగా ఏర్పాటు చేసిన రామ్ విల్లాస్ ప్రాజెక్టు కు భూమి పూజ చేసి ప్రారంభించారు. అనంతరం ఎస్ స్క్వేర్ అధినేత నరసింహ మాట్లాడుతూ పొద్దుటూరు ఎర్రగుంట్ల ప్రధాన రహదారిలో, అన్ని రకాల సదుపాయాలతో, మౌలిక సదుపాయాలతో పాటు, పన్నెండున్నర ఎకరాలలలో అన్ని రకాల లీగల్ సర్వీసులతో, అన్ని బ్యాంకుల లోన్ సదుపాయాలతో 5 ఎకరాలలో డబుల్ బెడ్రూం ఫ్లాట్ ను 50 లక్షల ప్రారంభ ధరతో అందిస్తున్నామని వివరించారు. ప్రొద్దుటూరు ు యర్రగుంట్ల రోడ్డుతో పాటు, చాగలమర్రి ు రాయచోటి హైవే కూడా ఈ వెంచర్ కు అతి సమీపంలో వున్నాయని తెలిపారు. ఈ వెంచర్ నందు టెంపుల్ కూడా ఏర్పాటు చేస్తారన్నారు. కావున ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెంచర్ పార్ట్నర్స్ వారు, వెంకట్రామిరెడ్డి, బసిరెడ్డి వీర కుమార్ రెడ్డి, బసిరెడ్డి వీర కళ్యాణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




# కాంట్రాక్టు లెక్చరర్స్ సర్వీస్ రెగ్యులరైజేషన్ ప్రక్రియ వెంటనే పునఃప్రారంభించాలి

## ● ప్రభుత్వానికి పిడిఎఫ్ ఎమ్మెల్సీ గోపిమూర్తి

**తాడేపల్లి ఆగస్టు 11:-** ఎలక్షన్ కోడ్ కారణంగా చివరి దశలో నిలిచిపోయిన కాంట్రాక్టు లెక్చరర్స్ సర్వీస్ రెగ్యులరైజేషన్ ప్రక్రియ వెంటనే పునఃప్రారంభించాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం గుంటూరు జిల్లా తాడేపల్లిలో ఇంటర్మీడియట్ బోర్డు వద్ద కాంట్రాక్టు లెక్చరర్స్ పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జాయింట్ డైరక్టర్ తాతారావు కి డిమాండ్స్ తో కూడిన వినతి పత్రం అందజేశారు. కమీషనరేట్ ముందు బైఠాయించి న్యాయం చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు మాణిక్యం గొర్ల,బిజె గాంధీ,కె.రత్న కుమారి,ఉమా,లతా తదితరులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రెగ్యులర్ ప్రక్రియ చిట్ట చివరి దశ వరకు తీసుకొచ్చి ఎలక్షన్ కోడ్ వచ్చే వరకు తాత్సారం చేసి గొంతు కోసిందని వాపోయారు. ఎన్నికల ప్రచార సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు కూటమి అధికారంలోకి రాగానే న్యాయం చేస్తామని ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని కోరారు. అదేవిధంగా మే నెలకి సంబంధించిన 2024 మరియు 2025 పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని,పదవీ విరమణ వయసు 62 కి పెంచాలని కోరారు. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్స్ వెంటనే పరిష్కరించాలని కోరారు. లేని యెడల భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దయాకర్,కాశీరత్నం,జాన్ బాబు,శ్యాం కిరణ్,రామకృష్ణ,లక్ష్మణ్,కృష్ణమూర్తి, ఓబయ్య,ఖాదర్ వలీ,రేవతి తదితర నాయకులు రాష్ట్ర నలుమూలల నుండి సభ్యులు పాల్గొన్నారు.




# నులి పురుగులను నివారిద్దాం: డాక్టర్ తేజస్వి

**ఉరవకొండ ఆగస్టు 11:-** వజ్రకరూర్ మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సోమవారం మండల వైద్య అధికారులు డాక్టర్ తేజస్వి డాక్టర్ సర్దార్ వలి ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పోస్టర్ లును విడుదల చేశారు. వారు మాట్లాడుతూ పిల్లలలో నులి పురుగుల ద్వారా సంక్రమించే రక్తహీనతను అధికమించడానికి ఏడాదికి రెండుసార్లు ఆల్బెండజోల్ మాత్రలు మింగించడం జరుగుతుందన్నారు. సి హెచ్ ఓ లక్ష్మీదేవి, హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణ, ఎం పి హెచ్ ఈ ఓ గురు ప్రసాద్, సూపర్వైజర్లు నాగ శంకర్, సుశీలమ్మ, హెల్త్ అసిస్టెంట్లు , ఎం ఎల్ హెచ్ పీ లు, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# చెన్నూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా ముళ్ల శ్రీనివాసులు రెడ్డి

## ● డైరెక్టర్లుగా నీలం గోవింద్ రెడ్డి, మాకం వెంకటసుబ్బయ్య( భరత్)




**చెన్నూరు ఆగస్టు 11:-** చెన్నూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా చెన్నూరు మండలం ఓబులంపల్లి గ్రామానికి చెందిన ముళ్ళ శ్రీనివాసులు రెడ్డి నియమితులయ్యారు. డైరెక్టర్లుగా స్థానిక చెన్నూరు బ్రాహ్మణ వేదిక చెందిన నీలం గోవింద్ రెడ్డి. చెన్నూరు మండలం చిన్న మాసపల్లి గ్రామానికి చెందిన మాకం వెంకటసుబ్బయ్య( భరత్) ఎంపికయ్యారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు. కమలాపురం నియోజకవర్గంతెలుగుదేశం పార్టీ ఇన్చార్జి. పుత్త నరసింహారెడ్డి. కమలాపురం నియోజకవర్గం శాసనసభ్యుడు. పుత్త కృష్ణ చైతన్య రెడ్డి వీరి పేర్లను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన విషయం తెలిసిందే. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మూడో విడతలో జిల్లాలో 27 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు చైర్మన్గా అలాగే ఇద్దరు డైరెక్టర్లుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు చెన్నూరు మండలంలో ముగ్గురికి నామినేటెడ్ పదవులు దక్కుతున్నాయి. చైర్మన్ గా ఎంపికైన ముళ్ళ శ్రీనివాసులు రెడ్డి కి కష్టపడి పనిచేసిన వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్నారు.2013లో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా కమలాపురం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జి. పుత్త నరసింహారెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అప్పటినుంచి తెలుగుదేశం పార్టీకి పనిచేస్తూ వచ్చారు.2014లో గుర్రంపాడు ఎంపిటిసి కి జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గా పోటీ చేసి శ్రీనివాసులు రెడ్డి ఓటమి సావి చూశారు. అలాగే 2001లో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో శ్రీనివాసులు రెడ్డి తన తల్లిని పోటీ చేయించి స్వల్ప ఓట్లతో ఓటమి చెందారు. బ్రిటీష్ కాలం నుంచి గుర్రంపాడు గ్రామపంచాయతీ ఏకగ్రీవం అవుతూ వచ్చేది కానీ ఓబులంపల్లి గ్రామం లోతనపత్యరుతులు ను ఎదుర్కొన్నారు.రెండుసార్లు ఎన్నికల్లో పోటీచేసి ప్రజలు ఓట్లు వేసేందుకుకృషిచేశారు.1999లోనుంచి2004వరకుసిపిఎం పార్టీలో పని చేశారు. 2004లో కాంగ్రెస్ పార్టీలో చేరి జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 2013 నుంచి తెలుగుదేశం పార్టీలో చేరి కమలాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పుత్త నరసింహారెడ్డి వెంట నడిచారు. అప్పటినుంచి తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం పనిచేశారు . డైరెక్టర్లుగా ఎంపికైన చెన్నూరు బ్రాహ్మణ విధికి చెందిన నీలం గోవింద్ రెడ్డి. చిన్న మాస్ పల్లి గ్రామానికి చెందిన మకం వెంకటసుబ్బయ్య (భరత్). ఇద్దరు తెలుగుదేశం పార్టీ కి పనిచేశారు.శీనివాసులురెడ్డిమాట్లడుతు చెర్మేన్ గా నియమించినందుకు ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబునాయుడు.ఐటి విద్య శాఖామంత్రి లోకేష్.రాష్టతెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు పుత్త నరసింహరెడికమలపురంశాసనసభ్యుడు పుత్తకృష్ణచైతన్యరెడ్డి తెలుగుదేశంపారీనాయకులు. విజయబాస్కర్ రెడ్డి.ఐ శివారెడ్డి.బుజ్జన్న కుకృతగ్నతలు తెలియజెశారు.

# చెన్నూరు వద్ద పెరిగిన పెన్నా నది ఉధృతి

## ● 28 వేల క్యూసెక్కుల వరద నీరు ● సోమశిల జలాశయంలోకి పరుగులు

## ● చెన్నూరులో మూడు రోజులుగా భారీ వర్షాలు



**చెన్నూరు, ఆగస్టు 11:-** పెన్నా నది ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురవడంతో శ్రీశైలం జలాశయం బ్యాక్ వాటర్ కుందునది ద్వారా పెన్నా నదికి చేరుతున్నది. మైలవరం జలాశయం వరద నీటితోపాటు భారీ వర్షాలు కారణంగా వంకలు వాగులు ద్వారా వస్తున్న వర్షం నీరు పెన్నా నదికి చేరడంతో చెన్నూరు వద్ద పెన్న పరవళ్ళు తొక్కుతున్నది. సోమవారం సాయంత్రానికి 28 వేల క్యూసెక్కులుపైగా వరద నీరు దిగవనున్న సోమశిల జలాశయంలోకి పరుగులు పెడుతున్నది. పెన్నా నదిపై నిర్మించిన ఆది నిమ్మయపల్లి ఆనకట్ట వద్ద వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్నది. కేసీ కెనాల్ అధికారులు నీటి ఉధృతిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తున్నారు. అలాగే చెన్నూర్ లో ఉన్న సెంట్రల్ వాటర్ కమిషన్ అధికారులు సిబ్బంది చెన్నూరు కొండపేట పెన్నా నది వంతెన వద్ద నీటి ఉధృతిని పరిశీలిస్తున్నారు. చెన్నూరు మండల వ్యాప్తంగా మూడు రోజులుగా ఎడతెరిపిలేని భారీ వర్షాలు కురుస్తున్నాయి. శనివారం ఆదివారం రెండు రోజులు భారీ వర్షాలు కురువగా 51.8. మిల్లీమీటర్లు వర్షపాతం. సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు1.8. మిల్లీమీటర్లు వర్షపాతం మండల రెవెన్యూ అధికారులు నమోదు చేశారు. భారీ వర్షాలు కారణంగా చెన్నూర్ లో పలుప్రాంతాల్లో రోడ్లలో వర్షం నీరు చేరింది. కడప కర్నూల్ చెన్నూరు కొత్త రోడ్డు వద్ద వ ర్షం పునీటితో జాతీయ రహదారి అధ్వానంగా మారింది.

# బాల, బాలికల కళాశాల వెనుకవైపు గేటు తెరిపించండి

## ● ట్రాఫిక్ సమస్యను వారించండి





**ఉరవకొండ ఆగస్టు 11:-** బాల బాలికల కళాశాల వెనుక వైపు గేటు తెరిపించే దిశగా చర్యలు చేపట్టాలని కోరుతూ సోమవారం జరిగిన గ్రీవెన్స్ లో తాసిల్దార్ కు టిఎన్ఎస్ఎఫ్, ఏబీవీపీ ఎమ్మార్వో కు వినతిపత్రం ఇచ్చారు. విద్యార్థి సంఘాలు. కరిబసవ ప్రభుత్వ పాఠశాల బాలుర ,బాలికల జూనియర్ కళాశాలలకు వెళ్లే విద్యార్థిని, విద్యార్థులకు వెనుక వైపు వెళ్లే గేట్ ని రీఓపెన్ చేయాల్సిందిగా వారు కోరారు. కళాశాల వెనకవైపు ఉన్న అంబేద్కర్ నగర్ ,ఇంద్రానగర్, 10వ వార్డు తదితర కాలనీల నుంచి వచ్చే విద్యార్థిని విద్యార్థులకు గేటు మూసి వేయడం వలన మార్కెట్ గుండా టవర్ క్లాక్ వైపు చుట్టూ వేసుకుని వస్తున్నారు. దీనివలన సాధారణంగా వుండే ట్రాఫిక్ సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు.ముఖ్యంగా కళాశాలలకు వెళ్లే అమ్మాయిలకు రక్షణ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మార్వో గారికి, పాఠశాల హెచ్ఎం మరియు బాయ్స్, గర్ల్స్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ లకు విద్యార్థిని విద్యార్థులకు న్యాయం చేయవలసిందిగా కోరడమైనది.ఈ కార్యక్రమంలో టీ యన్ యస్ యఫ్ నాయకులు రాజశేఖర్ ప్యార0 భరత్ ఏబీవీపీ నాయకులు నిఖిల్ తేజ్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
మంగళవారం,
12 ఆగస్టు 2025



# పెన్నహోబిలం దేవస్థాన పాలకమండలి ప్రకటన

- దరఖాస్తులు స్వీకరణ.



**ఉరవకొండ ఆగస్టు 11:-** సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన పాలకమండలి కోసం ప్రకటన విడుదల చేశారు.దేవదాయ శాఖ కమీషనరు, దేవదాయ ధర్మదాయశాఖ, ఉత్తర్వుల మేరకు ఈ ప్రకటన ఈవో రమేష్ బాబు విడుదల చేశారు. . పాలకమండలి సభ్యునిగా నియామకము కొరకు ప్రకటన వెలువడిన ప్పటి నుండి 20 రోజుల లోపు దేవదాయ ధర్మదాయశాఖ, చట్టం 30/87 నందు 5 (1) ఆఫ్ సెక్షన్ ధరఖాస్తు (ఫారం-II) ద్వారా శ్రీయుత కార్యనిర్వహణాధికారి, శ్రీ లక్ష్మీనరసింహస్వామి, పెన్నాహోబిలం వారి కార్యాలయమునకు ఆసక్తి కల అభ్యర్థులు వచ్చి ధరఖాస్తులు సమర్పించవలసినదిగా తెలియజేశారు.. దరఖాస్తు తో పాటు కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు జిరాక్ష్ కాపీలు,రెండు పాసుపోర్టు సైజ ఫోటోలుతో దరఖాస్తులునేరుగా గాని లేదా రిజిస్టర్ పోస్ట్ ద్వారా గాని సమర్పించవలసిందిగా ఆ ప్రకటనలో కోరారు. వివరాలకు దేవస్థానము కార్యాలయ పనివేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

# తిరుమలలో ఆగస్టు 16న గోకులాష్టమి ఆస్థానం, 17న ఉట్లోత్సవం



**తిరుమల ఆగస్టు 11:-** తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారిని సాక్షాత్తు ద్వాపరయుగపురుషుడైన శ్రీకృష్ణునిగా స్మరించుకుని ఆగస్టు 16వ తేదీన శ్రీకృష్ణజన్మాష్టమి సందర్భంగా తిరుమల శ్రీవారి ఆలయంలో గోకులాష్టమి ఆస్థానం నిర్వహించనున్నారు. శ్రీవారి ఆలయంలోని బంగారు వాకిలి ముఖ మండపంలో రాత్రి 8 నుండి 10 గంటల వరకు గోకులాష్టమి ఆస్థానం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా బంగారు సర్వభూపాల వాహనంపై శ్రీకృష్ణస్వామివారిని వేంచేపు చేసి నివేదనలు సమర్పిస్తారు. శ్రీ ఉగ్రశ్రీనివాసమూర్తికి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లకు, శ్రీకృష్ణస్వామివారికి ఏకాంత తిరుమంజ నం నిర్వహిస్తారు. ద్వాదశారాధనం చేపడతారు. ఆగస్టు 17న తిరుమలలో ఉట్లోత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తారు. సాయంత్రం 4 గంటలకు ఈ ఉత్సవాన్ని తిలకించడానికి శ్రీ మలయప్ప స్వామివారు బంగారు తిరుచ్చిపై, శ్రీకృష్ణస్వామివారు మరో తిరుచ్చిపై తిరుమాడ వీధులలో విహరిస్తారు. యువకులు ఎంతో ఉత్సాహంతో పాల్గొని ఉట్లను కొడుతూ భక్తులకు ఆనందాన్ని పంచుతారు.ఈ ఉత్సవాన్ని పురస్కరించుకొని ఆగస్టు 17న శ్రీవారి ఆలయంలో నిర్వహించే ఆర్జిసేవలైన ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన సంతోష్

**యాదాద్రి ఆగస్టు 11:-**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం రోజు యాదగిరిగుట్టలోని ఎమ్మెల్యే నివాసంలో సలహాదారులు సంతోష్ చేతులమీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ధీరవత్ సురేష్ నాయక్ మోహిన్ మారెమ్మలకు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు నరసింహ గౌడ్, యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ములుగు నరసింహ, కాంగ్రెస్ పార్టీ నాయకులు శివరాత్రి మహేష్, పాల్గొన్నారు



# మోడీ పాలనలో భారత్ ప్రపంచంలోనే 4వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ అని చెప్పడంలో వాస్తవం లేదు.


● తలసరి జీడీపీలో ప్రపంచంలో భారత్‌ది 137వ స్థానం: డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



**వేంపల్లె ఆగస్టు 11:-** ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలనలో భారత దేశము ప్రపంచంలోనే నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని ,త్వరలో 3 వ స్థానం లో చేరుకుంటామని నరేంద్ర మోడీ ,బిజెపి నాయకులు పదేపదే చెబుతూ ఉంటారు .ఇందులో ఎటువంటి వాస్తవము లేదు.ఇది మసిపూసి మారేడు కాయ చేయడమే .ఇది వాపు మాత్రమే .బలం కాదు అని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్. నర్రెడ్డి. తులసి రెడ్డి పేర్కొన్నారు. సోమవారం వేంపల్లి లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ 2025 నివేదిక ప్రకారంగా తలసరి జిడిపిలో ప్రపంచం లోని 191 దేశాలలో భారత దేశపు స్థానము 137.మన దేశపు తలసరి జిడిపి 2 878 డాలర్లు.ఒక్క లక్ష 40 వేల 941 డాలర్లతో నంబర్ వన్ స్థానం లగ్జంబర్గ్. ఐర్లాండ్ ఒక్క లక్ష 8 వేల 919 డాలర్లతో 2 వ స్థానంలో, స్విట్జర్లాండ్ 1 లక్షా,నాలుగు వేలా,896 డాలర్లతో 3 వ స్థానంలో,సింగపూర్ 92,932 డాలర్లతో 4 వ స్థానంలో ఉన్నాయి అన్నారు.మనమేమో 2,878 డాలర్లతో 137 వ స్థానంలో ఉన్నాము. అమెరికా కూడా తలసరి జిడిపి లో ఏడవ స్థానంలో ఉంది.కానీ టోటల్ జీడీపీలో మొదటి స్థానం .ఎందుకంటే జనాభా ఎక్కువ .చైనా కూడా తలసరి జిడిపిలో 70 వ స్థానంలో ,కానీ టోటల్ జీడీపీలో రెండవ స్థానం .కారణం జనాభా 142 కోట్లు. జర్మనీ తలసరి జిడిపిలో 17 వ స్థానంలో,కానీ టోటల్ జీడిపిలో మూడో స్థానం .జనాభా ఎనిమిది కోట్లు కాబట్టి .భారతదేశము తలసరి జిడిపిలో 137 వ స్థానం ,కానీ టోటల్ జీడీపీ లో నాలుగో స్థానం .కారణం 144 కోట్ల జనాభా ఉంది కాబట్టి. జనాభా ఎక్కువ కాబట్టి టోటల్ జిడిపిలో ఎక్కువ కనిపిస్తుంది కానీ తలసరి జిడిపిలో మనం ఎక్కడో క్రింద ఉన్నాం .137 వ స్థానంలో ఉన్నాం.ఇది వాపు తప్ప బలుపు కాదు అని తులసి రెడ్డి వివరించారు.

# వేంపల్లె ఇమాంనగర్‌లో నిలిచిన వర్షపు నీరు

● అవస్థల్లో కాలనీ వాసులు



**వేంపల్లె ఆగస్టు 11:-**స్థానిక ఇమాంనగర్ లో వర్షపు నీరు నిల్వ ఉండడంతో అ ప్రాంత ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు.వరుసగా రెండు రోజుల నుండి వేంపల్లెలో కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాలైన ఇమాంనగర్ తో పాటు ఆయా ప్రాంతాల్లో భారీగా వర్షపు నిలిచిపోవడంతో ఆయా ఇండ్లలో ఉన్న వారు బయటికి రాలేక పలు ఇబ్బందులు పడుతున్నారు. గత కొద్ది సంవత్సరాలు ఇదే పరిస్థితి నెలకొందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొద్ది పాటి వర్షం కురిసిన కూడ ఇమాంనగర్ వీధి అంతా వర్షపు నీటీతో నిండి పోతుందని ప్రజలు అంటున్నారు. డ్రెయినేజీ సౌకర్యం సరిగా లేక పోవడం వలన పైతట్టు ప్రాంతాల నుండి వచ్చిన వర్షపు నీరు ఇమాంనగర్ వీధిలోకి వస్తున్న అంటున్నారు. దీంతో దోమలు విపరీతంగా పెరిగిపోతున్నా యన్నారు. . వర్షం నీరు నిల్వ ఉండడంతో సముద్రం మధ్యలో ఇళ్లు ఉన్నట్లు కనిపిస్తున్నదని ప్రజలు అంటున్నారు. ప్రజాప్రతినిధులు తమ కష్టాలు చూస్తున్న కూడ వర్షపునీరు నిల్వ లేకుండా చేసేందుకు పనులు చేయడం లేదని ప్రజలు వాపోతున్నారు. బయటికి రావాలన్నా వర్షపు నీటిలోనే వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. వీధిలో నీరు నిల్వ ఉండడంతో కూరగాయల తొపుడు బండ్లు కూడ ఇమాంనగర్ లోకి రావడం లేద్దన్నారు. ఇమాంనగర్ లో నీరు నిల్వ ఉన్న విషయాన్ని టిడిపి నేత మహమ్మద్ షబ్బీర్ కు ప్రజలు పిర్యాదు చేయడంతో సోమవారం జెసిబితో ప్రాంతంలో ప్రధాన రహదారిలో ఉన్న డ్రెయినేజీ కాలువలో చెత్తను తొలగించిన నీరు మాత్రం అలాగే నిలిచి పోయింది. నిల్వ ఉన్న వర్షంపు నీటీని తొలగించి రోగాల భారిన పడకుండా చర్యలు తీసుకోవాలని అప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# సాంకేతిక లోపం. అన్నదాత సుఖీభవ పథకం శాపం

● మ్యాపింగ్ విభజనఆప్షన్ లేని కారణంగా అన్నదాతల అవస్థలు



**ఉరవకొండ ఆగస్టు 11 :-** సాంకేతికత లోపం కారణంగా అన్నదాత సుఖీభవ పథకం లబ్ధిదారులకు తీవ్ర శాపంగా మారింది. ఒకే కుటుంబంలో ప్రభుత్వ పథకానికి ఒకరే లబ్ధి అనే అర్హత నియమం చెబుతోంది. అయితే వేరు వేరు కాపురాలు ఉంటున్న లబ్ధిదారులకు, వేరు వేరు రేషన్ కార్డులు ఉన్నప్పటికీ మ్యాపింగ్ విభజన ఆప్షన్ లేని కారణంగా ఒకే కుటుంబంలో మ్యాపింగ్ చేయటంతో అది వారి పాలిట తీవ్ర శాపంగా మారింది. కేంద్ర ప్రభుత్వం నుంచి పీఎం యోజన పథకం కింద రెండు వేలు, రాష్ట్ర ప్రభుత్వ పథకం అన్నదాత సుఖీభవ పథకం కింద ఐదు వేలు మొత్తం వేసి అందక అన్నదాతల్లో ఆందోళన అలుముకుంది. ఇది ఇలా ఉండగా కొందరి లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వ సహాయం అందితే, రాష్ట్ర ప్రభుత్వ సాయం అన్నదాత సుఖీభవ యోజన పథకం జమ కావడం లేదనే ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. మరికొందరికి అన్నదాత సుఖీభవ పథకం కింద లబ్ధి చేకూరితే పిఎం కిసాన్ యోజన పథకం అందటం లేదు దీంతో అన్నదాతల్లో ఆందోళన నెలకొంది. అన్ని ఉన్నా అల్లుడు నోట్లో శని అన్న చందంగా వీటికి తోడు వేరువేరు కాపురాలు ఉంటున్నప్పటికీ, కార్డులు విభజన అయినప్పటికీ వాలెంటర్ తప్పిదం కారణంగా ఉమ్మడి కుటుంబంలో మ్యాపింగ్ చూపిస్తున్న కారణంగా జిల్లా వ్యాప్తంగా వందలాది మంది అన్నదాతలకు ప్రభుత్వ పథకాలు చేకూరకుండా అర్హతలకు త్రిలోద కాలుస్తున్నాయి. ఆర్థిక మంత్రి ఇలా కాలనీ అర్హతనున్న అన్నదాతలు మ్యాపింగ్ విభజన ఆప్షన్ లేని కారణంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సాయాలకు దూరమవుతున్నామనే ఆందోళనలో ఉన్నారు. కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందించి మ్యాపింగ్ విభజన ఆప్షన్ తెప్పిస్తే పలువురు లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరుతుంది. ఇది ఇలా ఉండగా ఎం విజయలక్ష్మి అనే మహిళా రైతుకు ఎం నిర్మల అనే మహిళ రైతు వేర్వేరుగా నివాసం ఉంటున్నారు. చేరొకరికి రేషన్ కాళ్లు ఉన్నాయి. ఇరువురు పిఎం కిసాన్ యోజన అన్నదాత సుఖీభవ పథక లబ్ధిదారులు. కాగా ఒకే కుటుంబంలో మ్యాపింగ్ ఉన్నట్లు చూపించటంతో చెల్లెలికి పథకాలు వర్తించాయి. అక్కకు పథకాలు వర్తించలేదు. అదేమిటని ప్రశ్నిస్తే ఇరువురిని వాలంటీర్ అప్పట్లో ఉమ్మడి కుటుంబం గా మ్యాపింగ్ చేయటమే దీనికి కారణమైంది. వేరు వేరు కార్డులు ఉన్న వేరువేరుగా నివాసం ఉంటున్న మ్యాపింగ్ విభజన ఆప్షన్ లేని కారణంగా అన్నదాతలకు చుక్కెదరవుతోంది. తల్లికి వందనం, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి సైత ఒకే కుటుంబంలో నథింగ్ ఉన్నారన్న సాకుతో ప్రభుత్వ పథకాలకు గండిపడుతోంది. రాష్ట్ర ఆర్థిక మంత్రి, కూటమి ప్రభుత్వ ప్రజాప్రతినిధులు అధికారులు తక్షణమే స్పందించి ప్రభుత్వ పథకాలు అర్హులకు అందే విధంగా విభజన ఆప్షన్ తెప్పించే విధంగా ఒత్తిడి తేవాలని అన్నదాతలు కోరుతున్నారు.

# ఓరియంటేషన్ కార్యక్రమం 2025కి స్వాగతం




**కడప ఆగస్టు 11: -** కడప కె ఎస్ ఆర్ ఎం ఇంజనీరింగ్ కాలేజ్ , 2025-26 విద్యా సంవత్సరానికి అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థిని విద్యార్థులకు స్వాగతం పలికింది. కె ఎస్ ఆర్ ఎం కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టీ ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ కాలేజ్ లో జాయిన్ అయ్యి ఉన్నత విలువలతో కూడిన ఉన్నత స్థానాలను చేరాలి అని అభినందిస్తూ, ఆక్టివ్ లిజనింగ్ స్కిల్ చేసుకోవాలని కోరారు.ఆకర్షణీయమైన మరియు ప్రభావవంతమైన కమ్యూనికేషన్ స్కిల్, ప్రభావవంతమైన వ్యక్తుల మధ్య సంబంధాలను నిర్మించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని అని అన్నారు.కాలేజ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ స్వీయ-స్థాన నిర్దేశం, విశ్వసనీయత నిర్మాణం మరియు ప్రభావవంతమైన కమ్యూనికేషన్ , సమాజ పరివర్తనను నడిపించడంలో ఉద్దేశ్యంతో నడిచే నాయకత్వం యొక్క పాత్రను మరియు విద్య యొక్క ప్రాముఖ్యతను గురించి మాట్లాడారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఒకప్పటి కె ఎస్ ఆర్ ఎం పూర్వ విద్యార్థి 1985-89 బ్యాచ్ విద్యార్థి అయినా .గౌరవనీయులు డాక్టర్ ఎస్. వెంకట రమనయ్యా , ప్రొఫెసర్ ఐ ఐ ఎం లక్నో, ముఖ్య అతిథిగారు మాట్లాడుతూ విద్యార్థులు బాధ్యతను స్వీకరించడానికి, సాంప్రదాయ విజయానికి మించి ఆలోచించడానికి మరియు సమాజానికి అర్థవంతంగా దోహదప డటానికి తల్లితండ్రులు ప్రోతహించాలని అన్నారు. కాలేజ్ కరస్పాండెంట్ కందుల రాజేశ్వరీ , వైస్ చైర్మన్ కందుల మదన్ మోహన్ రెడ్డి , మేనేజింగ్ డైరెక్టర్ డా.కందుల చంద్ర ఓబుల్ రెడ్డి , ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టీఎన్ ప్రసాద్ , వివిధ విభాగాధిపతులు , డీన్ లు, అడ్మిషన్ డిపార్ట్మెంట్ వారు పాల్గొన్నారు.

# గనిలో గ్రేడులు గల్లంతులో తిరకాసేమిటి తిరుమలేశా..?

**జియాలజీ అధికారులు మాయాజాలు**

**బి గ్రేడ్ ఖనిజాన్ని కనిపెట్టిన అధికారిని.. మైన్స్ లోకి బదిలీ చేసిన అధికారులు**

**నిజాయితీకి స్థానం లేదంటూ కొలువులు కార్మికులు ఉద్యోగులు**





**ఓబులవారిపల్లి 11 :-** మంగంపేట ఏపీఎండిసి గనులలో గ్రేడులు గల్లంతలో తిరకాసేమిటి సే, తిరుమలేశా అంటూ పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు ఇక్కడ పనిచేస్తున్న బి గ్రేడ్ ని కనిపెట్టిన నిజాయితీ గల అధికారిని గ్రావిటీ 1.0 వస్తున్నప్పటికీ ఆ ఖనిజాన్ని జీరో పాయింట్ 0.7 వస్తుందని సిఎన్డిగా అక్కడ జియాలజీ అధికారులు మాయాజాలం సృష్టిస్తూ నిజాయితీ గల అధికారులను మైండ్స్‌కి బదిలీ చేసినట్లు సమాచారం ఏది ఏమైనా నిజాయితీగా పనిచేస్తున్న అధికారులపై కొరడా జుపిస్తూ ఎక్కడ హెూమ్ జారీ చేస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు అదేవిధంగా ఇలాంటి సంఘటన పలుమార్లు జరిగినప్పటికీ అవి ఎవరికి చెప్పకుండా కొందరు అధికారులు బహిర్లతో రూపాయి కారు ఒప్పందాలు కుదుర్చుకొని ఆదాయ మార్గం సోముగం చేస్తున్నారని ఆరోపణ లు గుసగుసలు వినిపిస్తున్నాయి ఎక్కడ చూసినా ఏపీఎండిసి పరిధిలో ఉద్యోగులు ఆటో అధికారులు ప్రజలు కోడై కోస్తున్నట్లు తెలుస్తోంది కొంతమంది మైన్స్ లో పనిచేస్తున్న వ్యక్తులే ఇలా పక్కదారి పట్టిస్తూ ఆదాయానికి మార్గాల చూపు. తెలుస్తోంది నిజాయితీగా అధికారులపై ఎక్కడైనా ఇలాగే జరుగుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అధికారులు ఇలాంటి ఒకరు బుద్దులు చూపకుండా నిజాయితీగా పనిచేస్తే సమస్త కు ఎంతో ఆదాయం వస్తుందని అంతేకాకుండా ఏపీఎండిసి సంస్థ ఉద్యోగులకు అన్ని సౌకర్యాలు కల్పించినప్పటికీ ఇలాంటి సంఘటన అప్పుడప్పుడు జరుగుతూనే ఉంటాయని దొరికినోడు దొంగ దొరకనోడు దొర అన్నట్లుగా వ్యవహారం సాగుతుందని సమాచారం రెండుగా వినిపిస్తున్నాయి ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు డేగ కన్ను వేసి గ్రేడులో గందరగోళం జరక్కుండా తనిఖీలు చేసి గ్రావిటీ బట్టి స్టాక్ పాయింట్ ఏ గ్రేడ్, బి గ్రేడ్, సిఎండి గ్రేడులుగా నిర్ధారించిన తర్వాతే ఆ స్టాక్ పాయింట్లు పంపిణీ చేయాలని పలువురు యూనియన్ నాయకులు రాజకీయ నాయకులు ఆర్థిక విశ్లేషకులు ఏపీఎండిసి ఉన్నతాధికారులను కోరుతున్నారు

# యూరియా కొరత సృష్టిస్తున్న ఫర్టిలైజర్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి


● సిపిఎం,కౌలురైతు సంఘం నాయకుల డిమాండ్



**ఉరవకొండ ఆగస్టు 11:-** ఉరవకొండలో యూరియా కొరత సృష్టిస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న ఫర్టిలైజర్స్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఉరవకొండ సిపిఎం మండల కన్వీనర్ మధుసూదన్,కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి,నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు సురేష్,వెంకటేశులు డిమాండ్ చేశారు.సోమవారం ఉరవకొండ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలలో ఉన్న మండల వ్యవసాయ అధికారి రామకృష్ణకు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫర్టిలైజర్స్ నిర్వాహకులు అందరూ సిండికేట్ గా ఏర్పడి ఇతర ఎరువులను తీసుకున్నవారికి మాత్రమే యూరియా ఇస్తామని యూరియాతోపాటు ఇతర ఎరువులు తీసుకోకపోతే ఇచ్చేది లేదంటూ నిర్లక్ష్య సమాధానాలు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఉరవకొండ మండల వ్యాప్తంగా రైతులను ఇబ్బందులకు గురి చేసేలా ఫర్టిలైజర్స్ నిర్వాహకులు వ్యవహరిస్తున్నారన్నారు.వారి వద్ద యూరియా ఉన్నప్పటికీ రైతులకు ఇవ్వకుండా మా దగ్గర స్టాక్ లేదంటూ వెనక్కి పంపుతున్నారని యూరియా కోసం రైతులు ఎక్కడికి వెళ్లాలంటూ వ్యవసాయ అధికారిని ప్రశ్నించారు.సమస్యపై స్పందించిన వ్యవసాయ అధికారి రామకృష్ణ వెంటనే ఫర్టిలైజర్స్ నిర్వాహకులకు వారి ఎదుట ఫోన్ చేసి మాట్లాడారు.ప్రతి రైతుకు కచ్చితంగా యూరియాను ఇవ్వాలని మరోసారి రైతులు వద్ద ఇలా ప్రవర్తిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు.ప్రతి ఒక్కరూ వారి షాపుల ఎదుట అక్కడ ఉన్నటువంటి మందుల వివరాలకు సంబంధించిన స్టాక్ బోర్డు కచ్చితంగా ఏర్పాటు చేయాలన్నారు. సిసిఆర్సి కార్డులు ఉన్న కౌలు రైతులందరికీ బ్యాంకులో క్రాప్ లోన్ రుణాలు పంపిణీ చేసేలా బ్యాంక్ అధికారులతో సమీక్షా సమావేశాలు ఏర్పాటు చేసి ఆదుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు జ్ఞానమూర్తి,సీనప్ప,కౌలు రైతు సంఘం నాయకులు సుంకన్న,రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సంస్కరణలే శరణ్యం !

దేశంలో ఎన్నికల సంస్కరణలకు ఇదే సమయం. దీనిపై ప్రస్తుత సమావేశాల్లో దీనిపై చర్చ జరగాలి. అవసరమైతే రాజ్యంగ సవరణ జరగాలి. ఒక్క దొంగ ఓట్ల గురించే చర్చ కాదు..అనేక విషయాలపై చర్చ జరగాలి. ఏకపక్షంగా కొందరే దేశాన్ని పాలించే దౌర్భాగ్య వ్యవస్థ నుంచి భారత్ బయటపడాలి. ఇందుకోసం అవసరమైన చర్చ జరగాలి. సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. ప్రధానంగా కొందరే పార్లమెంట్‌కు వరుసగా ఎన్నికయ్యే దుర్విధానం పోవాలి. అలాగే ఒక్కరు రెండుసార్ల కటే ఎక్కువగా పార్లమెంట్, అసెంబ్లీలకు ఎన్నిక కాకుండా కఠిన నిబంధనలు విధించాలి. ప్రధాని, మంత్రులుగా రెండు పర్యాయాలకంటే ఎక్కువ ఉండకుండా నిబంధనలు విధించుకోవాలి. శాసనమండళ్లతో పెద్దగా లాభం లేదు. దీనిపై చర్చ జరగాలి. వీటిని రద్దు చేసుకోవడం మంచిది. రాజకీయ వ్యవస్థల కారణంగా ప్రజలు పన్నులతో కడుతున్న డబ్బులు దుబారా అవుతున్నాయి. రాజకీయ నేతల విలాసాలకు డబ్బులు వృధా చేస్తున్నారు. అలాగే ఎంపిలు, ఎమ్మెల్యేలకు జీతభత్యాలు, పెన్షన్లు తొలగించాలి. ఒక్కొక్కరు రెండు పెన్షన్లు పొందడాన్ని తక్షణమే రద్దు చేయాలి. ఎంపిటిసిలు, జడ్పిటిసిల వ్యవస్థను రద్దు చేయాలి. వీటితో పాటు గవర్నర్ వ్యవస్థను కూడా రద్దు చేయాలి. ఇకపోతే ప్రతస్తు బీహార్ ఓట్ల సవసరణపై విపక్షాలు రచ్చ చేస్తున్నాయి. దీంతో సభాసమయం వృధా అవుతోంది. వీటికి చిత్తశుద్ధి ఉంటే ఈ అంశంపై ఏదో ఒక రూపంలో చర్చకు అవకాశం ఉంది. అలా కాకుండా సభలో లొల్లి



చేసి గందరగోళం సృష్టించే ప్రయత్నాలు మానుకోవాలి. ఇకపోతే ఓట్ల నమోదు అన్నది శాస్త్రీతయంగా ఉండాలి. ఆధార్ తరహాలో పర్మినెంట్ కార్డు నంబర్ కేటాయించేలా చర్యలు తీసుకోవాలి. ఆధార తరహాలో మార్పులు, చేర్పులకు కూడా అవకాశం ఉండాలి. అడ్రస్ మార్చాలనుకున్నా సులువుగా ఆన్‌లైన్‌లో చేసుకునేలా ఉండాలి. ఓటర్లు ఎక్కడికైనా మార్పు చేసుకునే వీలుండాలి. అలాగే చనిపోయిన వారి వివరాలు గ్రామస్థాయిలో సిబ్బంది ఎప్పటికప్పుడు నమోదు చేసి, తొలంగించే వెసలు బాటు కలిగి ఉండాలి. లేదా ఇసికి సమాచారం ఇవ్వగలగాలి. నిజానికి ఇవన్నీ ప్రధాన సమస్యలు ఉండగా కేవలం బీహార్‌లో ఓటర్ల నవీకరణపైనే కేవలం ఆందోళన చెందడం సరికాదు. ఈ క్రమంలో పార్లమెంట్ ఉభయ సభల్లో గత పక్షం రోజులగా బీహార్ ఓటర్ల నమోదుపై ఆందోళన కారణంగా పార్లమెంట్ ఉభయ సభలు పెద్దగా కార్యకలాపాలు సాగించలేక పోతున్నాయి. దేశంలోని 4,130కుపైగా ఉన్న అసెంబ్లీ స్థానాల్లో కర్నాటకలోని ఒక్క మహదేవపుర అసెంబ్లీ స్థానంలో చోటు చేసుకున్న ఓటర్ల జాబితా అక్రమాలను చూసిన తర్వాత..మన ఓటరు జాబితాలు తప్పుల తడకలా? లేక దొంగ ఓటర్ల పనా అన్న అనుమానాలు వచ్చి నప్పుడు పారదర్శకంగా పరిశీలించుకునే అవకాశం ఇవ్వాలి. నిజంగానే దొంగ ఓట్లు, దొంగఓట్లు వేయడం వంటివన్నీ అరికట్టాలి. ఇదంతా పటిష్ట వ్యవస్తతో మాత్రమే సాధ్యం. అవన్నీ దొంగ ఓట్లే అని ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణలపై విచారణ జరపడంలో సందేహం ఉండాల్సిన పనిలేదు. ప్రభుత్వంతో పాటు ఎన్నికల వ్యవస్థను పర్యవేక్షిస్తున్న రాజ్యాంగబద్ధసంస్థ ఎన్నికల సంఘం కూడా ఇలాంటి వాటికిజ జవాబుదారీగా ఉండాలి. అయితే ఇప్పుడున్న వ్యవస్థలో దొంగోట్ల నమోదు, దంగ ఓట్లు వేయించు కోవడంలో రాజకీయ పార్టీలు ఆరితేరాయి. ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఓటర్ నమోదు ప్రక్రియ పారదర్శకంగా సాగాలి. అలాకాకుండా దొంగ పేర్లు, దొంగ ఓట్లు నమోదు చేయడం వంటివన్నీ చూస్తున్నాం. పోలింగ్ బూతుల ఆక్రమణ, రిగ్గింగ్ వంటి దుర్మార్గాలను చూస్తున్నాం. ఇవన్నీ పోవాలంటే సమగ్ర చట్టాలు రావాలి. అందుకే సమగ్ర ఎన్నికల వ్యవస్థ లేకుండా ఇప్పుడున్న రీతిలో ముందుకు సాగలేం. దొంగ ఓట్లను నమోదు చేయించడం, వేయించడం అన్నది రాజకీయ పార్టీలు అవలంబిస్తూ వస్తున్న దుర్మార్గపు చర్యలగానే చూడాలి. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి రాజ్యాంగ వ్యవస్థలను తమ గుప్పిట్లో పెట్టుకున్నరాజకీయ పార్టీలు ప్రజలు వెర్రిబాగులను చేసి అధికారం చెలాయిస్తున్నాయి. ఎన్నికల కమిషన్ ఎన్నికల నిర్వహణలో ఉన్న సర్వ స్వతంత్రత కలిగిన సంస్థగా ఎంత బలమైనదో టీఎన్ శేషన్ వంటి అధికారులు నిరూపించారు. 1951 మొదటి ఎన్నికల నుంచి ఇప్పటివరకూ ఎన్నో సంస్కరణలు జరిగాయి. 1989లో ఓటు హక్కును 18 ఏండ్లు నిండినవారికి ఇవ్వడం మొదలు 1990లో ఓటరు గుర్తింపు కార్డుల పరిచయం, 2009లో ఈవీఎం మిషన్ల ప్రవేశం, 2019లో వీవీ స్లిప్పులు వంటివి జరిగాయి. చీఫ్ ఎన్నికల కమిషనర్, ఇద్దరు కమిషనర్లను ప్రధాని, ప్రతిపక్షనేత, చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియాతో కూడిన కమిటీ ఎన్నుకునేది. కానీ, మోదీ ప్రభుత్వం 2023లో సీజేఐ స్థానంలో కేబినెట్ మంత్రిని తీసుకొచ్చింది. అయితే ఇవన్నీ పోయి పార్దర్శక విధానాం రావాలంటే మన వ్యవస్థలో ఉన్న లోపాలను సంస్కరించాలి. ఇప్పుడు దొంగ ఓట్ల ఆరోపణలు చేస్తున్నవారే ఎన్నికల సంస్కరణ గురించి మాట్లాడడం లేదు. నకిలీ చిరునామాలతో, ఫొటోలతో, ఆధార్‌తో ఓటుహక్కును ఎలా పొందగలుగుతున్నారన్నదే ప్రశ్న. దీనికి రాజకీయ పార్టీలే సమాధానం చెప్పాలి. ఇలా ఓటర్ల జాబితాలన్నీ తప్పులతడకలుగా మారితే, ప్రజాతీర్పులకు ఉన్న విలువేమిటి అనే నైతిక ప్రశ్న ఉదయిస్తోంది. జవాబుదారీగా ఉండాల్సింది మన ఎన్నికల సంఘమే కాబట్టి, వారు స్వతంత్రంగా పనిచేసేలా చట్టాలను పక్కాగా రూపొందించాలి. సమగ్ర ఎన్నికల సంఘాన్ని నియిమించడంతో పాటు, సంస్కరణలు చేపడితే తప్ప దేశంలో ప్రజాస్వామ్యం అన్నది మనుగడ సాగించలేదు.

# జగదీప్ ధన్‌ఖడ్ ఆచూకీ తెలపండి

**● ఆయన ఆరోగ్యంపై మాకు ఆందోళనగా ఉంది ● ఆయనతో మాట్లాడాలని అనుకున్నా సాధ్యం కాలేదు ● హోంమంత్రి అమిత్ షాకు శివసేన ఎంపి సంజయ్ రౌత్ లేఖ**

**న్యూఢిల్లీ,ఆగస్ట్11:** రాజీనామా చేసిన ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడం ఆచూకీ చెప్పాలంటూ శివసేన నేత సంజయ్‌రౌత్ కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కోరారు. ఆయనతో సంప్రింపదించాలని చూసినా ఆయన ఎక్కడున్నారో తెలియడం లేదన్నారు. ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్య రాజీనామా దేశ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశ మైంది. అనారోగ్య కారణాలతోనే పదవి నుంచి వైదొలుగుతున్నట్లు- ఆయన చెప్పినప్పటికీ.. దీనిపై విపక్షాలు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ పరిణామాల వేళ తాజాగా శివసేన (యూబీటీ-) సీనియర్ నేత సంజయ్ రౌత్ కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. ధన్‌ఖడ్‌ను తాము ఫోన్‌లో



కూడా కలవ లేకపోతున్నామని, ఆయన ఎక్కడున్నారో చెప్పాలని కోరారు. మన మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఎక్కడున్నారన్న దానిపై ఎలాంటి సమాచారం లేదు. ఆయన ప్రస్తుత లొకేషన్ ఏంటి? ఆయన ఆరోగ్యం ఎలా ఉంది?వంటి ప్రశ్నలపై స్పష్టత రావట్లేదు. ధన్‌ఖడ్‌తో మాట్లాడేందుకు కొంతమంది రాజ్యసభ సభ్యులు ప్రయత్నించినా ఎలాంటి ఫలితం లేకపోయింది. ఆయనను, ఆయన సిబ్బందిని సంప్రదించలేకపోతున్నాం. ఇది చాలా ఆందోళనకరం. ధన్‌ఖడ్‌కు ఏం జరిగింది? ఆయన క్షేమంగానే ఉన్నారా? ఆరోగ్యంగానే ఉన్నారా? ఈ ప్రశ్నలపై దేశ ప్రజలకు సమాధానం కావాలని సంజయ్ రౌత్ తన లేఖలో ప్రశ్నించారు. ఈ లెటర్‌ను సంజయ్ రౌత్ ఆదివారం పంపించగా.. సోమవారం ఎక్స్ ఖాతాలో దీని గురించి పోస్ట్ చేశారు. ధన్‌ఖడ్ ఎక్కడున్నారో తెలుసుకునేందుకు సుప్రీంకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ వేయాలని అనుకుంటున్నట్లు ఎంపీ సంజయ్ రౌత్ వెల్లడించారు. సుప్రీంకోర్టుకు వెళ్లేముందు దీనిపై మీ నుంచి సమాచారం కోరడం ఉత్తమమని భావించాం. మా ఆందోళనలను అర్థం చేసుకుని మాజీ ఉపరాష్ట్రపతి ఆచూకీ చెబుతారని విశ్వసిస్తున్నాం అని శివసేన ఎంపీ తన లేఖలో పేర్కొన్నారు. గతవారం పలువురు విపక్ష నేతలు కూడా ధన్‌ఖడ్ సమాచారం కోసం కేంద్రాన్ని ప్రశ్నించారు. జులై 21న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజే ధన్‌ఖడ్ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆ రోజు ఉదయమంతా రాజ్యసభ కార్యక్రమాలను సజావుగా నిర్వహించిన ఆయన.. రాత్రికల్లా అనూహ్య నిర్ణయాన్ని ప్రకటించారు. అనారోగ్య కారణాల వల్లే తాను పదవి నుంచి దిగిపోతున్నట్లు- తెలిపారు.

# చర్చి కేంద్రంగా రాజకీయ చదరంగం



బలవంతంగా మతమార్పిడి, మానవ అక్రమ రవాణా నేరారోపణలపై కేరళకు చెందిన ఇద్దరు నన్స్ (క్రైస్తవ సన్యాసినులు)ను చత్తీస్‌గఢ్ పోలీసులు జులై 25న అరెస్టు చేశారు. దీంతో విపక్షాలు తీవ్ర నిరసన పాటించడం ప్రారంభించాయి. తూర్పు, పడమరలుగా ఉండే ఎల్‌డిఎఫ్, యుడిఎఫ్ పార్టీలు అత్యవసర ఐక్యతను ప్రదర్శించాయి. ప్రత్యేక ప్రతినిధి వర్గాలను చత్తీస్‌గఢ్‌కు పంపాయి. చత్తీస్‌గఢ్‌లో బిజెపి ప్రభుత్వమే ఉన్నప్పటికీ, వారి భజరంగదళ్ మూకల నిర్వాకం వల్లనే ఈ అరెస్టులు జరిగినప్పటికీ కేరళ బిజెపి మాత్రం ఈ సంఘటనపై రాజకీయంగా ఒక ప్రతినిధి బృందాన్ని చత్తీస్‌గఢ్‌కు పంపింది. మొత్తం మీద వీరందరి ప్రయత్నాల ఫలితంగా చివరకు ఎన్ఐఎ కోర్టు ఇద్దరు నన్‌లకు బెయిల్ మంజూరు చేసింది.కేరళకు చెందిన క్రైస్తవ మిషనరీలకు ఉత్తరాదిలో చట్టపరమైన ఇబ్బందులు, అకారణ శత్రుత్వం ఎదురు కావడం ఇది మొట్టమొదటిసారి కాదు. అయితే ఈ కేసులో ప్రత్యేకంగా తీవ్ర రాజకీయ ప్రతిధ్వని, బలమైన స్పందన లభించడానికి కారణం ఆ నన్స్ కేథలిక్కులు. కొన్ని నెలల్లో కేరళ స్థానిక సంస్థల ఎన్నికలు, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కేథలిక్ నన్స్‌ను నిర్బంధంలో ఉంచడం ఆగ్రహావేశాలకు దారితీసింది. కేరళలో హిందువులు, ముస్లింలు, తరువాత మూడో భారీ సామాజిక వర్గం క్రైస్తవులే. ముఖ్యంగా కేథలిక్ క్రైస్తవుల ప్రభావం చెప్పుకోతగినంతగా ఉంటోంది. విద్యారంగం, ఆరోగ్య భద్రత, స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లోనే కాదు, రాజకీయాల్లో, పాలనా విధానాల్లో కూడా వారి ప్రాముఖ్యత కనిపిస్తోంది.గత కొన్ని సంవత్సరాలుగా ఈ సామాజిక వర్గం రాజకీయ కార్యకలాపాలతో నిమగ్నమైంది. భారీ ఎత్తున యువత పశ్చిమ దేశాలకు వలసపోతుండడం, తదితర సమస్యలపై దృష్టి కేంద్రీకరిస్తోంది. రాజకీయాలపై చర్చికి పట్టు ఎంత ఉందో అస్పష్టమే అయినప్పటికీ చత్తీస్‌గఢ్ సమస్య చర్చిని తిరిగి రాజకీయ ప్రభావం వైపు మళ్లిస్తోంది.

# ఇసి స్వతంత్రతపై నీలినీడలు

గత లోకసభ ఎన్నికల్లో జరిగిన అవకతవకలపై రాహుల్ గాంధీ ఢిల్లీలో ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ (పిపిటి) సర్వత్రా చర్చనీయాంశమవుతోంది. ఎన్నికల కమిషన్, బిజెపి కుమ్మక్కై ఎన్నికల అక్రమాలకు పాల్పడి ప్రజా తీర్పును అపహాస్యం చేశాయని ఆయన ఆరోపించారు. ఓట్ల చోరీ జరిగినట్లు రాహుల్ గాంధీ పిపిటి ద్వారా బహిర్గతపరిచిన అంశాలు ప్రజాస్వామ్య వాదులను, మేధావులను, విశ్లేషకులను దిగ్భ్రాంతికి గురిచేశాయి. కర్ణాటకలోని బెంగళూర్ సెంట్రల్ లోక్‌సభ నియోజకవర్గంలోని మహాదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్‌లో రాహుల్ గాంధీ బయటపెట్టిన ఎన్నికల అక్రమాలు భారత ఎన్నికల కమిషన్ స్వతంత్ర ప్రతిపత్తిని ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ప్రజాస్వామ్యానికి జీవనాడి వంటి ఓటు హక్కును అపహాస్యం పాలు చేసేలా బయటపడిన సంఘటనల పట్ల ప్రజలు విస్తుపోతున్నారు.ఓట్ల దొంగతనానికి పాల్పడి దేశంలోని అనేక లోకసభ స్థానాలను ఎన్నికల కమిషన్ మద్దతుతో బిజెపి గెలుచుకుని నిజమైన ప్రజాతీర్పును మంటగలిపిందని . రాహుల్ ఆవేదన వ్యక్తం చేశారు. మహా దేవపూర్ అసెంబ్లీ సెగ్మెంట్లో నకిలీ ఓటర్లు, గుర్తింపు లేని చిరునామాలు, పెద్ద మొత్తంలో ఓటర్లు ఒకే అడ్రస్‌లో ఉండటం, ఫోటో గుర్తించేలా లేని ఓటర్లు, ఫామ్ 16 దుర్వినియోగపరచటం లాంటి ఐదు అంశాలతో ఎన్నికల కమిషన్, బిజెపిలు ఎన్నికల ఫలితాలు తారుమారు చేసిన వైనాన్ని రాహుల్ ఎండగట్టాడు. రాహుల్ గాంధీ టీం మ్యాన్యువల్‌గా ఇసి ఇచ్చిన వేల కొలది ఓటర్ జాబితాలను గత కొన్నాళ్లుగా విశ్లేషించినట్లు అతని మాటలతో తెలుస్తోంది. మహాదేవపూర్ అసెంబ్లీ సెగ్మెంట్లో నకిలీ ఓటర్లు 11,965 మంది, గుర్తింపు లేని చిరునామాలలో 40,009 మంది ఓటర్లు, ఒకే అడ్రస్‌లో ఉన్న ఓటర్లు 10,452 మంది, ఫోటో గుర్తింపు లేని ఓటర్లు 4,132 మంది, ఫామ్ 6ను దుర్వినియోగపరచిన వారు 33,692 మంది ఉన్నారన్నారు.మొత్తం 1,00,250 నకిలీ ఓట్లు ఉన్నట్లు తేల్చిచెప్పడంతో ఎన్నికల కమిషన్ పనితీరుపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి. బెంగళూర్ సెంట్రల్ లోకసభ నియోజకవర్గ పరిధిలోగల ఆరు అసెంబ్లీ సెగ్మెంట్లలో కాంగ్రెస్ పార్టీకి 82,000 మెజారిటీ వచ్చింది. మిగిలిన మహాదేవపుర సెగ్మెంటులో బిజెపికి ఒక లక్ష 1,14,046 ఓట్ల మెజారిటీ రావడంతో 32,707 ఓట్ల మెజారిటీతో బిజెపి గెలిచింది. ఈ సెగ్మెంట్‌లో ఓ సింగిల్ బెడ్ రూమ్ ఇంటి చిరునామాపై 80 మంది, ఒకే గది ఉన్న మరో ఇంటిలో 46 మంది ఓటర్లు ఉన్నట్లు తేలడంతో ఎన్నికల అక్రమాలు ఏ స్థాయిలో జరిగాయో కళ్లకు కడుతున్నాయి.కంప్యూటర్లలో సులభంగా విశ్లేషించేందుకు అనువుగా ఉండే డిజిటల్ ఓటర్ల జాబితాలను ఇవ్వాలని ఎన్నికల సంఘాన్ని కోరితే తిరస్కరించడాన్ని పలువురు ఆక్షేపిస్తున్నారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా ఉపయోగించుకుంటున్న ప్రస్తుత తరుణంలో డిజిటల్ ఓటర్ల జాబితాలు పబ్లిక్ డొమైన్‌లో ఉంటే ఓటర్ల జాబితాలలో ఉండే లొసుగులు బయట పడతాయనే ఉద్దేశంతోనే ఎన్నికల కమిషన్ నిరాకరిస్తోందని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. దేశంలోని ఒక్క మహాదేవపుర అసెంబ్లీ పరిధిలోనే ఇన్ని అక్రమాలు జరిగితే దేశవ్యాప్తంగా మరెన్నో అవకతవకలతో ప్రజాతీర్పుకు పాడె కడుతున్నారన్న అనుమానాలు ప్రజలలో వస్తున్నాయి. ఎన్నికల కమిషనర్ల నియామకపు బిల్లు 2023 డిసెంబర్ లో పార్లమెంట్ ఆమోదం పొందిన తరువాత భారత ఎన్నికల కమిషన్ స్వతంత్ర ప్రతిపత్తిపై దేశవ్యాప్తంగా చర్చ మొదలైంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్లను రాష్ట్రపతి నియమిస్తాడు. ఎన్నికల కమిషనర్ల నియామకం కోసం పార్లమెంట్ ప్రత్యేక చట్టాన్ని రూపొందించాలని రాజ్యాంగ నిబంధన ఆదేశించిన చట్టం రూపుదిద్దుకోలేదు. 1991లో పార్లమెంటు ఎన్నికల కమిషన్




చట్టాన్ని ఆమోదించింది. ఇందులో కేవలం ఎన్నికల కమిషనర్ల వేతనం, సేవా నిబంధనలు మాత్రమే ఆమోదం పొందాయి. ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామక ప్రక్రియకు అవకాశం కల్పించలేదు. ప్రధానమంత్రి సిఫార్సుల మేరకే రాష్ట్రపతి ఎన్నికల కమిషనర్ల నియామకాలు చేస్తున్నాడు. సుప్రీం కోర్టు అనూప్ బరన్వాల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా 2023 కేసులో రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఎన్నికల కమిషనర్లను నియమించడానికి పార్లమెంటు చట్టాన్ని రూపొందించాల్సిన బాధ్యత ఉందని పేర్కొంది. ప్రధానమంత్రి, లోకసభలో ప్రతిపక్ష నాయకుడు, భారత ప్రధాన న్యాయమూర్తి తో కూడిన కమిటీ సలహా మేరకు రాష్ట్రపతి ఎన్నికల కమిషనర్లను నియమించాలని జస్టిస్ కెఎం జోసెఫ్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఆదేశించింది.సుప్రీంకోర్టు ఆదేశాలు రుచించని ప్రభుత్వం ఆగమేఘాలపై ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామకం, సేవా నిబంధనలకు సంబంధించిన బిల్లు తయారు చేసింది. ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించి గతంలో గోస్వామి కమిటీ, లా కమిషన్ సూచనలు, సుప్రీం కోర్టు 2023లో చేసిన ఆదేశాలను ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. ఎన్నికల కమిషనర్ల నియామక బిల్లు 2023 డిసెంబర్ 12న రాజ్యసభ, డిసెంబర్ 21వ తేదీన లోకసభ ఆమోదంతో చట్టంగా అమల్లోకి వచ్చింది. చట్టం ప్రకారం సెలక్షన్ కమిటీ సిఫార్సు మేరకు ఎన్నికల కమిషనర్లను రాష్ట్రపతి నియమిస్తాడు. సెలక్షన్ కమిటీలో ప్రధానమంత్రి, కేబినెట్ మంత్రి, లోకసభలో ప్రతిపక్ష నాయకుడు ఉంటారు. దీని ప్రకారం ప్రభుత్వం (ప్రధానమంత్రి, కేబినెట్ మంత్రి) సూచించిన వ్యక్తులే ఎన్నికల కమిషనర్లుగా నియామకం అవుతారు.సెలక్షన్ కమిటీలో భారత ప్రధాన న్యాయమూర్తి స్థానంలో కేబినెట్ మంత్రికి స్థానం కల్పించడంలోని నైతికతనే రాహుల్ గాంధీ గతంలో ప్రశ్నించడం జరిగింది. ముగ్గురు సభ్యులలో మెజారిటీ సూత్రం ప్రకారం ప్రతిపక్ష నాయకుడి సూచనకు అర్థమే లేకుండాపోతోంది. కేంద్ర ప్రభుత్వం తనకు నచ్చిన వ్యక్తులనే ఎన్నికల కమిషనర్లుగా నియమించుకోవడానికి ఆస్కారం ఏర్పడుతుంది. ఇది ఎన్నికల కమిషన్ స్వతంత్ర ప్రతిపత్తిని దెబ్బ తీస్తుందని ప్రజాస్వామ్యవాదులు అభిప్రాయపడుతున్నారు. గతంలో రాహుల్ గాంధీ మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో జరిగిన అక్రమాల అవకతవకలపై ప్రశ్నించినప్పటికీ ఎన్నికల కమిషన్ నుంచి సరైన సమాధానం రాలేదు. రాహుల్ గాంధీ ఇదివరకు చేసిన విశ్లేషణ ప్రకారం 2019 మహారాష్ట్ర విధానసభ ఎన్నికల్లో నమోదైన ఓటర్ల సంఖ్య 8.98 కోట్లు. 2024 లోకసభ ఎన్నికల నాటికి ఆ సంఖ్య 9.29 కోట్లకు పెరిగింది.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
మంగళవారం, 12 ఆగస్టు 2025



# వైభవ్ సూర్యవంశీపై బీసీసీఐ ఫోకస్!



భారత్‌లోని అత్యంత ప్రతిభావంతులైన యువ బ్యాటర్లలో ఒకడైన వైభవ్ సూర్యవంశీ ప్రస్తుతం బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో ఆస్ట్రేలియా పర్యటన కోసం ప్రత్యేక శిక్షణ పొందుతున్నాడు. ఈ 14 ఏళ్ల యువ సంచలనం ఇప్పటికే తన ప్రతిభతో క్రీడా ప్రపంచంలో ప్రకంపనలు సృష్టించాడు. ఇంగ్లండ్ నుంచి తిరిగి వచ్చిన వెంటనే రాజస్థాన్ రాయల్స్‌తో ప్రత్యేక ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొన్నాడు. అక్కడి నుంచి నేరుగా నేషనల్ క్రికెట్ అకాడమీ కి వెళ్లిన వైభవ్ సూర్యవంశీ కోసం ఒక ప్రత్యేక శిక్షణ షెడ్యూల్‌ను రూపొందించారు. దీనిలో ముఖ్యంగా టెక్నికల్ డ్రిల్స్, మ్యాచ్ పరిస్థితులపై దృష్టి సారించే విధంగా శిక్షణ ఇచ్చారు. ఈ నేపథ్యంలో వైభవ్ సూర్యవంశీ చిన్ననాటి కోచ్ మనీష్ ఓఝూ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం కేవలం ఆస్ట్రేలియా పర్యటన కోసం కాదని.. భవిష్యత్తు కోసమని చెప్పారు. భారత క్రికెట్ భవిష్యత్ కోసం బీసీసీఐ తీసుకున్న వ్యూహాత్మక నిర్ణమయని తెలిపారు. "సీనియర్ ఆటగాళ్లు రిటైర్ అవుతున్నందున వారి స్థానాన్ని భర్తీ చేయడానికి యువ ఆటగాళ్లను సిద్ధం చేయాలి. ఈ శిక్షణ ఆ ప్రక్రియలో భాగమే. మేము ఒక్కొక్కరిని ఎంపిక చేసి, అంతర్జాతీయ క్రికెట్‌కు అవసరమైన అన్ని నైపుణ్యాలలో వారిని నిష్ణాతులను చేస్తాం." అని మనీష్ ఓఝూ వివరించారు."వైభవ్ సూర్యవంశీ దూకుడుగా ఆడే బ్యాటింగ్ శైలి టీ20, వన్డే క్రికెట్లలో మంచి విజయాన్ని తెచ్చిపెట్టింది. ఐపీఎల్, అండర్-19, విజయ్ హజారే టోర్నమెంట్లలో ఈ ప్రతిభను చూశాం. అయితే టెస్ట్ ఫార్మాట్‌లో వైభవ్ ప్రదర్శనలో స్థిరత్వం ఇంకా పెరగాలి" అని మనీష్ ఓఝూ అభిప్రాయపడ్డారు. "వైభవ్ బలహీనత ఏంటంటే, తెల్ల బంతి క్రికెట్‌తో పోలిస్తే టెస్ట్ ఫార్మాట్‌లో అతని ప్రదర్శన స్థాయి తగ్గుతుంది. మా లక్ష్యం ఆ స్థిరత్వాన్ని మెరుగుపరచడమే. అతను 10 ఇన్నింగ్స్‌లు ఆడితే, కనీసం 7-8 ఇన్నింగ్స్‌లు ప్రభావవంతంగా ఉండాలి" అని మనీష్ ఓఝూ అన్నారు. ఈ శిక్షణలో వైభవ్ సూర్యవంశీ బ్యాటింగ్‌తో పాటు అతని ఫిట్‌నెస్, ఫీల్డింగ్, ఇతర అంశాలపై కూడా ప్రత్యేక దృష్టి సారించనున్నారు. ఇంకా టీనేజ్‌లో ఉన్న వైభవ్ సూర్యవంశీ ఒక కీలక దశలో ఉన్నాడు. సహజమైన టాలెంట్ ఇప్పటికే వైభవ్ సూర్యవంశీని నిలబెడుతోంది. కానీ పూర్తి స్థాయి అంతర్జాతీయ ఆటగాడికి ఎదగడానికి ఇంకా చాలా దూరం ప్రయాణించాలి. బెంగళూరులోని ఈ శిక్షణ శిబిరం దాదాపు ఒక వారం పాటు కొనసాగుతుంది. ఆ తర్వాత వైభవ్ ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లే జట్టుతో కలిసి ప్రాక్టీస్ చేస్తాడు.

# ఆసియా కప్‌కు కీలక ప్లేయర్లు దూరం



క్రికెట్ అభిమానులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఆసియా కప్ 2025 కోసం భారత జట్టులో ఎవరు ఉంటారనేది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మారింది. ఒకపక్క టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ గాయం నుంచి కోలుకుంటున్నారు. ఇప్పుడు టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ఫిట్‌నెస్ గురించి ఒక కీలకమైన అప్‌డేట్ వచ్చింది. టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం.. ఆసియా కప్ జట్టు ఎంపికకు ముందు హార్దిక్ పాండ్యా ఫిట్‌నెస్ టెస్టులో పాల్గొనాల్సి ఉంది. ఒకవేళ అతను ఫిట్‌గా లేకపోతే, టీమిండియాకు అది పెద్ద ఎదురుదెబ్బే. భారత వైట్‌బాల్ క్రికెట్ జట్టుకు హార్దిక్ పాండ్యా ఒక స్ట్రాంగ్ ఆల్ రౌండర్. అతను 2024 టీ20 వరల్డ్ కప్, 2025 ఛాంపియన్స్ ట్రోఫీ విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. అయితే, అతని ఫిట్‌నెస్ ఇప్పుడు ఆసియా కప్ 2025కు ముందు ప్రశ్నార్థకంగా మారింది. జూలై మధ్య నుంచి ముంబైలో హార్దిక్ కఠినంగా ప్రాక్టీస్ చేస్తున్నప్పటికీ, ఆసియా కప్ జట్టులో స్థానం దక్కించుకోవాలంటే తప్పనిసరిగా ఫిట్‌నెస్ టెస్ట్ పాస్ అవ్వాలి. హార్దిక్ పాండ్యా కంటే ముందు, మరో స్టార్ ఆటగాడు శ్రేయస్ అయ్యర్ జూలై 28-29 మధ్య ఫిట్‌నెస్ టెస్టులో పాల్గొన్నాడు. అతను ఫిట్‌గా ఉన్నట్లు ప్రకటన వచ్చింది. దీంతో ఆసియా కప్ జట్టులో అతని స్థానం దాదాపు ఖాయం అయినట్లు తెలుస్తోంది. అయ్యర్ కెప్టెన్సీలో కోల్‌కతా నైట్ రైడర్స్ ఐపీఎల్ 2024 టైటిల్ గెలిచింది. అలాగే, ఐపీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్‌ను ఫైనల్‌కు చేర్చాడు. 2023 డిసెంబర్ తర్వాత అయ్యర్ భారత్ తరపున ఒక్క టీ20 మ్యాచ్ కూడా ఆడలేదు. అయితే, ఛాంపియన్స్ ట్రోఫీలో అతను అత్యధికంగా 243 పరుగులు చేసి అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. భారత టీ20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కూడా హెర్నియా సర్జరీ తర్వాత కోలుకుంటున్నారు. ఆసియా కప్‌లో ఆడటంపై ఇంకా స్పష్టత రాలేదు. అయితే, అతను సోషల్ మీడియా పోస్టుల ద్వారా ఆసియా కప్‌లో ఆడేందుకు సిద్ధంగా ఉన్నట్లు సూచనలు ఇచ్చారు. నివేదికల ప్రకారం, సూర్యకుమార్ యాదవ్‌కు నేషనల్ క్రికెట్ అకాడమీలో మరో వారం పాటు ప్రాక్టీస్ చేయాల్సి ఉంది. అక్కడ ఫిజియో, మెడికల్ టీమ్ అతని ఫిట్‌నెస్‌ను పర్యవేక్షిస్తాయి.

# క్రికెట్ చరిత్రలో చెక్కుచెదరని 5 రికార్డులు

ప్రతి సంవత్సరం క్రికెట్‌లో కొత్త రికార్డులు నమోదవుతూనే ఉంటాయి, కానీ కొన్ని రికార్డులు బద్దలు కొట్టడం దాదాపు అసాధ్యం అని చెప్పవచ్చు. అందులో సచిన్ టెండూల్కర్ 100 సెంచరీల రికార్డు కూడా ఒకటి. కోహ్లీ సచిన్ శత సెంచరీల రికార్డును ఈజీగా బద్దలుకొడతారని అన్నారు. కానీ అంత తేలికకాదని తేలిపోయింది. సర్ డాన్ బ్రాడ్‌మన్ టెస్ట్ క్రికెట్‌లో అద్భుత బ్యాటింగ్ సగటు కలిగి ఉన్నారు. క్రికెట్ దేవుడిగా పేరుగాంచిన భారత మాజీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ తన కెరీర్‌లో 100 సెంచరీలు సాధించాడు. ఇది దాదాపు ప్రతి క్రికెటర్ కలలుగనే రికార్డు.. కానీ ఈ రికార్డ్ బద్దలు కొట్టడం దాదాపు అసాధ్యం. 70, 80 సెంచరీలు చేయడం సాధ్యమే కానీ, వంద శతకాలు అంటే ఆ స్థాయిలో రిటైర్మెంట్ వరకు ఆడక తప్పదు. ఆస్ట్రేలియా దిగ్గజ బ్యాటర్ సర్ డాన్ బ్రాడ్‌మన్ పేరు మీద ఏ బ్యాట్స్‌మన్ కూడా చేరుకోలేని ఒక రికార్డు ఉంది. బ్రాడ్‌మన్ 52 టెస్ట్ మ్యాచ్‌లలో 99.94 సగటుతో 6996 పరుగులు చేశాడు. 60 సగటు కొనసాగించడమే కష్టమవుతోంది. ఇక 70 అనే బ్యాటింగ్ సగటునే ఊహించలేం. ఒకే వన్డే మ్యాచ్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోరు చేసిన రికార్డు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ పేరిట ఉంది. రోహిత్ శర్మ 2014లో శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో 264 పరుగులు సాధించాడు. హిట్ మ్యాన్ రోహిత్ శర్మ చేసిన ఈ రికార్డును కూడా ఎవరైనా బద్దలు కొట్టడం అంత సులభం కాదు. కెరీర్ మొత్తంలో ఓ వన్డేలో ఎవరైనా రోహిత్ చేసిన ఈ స్కోరును దాటినా.. వన్డేల్లో 3 డబుల్ సెంచరీలను చేయడం కూడా దాదాపు అసాధ్యం. ఇంగ్లండ్ ఆఫ్ స్పిన్ బౌలర్ జిమ్ లేకర్ ఒక టెస్ట్ మ్యాచ్ లో ఏకంగా 19 వికెట్లు తీశారు. 1956లో ఒక టెస్ట్‌లో 69 సంవత్సరాల కిందట 19 వికెట్లు తీశాడు. ఈ రికార్డు నేటికీ బద్దలు కాలేదు. ఇది దాదాపు అసాధ్యం అని క్రికెట్ ఫ్యాన్స్ సైతం చెప్పేస్తారు. కానీ ఓ ఇన్నింగ్స్ లో 10 వికెట్లు మాత్రం అనిల్ కుంబ్లే లాంటి బౌలర్ చేసి చూపించాడు. శ్రీలంక గొప్ప బౌలర్ ముత్తయ్య మురళీధరన్ అంతర్జాతీయ క్రికెట్‌లో మేటి బౌలర్. స్పిన్ మాంత్రికుడు ముత్తయ్య మురళీధరన్ అంతర్జాతీయ క్రికెట్‌లో ఏకంగా 1347 వికెట్లు తీశాడు. ఇందులో టెస్టుల్లోనే 800 వికెట్లు, వన్డేల్లో 534 వికెట్లు, టీ20ల్లో 13 వికెట్లు తీశాడు. దిగ్గజ బౌలర్ మురళీధరన్ వికెట్ల రికార్డును బద్దలు కొట్టడం కూడా దాదాపు అసాధ్యం అని చెప్పవచ్చు. దాదాపు 15 ఏళ్లకు పైగా క్రికెట్ ఆడితే.. ఏ గాయాలు లేకుండా అన్ని ఫార్మాట్లలో కొనసాగితే మాత్రం ఈ రికార్డుకు సమీపానికి రావచ్చు.




# కోహ్లీ, రోహిత్ వన్డేలకు వీడ్కోలు పలుకుతారా?



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ ఆస్ట్రేలియా టూర్ తర్వాత రిటైర్ అవుతారా? ప్రస్తుతం భారత క్రికెట్ అభిమానులు నోట వినిపిస్తున్న మాట ఇది. అక్టోబర్ నెలలో ఆస్ట్రేలియాతో జరిగే 3 %వాణ×% మ్యాచ్‌ల సిరీస్ తరువాత కోహ్లీ, రోహిత్ రిటైర్ అవుతారనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. దేశ వ్యాప్తంగా ఓ రిపోర్ట్ ప్రకారం కోహ్లీ, రోహిత్ శర్మ ఇదే ఏడాది వన్డేల నుంచి సైతం రిటైర్ కానున్నారు. వన్డే ప్రపంచ కప్ వరకు సైతం వారు కొనసాగరు. ఈ మొత్తం వ్యవహారంపై %దీజజ×% స్పందించింది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ %వాణ×% రిటైర్మెంట్ ఊహాగానాలు అంతర్జాతీయంగా వైరల్ అవుతున్నాయి. ఇద్దరు సీనియర్ క్రికెటర్లు ఆస్ట్రేలియా పర్యటన తర్వాత వన్డేలకు కూడా గుడ్ బై చెప్పవచ్చునని దైనిక్ జాగరణ్ నివేదికలో పేర్కొంది. ఇక అది మొదలుకుని గడిచిన 24 గంటల్లో ఈ అంశం హాట్ టాపిక్ అయింది. వీరిద్దరూ ఇప్పటికే %ు%20, టెస్ట్ ఫార్మాట్‌లకు రిటైర్మెంట్ ప్రకటించి కేవలం వన్డేల్లో కొనసాగుతున్నారు. కోహ్లీ, రోహిత్ శర్మలు భారత %వాణ×% జట్టు సెలక్షన్‌కు అందుబాటులో ఉండాలనుకుంటే, దేశవాళీ టోర్నమెంట్ విజయ్ హజారే ట్రోఫీలో ఆడాల్సి ఉంటుందని నివేదిక పేర్కొంది. న్యూస్ ఏజెన్సీ %ూు×% ప్రకారం, %దీజజ×% మేనేజ్‌మెంట్ ప్రస్తుతం విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల భవిష్యత్తు గురించి ఆలోచించడం లేదు. ప్రస్తుతం బీసీసీఐ దృష్టి సెప్టెంబర్‌లో జరిగే ఆసియా కప్ 2025, వచ్చే ఏడాది జరగనున్న %ు%20 ప్రపంచ కప్ నెగ్గడంపై ఉంది. భారత క్రికెట్ కంట్రోల్ బోర్డుకు కోహ్లీ, రోహిత్ రిటైర్మెంట్ పెద్ద ఆందోళన కలిగించే విషయం కాదు. '%దీజజ×% ఎప్పుడూ తొందరపాటు నిర్ణయాలు తీసుకోదు. ముఖ్యంగా రిటైర్ అయ్యే ఆటగాళ్ళు చాలా ఫేమస్ అయినప్పుడు, దేశానికి ఎంతో సేవ చేసిన వారు అయినప్పుడు మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తుంది. అక్టోబర్ 25న సిడ్నీలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లకు రిటైర్మెంట్ మ్యాచ్ ఆఫర్ ఇచ్చారని జరుగుతున్న ప్రచారంలో నిజం లేదు. ఆటగాళ్లు రిటైర్మెంట్ కావడం, కొత్త ఆటగాళ్లకు అవకాశాలు రావడం నిరంతరం జరిగే ప్రక్రియ. ఏ ఆటగాడు అయినా దేశానికి విజయాలు అందించాలనే లక్ష్యంతో జట్టులో కొనసాగుతారు.' రోహిత్, కోహ్లీ వన్డేలకు రిటైర్మెంట్ వార్తలపై బీసీసీఐ ప్రకారం.. "రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ తీసుకోవాలనుకుంటే, వారు టీ20, టెస్ట్ రిటైర్మెంట్ తీసుకునే ముందు చేసినట్లుగానే %దీజజ×%కి సమాచారం ఇస్తారు. కానీ బోర్డు ప్రస్తుతం వచ్చే ఏడాది జరగనున్న %ు%20 ప్రపంచ కప్, ఈ సెప్టెంబర్‌లో జరనున్న ఆసియా కప్‌లో విజేతగా నిలవడంపై ఫోకస్ చేసింది. బీసీసీఐ ఏ ఆటగాడిని రిటైర్ కావాలని సూచించదు. అది ఆటగాళ్ల వ్యక్తిగత నిర్ణయమే. ప్లేయర్ల ప్రదర్శణ ఆధారంగా ఆటగాళ్లు జట్టులో స్థానం దక్కించుకుంటారు" అని బీసీసీఐ పేర్కొన్నట్లు సమాచారం. అయితే టీమిండియాలో ఆడని సమయంలో ఆటగాళ్లు డొమెస్టిక్ మ్యాచ్‌లు ఆడుతూ ఉండాలని గతంలో బీసీసీఐ చేసిన వ్యాఖ్యలు వీరు పాటించాలా, లేదా అనే దానిపై మాత్రం బోర్డు స్పందించలేదు.

# యశ్ దయాల్ పై నిషేధం విధింపు



ఆర్సీబీ స్టార్ బౌలర్ యశ్ దయాల్‌ను ఇప్పుడు కష్టాలు చుట్టుముట్టాయి. ఐపీఎల్ 2025 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు ట్రోఫీ అందించడంలో కీలక పాత్ర పోషించిన యశ్ దయాల్ తన ఆటతో అందరినీ ఆకట్టుకున్నాడు. కానీ ఇప్పుడు యశ్ దయాల్ కెరీర్‌కు ముప్పు వాటిల్లే ప్రమాదం కనిపిస్తోంది. యశ్ దయాల్‌పై లైంగిక దాడి ఆరోపణలు రావడంతో ఒక కీలక లీగ్ నుంచి అతడిని నిషేధించారు. యశ్ దయాల్ తనపై వచ్చిన లైంగిక ఆరోపణల కారణంగా తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నాడు. ఈ ఆరోపణల నేపథ్యంలో అతడిని ఒక కీలక లీగ్ నుంచి నిషేధించారు. ఉత్తరప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్(%ఖూజూా%) అతడిని రాబోయే యూపీ టీ20 లీగ్ నుంచి నిషేధించింది. యశ్ దయాల్‌పై 17 ఏళ్ల మైనర్ బాలికపై లైంగిక దాడి ఆరోపణలు రాగా.. యూపీసీఏ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో అతని క్రికెట్ కెరీర్ కు ప్రమాదం ఏర్పడింది. ఈ నిర్ణయం వల్ల యూపీ టీ20 లీగ్‌లో గోరఖ్‌పూర్ లయన్స్ జట్టు యశ్ దయాల్‌ను రూ. 7 లక్షలకు కొనుగోలు చేసినప్పటికీ, ఈ సీజన్‌లో అతను ఆడలేడు. యశ్ దయాళ్‌పై జైపూర్‌లోని సాంగనేర్ సదర్ పోలీస్ స్టేషన్‌లో మైనర్ బాలికపై లైంగిక దాడి కేసు నమోదైంది. ఈ కేసులో రాజస్థాన్ హైకోర్టు నుంచి అతనికి ఎలాంటి ఉపశమనం లభించలేదు. ఇది మైనర్‌కు సంబంధించిన కేసు కాబట్టి, అతని అరెస్టుపై స్టే ఇవ్వడానికి కోర్టు నిరాకరించింది. ఈ కేసు తదుపరి విచారణ ఆగస్టు 22న జరగనుంది. కోర్టు నుండి ఉపశమనం లభించకపోవడంతో యశ్ అరెస్టుకు అవకాశాలు పెరిగాయి. వాస్తవానికి యశ్ దయాల్‌పై లైంగిక వేధింపులు రావడం ఇది రెండోసారి. గతంలో ఘజియాబాద్‌కు చెందిన ఒక మహిళను వివాహం చేసుకుంటానని నమ్మించి లైంగికంగా వేధించాడని ఆరోపణలు వచ్చాయి. ఇదిలా ఉండగా.. యశ్ దయాల్ ఇటీవల ఐపీఎల్ 2025ల ఆర్సీబీ తరఫున మంచి ప్రదర్శన చేసి 15 మ్యాచ్‌లలో 13 వికెట్లు పడగొట్టి జట్టు టైటిల్ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. అయితే యశ్ దయాల్‌పై వచ్చిన ఈ తీవ్రమైన ఆరోపణల కారణంగా అతని భవిష్యత్తు ప్రస్తుతం అనిశ్చితిలో ఉంది.

# రిస్క్ తీసుకుని రజనీ సినిమా చూశాను

## ప్రముఖ క్రికెటర్ సంజు శాంసన్

తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన కొత్త సినిమా 'కూలి' ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా టికెట్ బుకింగ్స్ జోరుగా సాగుతున్నాయి. చెన్నైతో సహా పలు నగరాల్లో మొదటి రోజు టికెట్లు ఇప్పటికే అమ్ముడయ్యాయి. తమిళనాడులో తెల్లవారుజామున ప్రదర్శనలపై నిషేధం ఉన్నందున చాలా మంది అభిమానులు ఇతర రాష్ట్రాలకు వెళ్లి సినిమా చూడాలని ప్లాన్ చేసుకుంటున్నారు. ప్రముఖ దర్శకుడు లోకేష్ కనగరాజ్ ఈ సినిమాను తెరకెక్కించడంతో అభిమానుల మధ్య భారీ అంచనాలు నెలకొన్నాయి. సూపర్ స్టార్ రజనీకాంత్‌కు అభిమానులు అన్ని వర్గాల నుంచి ఉన్నారు. చాలా మంది బాలీవుడ్ స్టార్లు కూడా రజనీకాంత్‌కు అభిమానులే. ప్రముఖ క్రికెటర్ సంజు శాంసన్ కూడా రజనీకాంత్‌కు వీరాభిమాని కావడం గమనార్హం. కేరళలో పుట్టి పెరిగిన సంజు శాంసన్ ఎల్లప్పుడూ రజనీ సినిమాలు, పాటలు చూడటానికి ఇష్టపడతాడు. రజనీకాంత్ డైలాగ్‌లను ఒక్కటి కూడా వదలకుండా కంఠస్థం చెప్పే అలవాటు కూడా సంజు శాంసన్‌కు ఉంది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో సంజు శాంసన్ తన అభిమానం గురించి ఒక ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నాడు. క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ నిర్వహించిన ఓ ఇంటర్వ్యూలో రజనీకాంత్‌పై తన అభిమానం గురించి సంజు శాంసన్ మాట్లాడాడు. ఒకసారి ఐర్లాండ్‌లో క్రికెట్ మ్యాచ్ ఆడుతున్నప్పుడు, మరుసటి రోజు తనకు ఒక ముఖ్యమైన మ్యాచ్ ఉన్నప్పటికీ, రజనీకాంత్ సినిమా విడుదలైనందున ఒంటరిగా సినిమా చూడటానికి వెళ్లినట్లు సంజు శాంసన్ తెలిపాడు. డబ్లిన్‌లో థియేటర్ ఎక్కడుందో వెతికి, టికెట్ కొనుక్కుని సినిమా చూసి వచ్చినట్లు చెప్పాడు. "నాకు రజనీ అంటే ఎంత ఇష్టమో దీనిని బట్టి అర్థం చేసుకోండి" అని సంజు శాంసన్ అన్నాడు. "నేను పెద్ద రజనీ అభిమానిని. ఆయన సినిమా విడుదలైన మొదటి రోజే చూసేస్తాను. ఒకసారి మేము ఐర్లాండ్లో క్రికెట్ ఆడటానికి వెళ్లాం. మరుసటి రోజు నాకు క్రికెట్ మ్యాచ్ ఉంది. కానీ ఆ రోజు రజనీ సినిమా విడుదలైంది. నేను సినిమా చూడాలనే ఉద్దేశంతో హోటల్ నుండి బయలుదేరి ఒంటరిగా వెళ్ళిపోయాను. డబ్లిన్లో థియేటర్ ఎక్కడ ఉందో వెతికి, అక్కడ రజనీ సినిమా ఆడుతుందో లేదో తెలుసుకుని, టికెట్ తీసుకుని సినిమా చూసి వచ్చాను. అప్పుడు మీరు అర్థం చేసుకోండి, నాకు రజనీ అంటే ఎంత ఇష్టమో" అని సంజు శాంసన్ చెప్పాడు. కూలి సినిమాపై అభిమానుల మధ్య అంచనాలు పెరిగిన సమయంలో సంజు శాంసన్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.





# సినిమా వేరు.. వ్యక్తిగతం వేరు: రష్మిక

సామాజిక మాధ్యమాల్లో ఎన్ని విమర్శలు ఎదురైనప్పటికీ దృఢంగా ఉండి.. నా కెరీర్‌పైనే దృష్టి పెడుతున్నానని అందాల తార రష్మిక అంటోంది. 'పుష్ప 2', 'కుబేర' చిత్రాలతో వరుస విజయాలందుకొని జోరుమీదుందీ భామ. ప్రస్తుతం మహిళా ప్రాధాన్య కథలతో బిజీగా గడుపుతున్న ఆమె.. తన భావోద్వేగాలను ప్రజల ముందు ప్రదర్శించడానికి ఇష్టపడనని అంటోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రష్మిక మాట్లాడుతూ.. నేను ఒక నటిని. నా వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితానికి చాలా వ్యత్యాసం ఉంటుంది. నేను ఇంట్లో ఎలా ఉంటానో చూస్తే మీరు ఆశ్చర్యపోతారు. చాలా ఎమోషనల్ పర్సన్‌ని నేను. కానీ నేను నా భావోద్వేగాలను బయటికి చూపించను. ఎందుకంటే అభిమానులు నా దయా గుణాన్ని నా బలహీనత అనుకుంటారు. లేకపోతే నేను కెమెరాల కోసమే ఇదంతా చేస్తున్నా అనుకుంటారు. మనం ఎంత నిజాయతీగా ఉంటే.. అంత వ్యతిరేకత మనపై వస్తుంది. దీంతో పాటు నా చుట్టూ ఉండే నెగిటివిటీతో ప్రభావితం కాకుండా ఉండటానికి కూడా చాలా కష్టపడుతున్నానని




# వందకోట్ల క్లబ్‌లో కింగ్‌డమ్

కథానాయకుడు విజయ్ దేవరకొండ నటించిన కింగ్‌డమ్ చిత్రం తాజాగా రూ.100 కోట్ల క్లబ్‌లో చేరింది. ఈ విషయాన్ని చిత్రబృందం ప్రకటించింది. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఈ సినిమాకు నాగవంశీ నిర్మాతగ వ్యవహారించగా.. భాగ్యశ్రీ భోర్సే కథానాయికగా నటించింది. అయితే జూలై 31న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మొదటిరోజు నుంచే బాక్సాఫీస్ వద్ద పరుగులు పెడుతుంది. తాజాగా ఈ చిత్రం రూ.100 కోట్ల క్లబ్‌లో చేరినట్లు- మేకర్స్ ప్రకటించారు. దీంతో గీతా గొవిందం(రూ.130 కోట్లు-) తర్వాత రెండోసారి రూ.100 కోట్ల క్లబ్‌లో చేరిన హీరోగా విజయ్ రికార్డును అందుకున్నాడు.

# ఈడీ ఆఫీసుకు రానా..



బెట్టింగ్ యాప్ ప్రమోషన్ల కేసుకు సంబంధించి ప్రముఖ హీరో దగ్గుబాటి రానా ఈ రోజు ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణకు హాజరయ్యారు. ఉదయం ఆయన ఈడీ ఆఫీసుకు చేరుకున్నారు. ప్రస్తుతం అధికారులు ఆయనను ప్రశ్నిస్తున్నారు. యాప్ ల ప్రమోషన్లకు సంబంధించి అందుకున్న పారితోషికం, కమీషన్ల వివరాలపై ఆరా తీస్తున్నారు. కాగా, ఈ కేసులో విచారణకు హాజరు కావాలంటూ ఈడీ మొదటిసారి నోటీసులు పంపగా.. ముందస్తుగా నిర్ణయించిన పనుల వల్ల హాజరుకాలేనని, తనకు కొంత సమయం ఇవ్వాలని రానా అధికారులకు విజ్ఞప్తి చేశారు. దీంతో విచారణ తేదీని ఈ రోజుకు మార్చుతూ ఈడీ అధికారులు రెండోసారి సమన్లు జారీ చేశారు. తాజాగా రానా ఈడీ ఆఫీసుకు వెళ్లి అధికారుల ముందు హాజరయ్యారు. నిషేధిత బెట్టింగ్ యాప్ లకు ప్రచారం చేశారనే కేసులో సెలబ్రిటీలకు నోటీసులు పంపిన ఈడీ.. ఇప్పటికే ప్రకాశ్‌రాజ్, విజయ్ దేవరకొండ లను విచారించింది. ఈ నెల 13న నటి మంచు లక్ష్మి విచారణకు హాజరవుతారని సమాచారం.

# సత్యదేవ్ కథానాకుడిగా ఆర్‌బి వర్కింగ్ టైటిల్

కేరాఫ్ కంచరపాలెం' ,'ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్య' వంటి చిత్రాలతో దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు వెంకటేశ్ మహా. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో తీసిన ఈ చిత్రాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అయితే ఈ సినిమాల అనంతరం వెంకటేశ్ చాలా రోజుల గ్యాప్ తర్వాత తన కొత్త సినిమాను ప్రకటించాడు. ఆర్‌బీ అనే వర్కింగ్ -టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమాలో సత్యదేవ్ కథానాయకుడిగా నటించబోతుండగా.. జీఎంబీ, శ్రీచక్ర ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌లపై మహేశ్ బాబు, అనురాగ్ రెడ్డి నిర్మించబోతున్నట్లు- సమాచారం. ఈ సినిమా -టైటిల్‌తో పాటు- ఫస్ట్ లుక్‌ని మంగళవారం గంటలకు విడుదల చేయబోతున్నట్లు- చిత్రయూనిట్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది.




# మాస్ జాతర టీజర్ విడుదల




కథానాయకుడు రవితేజ నుంచి రానున్న 75వ చిత్రం 'మాస్ జాతర'భాను భోగవరపు దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ సినిమాలో శ్రీలీల కథానాయిక. ఆగస్టు 27న ఇది విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్రబృందం తాజాగా టీజర్‌ను విడుదల చేశారు. ఇందులో రవితేజ పోలీస్ పాత్రలో 'నాకంటూ ఓ చరిత్ర ఉంది..' అంటూ మాస్ డైలాగులతో అలరిస్తూ కనిపించారు. ఈ మాస్ మహారాజ్ పంచ్‌లు వేస్తోన్న టీజర్‌ను చూసిన వారు బాగుందని అంటున్నారు.

# బ్రహ్మానందంతో రామ్ చరణ్ దంపతులు



లెజెండ్ కమెడియన్ బ్రహ్మానందంకు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సడన్ సర్‌ప్రైజ్ ఇచ్చాడు. ఆదివారం రామ్ చరణ్ తన సతీమణి ఉపాసనతో కలిసి బ్రహ్మానందం ఇంటిని సందర్శించి వారి కుటుంబ సభ్యులతో కాసేపు కాలక్షేపం చేశారు. అయితే బ్రహ్మానందం చిన్న కుమారుడు సిద్ధార్ధ్‌కు ఇటీవలే బిడ్డ జన్మించడంతో హాస్య బ్రహ్మ మరోమారు తాత అయ్యారు. ఈ నేపథ్యంలోనే రామ్ చరణ్ దంపతులు ఆదివారం మధ్యాహ్నం బ్రహ్మానందం ఇంటికి లంచ్‌కి వెళ్లి వారి ప్యామిలీతో సరదాగా గడిపారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో ఇప్పటికే వైరల్ అవుతున్నాయి. బ్రహ్మానందం కుటుంబానికి పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

# మంత్రి కందుల దుర్గేష్ ను కలిసిన నిర్మాతలు..



సినిమా ఇండస్ట్రీలో సమస్యలను పరిష్కరించడానికి నిర్మాతలు అందరూ కలిసి నేడు సినిమాటోగ్రఫీ మంత్రి శ్రీ కందుల దుర్గేష్ తో భేటీ అయ్యారు. మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమైన ఈ భేటీలో చిత్ర నిర్మాతలు పాల్గొన్నారు. సినీ పరిశ్రమలో నిర్మాతలు ఎదుర్కొంటున్న పరిస్థితుల గురించి వెల్లడించినట్లు సమాచారం. గత కొద్ది రోజులుగా తెలుగు సినీ పరిశ్రమలో జరుగుతున్న పరిణామాల నేపథ్యంలోనే ఈ భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది. ముఖ్యంగా ఈ భేటీలో.. నిర్మాతలు బివిఎస్ఎన్ ప్రసాద్, డీవీవీ దానయ్య, కేఎల్ నారాయణ, ఛాంబర్ ప్రెసిడెంట్ భరత్, నాగవంశీ, ఎర్నేని రవిశంకర్, విశ్వప్రసాద్, బన్నీవాసు, యూవీ క్రియేషన్స్ వంశీ, మైత్రి మూవీస్ చెర్రీ, వివేక్ కూచిభోట్ల సాహు గారపాటి ఈ సమావేశంలో భేటీ అయ్యారు. ఈ మేరకు మంత్రి కందుల దుర్గేష్ తన ఎక్స్ ఖాతా ద్వారా ఒక పోస్ట్ షేర్ చేస్తూ భేటీలో జరిగిన విషయాన్ని పంచుకున్నారు. సినిమాటోగ్రఫీ మినిస్టర్ కందుల దుర్గేష్ ట్విట్టర్ ఖాతా ద్వారా..” రాష్ట్ర సచివాలయంలో సినీ నిర్మాతలతో సమావేశం జరిగింది. సినీరంగ సమస్యలు, సినీ కార్మికుల ఆందోళనలపై నిర్మాతల నుండి వినతి పత్రం స్వీకరించాను. ఇరుపక్షాల అభిప్రాయాలను శ్రద్ధగా విని, ఈ అంశాన్ని గౌరవ ముఖ్యమంత్రికి, ఉప ముఖ్యమంత్రికి నివేదించి చర్చిస్తాను. అలాగే ప్రభుత్వం జోక్యం అవసరమైతే రాష్ట్రస్థాయిలో తగిన నిర్ణయం కూడా తీసుకుంటాము అని నిర్మాతలతో తెలిపాము. ఆంధ్రప్రదేశ్లో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం ఎప్పుడూ కట్టుబడి ఉంటుంది. స్టూడియోలు, రీ రికార్డింగ్ థియేటర్లు, డబ్బింగ్ థియేటర్ లు నిర్మించడానికి ముందుకు వచ్చే వారికి కూడా ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందించడానికి మేము సిద్ధంగా ఉన్నాము” అంటూ కందుల దుర్గేష్ నిర్మాతలతో తెలిపినట్టు ఈ విషయాన్ని పంచుకున్నారు. ప్రస్తుతం ఈ భేటీకి సంబంధించిన ఫోటోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. కార్మికుల సమ్మెపై ఆర్జీవీ ఇకపోతే ఇండస్ట్రీకి చెందిన బడా నిర్మాతలు అందరూ కూడా ఈ భేటీలో కనిపించారు. కానీ సినీ ఇండస్ట్రీకి చెందిన ప్రముఖ నిర్మాత ఎస్వీ క్రియేషన్స్ అధినేత దిల్ రాజు ఈ భేటీకి హాజరు కాకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి ఇక ఆయనతోపాటు సురేష్ ప్రొడక్షన్స్ అధినేత నిర్మాత సురేష్ బాబు కూడా ఈ భేటీకి హాజరు కాలేదు. మరి ఈ నిర్మాతలు ఈ భేటీకి హాజరు కాకపోవడానికి అసలు కారణం ఇంకా తెలియాల్సి ఉంది. ఇదిలా ఉండగా సినీ ఇండస్ట్రీలో సినీ కార్మికులకు, సినీ నిర్మాతలకు మధ్య వాతావరణం వేడెక్కిన విషయం తెలిసిందే. ముఖ్యంగా సినీ కార్మికులు 30% వేతనం పెంచాలి అని డిమాండ్ చేస్తుండగా.. అటు నిర్మాతలు సినీ పరిశ్రమ ప్రస్తుతమున్న పరిస్థితిల్లో వేతనాలు పెంచడం కుదరదు అని స్పష్టం చేశారు. దీంతో సినీ కార్మికులు బంద్ కు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656